# వెలమ వైజయంతి

సంపుటి - 29 | సంచిక-2 | మార్చి, ఏప్రిల్ - 2019 | వెల రూ.5/-



Two decades of experience in **Bangalore**
now at **Karimnagar**

# akshara
International School

Where **playing** is **learning**

www.akshara.edu.in

**CBSE/IB/IGCSE**



## ADMISSIONS ARE OPEN

**Nursery to Grade VII**

**Karimnagar 90200 59999**

| L.B. NAGAR | A.S. RAO NAGAR | KUKATPALLY | CHINTAL | WANAPARTHY | KARIMNAGAR |
| --- | --- | --- | --- | --- | --- |



| 9533006688 | 9693009999 | 9394699999 | 9703903333 | 9100033577 | 9020059999 |
| --- | --- | --- | --- | --- | --- |

సంపుటి : 29 సంచిక : 2 మార్చి - ఏప్రిల్ 2019

Email: allindiavelamaassociation@yahoo.in / allindiavelamaassociation@gmail.com
Website : www.aiva.org.in

## సంపాదక మండలి

| | | |
|---|---|---|
| శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు: | ప్రధాన కార్యదర్శి | 9581781234 |
| శ్రీ బల్మూరి జగన్మోహన్ రావు : | కన్వీనర్ | 9989556804 |
| శ్రీ అర్రాడి దివాకర్ రావు : | సభ్యులు | 9391372407 |
| శ్రీ చెన్నమనేని కళ్యాణ్ : | సభ్యులు | 9290077444 |
| శ్రీ బోయినిపల్లి ఆనంద్ రావు : | సభ్యులు | 9440927917 |

## కార్యాచరణ కమిటీ

| | |
|---|---|
| శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు, MLC | : అధ్యక్షులు |
| శ్రీమతి జువ్వాడి ఇందిరా రావు | : ఉపాధ్యక్షులు |
| శ్రీ రంగినేని శ్రీనివాస్ రావు | : ఉపాధ్యక్షులు |
| శ్రీ గోన రవీందర్ రావు | : ఉపాధ్యక్షులు |
| శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు | : ప్రధాన కార్యదర్శి |
| శ్రీ తన్నీరు బాపు రావు | : కోశాధికారి |
| శ్రీ మెట్‌పల్లి కిరణ్ కుమార్ | : కార్యనిర్వాహక కార్యదర్శి |
| శ్రీ నీలగిరి వెంకటేశ్వర్ రావు | : కార్యనిర్వాహక కార్యదర్శి |
| శ్రీమతి పుల్లూరు పద్మ | : కార్యనిర్వాహక కార్యదర్శి |
| శ్రీ చల్మెడ లక్ష్మినర్సింహా రావు | : మాజీ అధ్యక్షులు |

## కార్యవర్గ సభ్యులు

| | |
|---|---|
| 1.శ్రీ రామదుగు సీతారామా రావు | 10.శ్రీ పీచర రామ్మోహన్ రావు |
| 2.శ్రీ వద్దేపల్లి కొండల్ రావు | 11.శ్రీ గన్నమనేని క్రిష్ణప్రవీణ్ రావు |
| 3.శ్రీ సురభి రవీందర్ రావు | 12.శ్రీ బల్మూరి ఆనంద్ రావు |
| 4.శ్రీ మణికొండ కేశవ రావు | 13.శ్రీ బల్మూరి జగన్‌మోహన్ రావు |
| 5.శ్రీ జువ్వాడి అశోక్ కుమార్ | 14.శ్రీ చీటి అశోక్ రావు |
| 6.శ్రీ చెన్నమనేని రామ్మోహన్ రావు | 15.శ్రీ కొత్త భూపతి రావు |
| 7.శ్రీ సురభి చలపతి రావు | 16.శ్రీ అయిలేని నర్సింహా రావు |
| 8.శ్రీమతి పొనుగోటి జ్యోతి | 17.శ్రీమతి గోన శ్రీలత |
| 9.శ్రీమతి కోట్ల వీణ | 18.శ్రీ పుల్లయ్యగారి జలపతి రావు |

## ఈ పత్రికలో వ్యాపార ప్రకటనల రేట్లు :

వెనుక కవర్ : రూ.9,450/-; 2,3 లోపలి కవర్లు : రూ.7,350/-; లోపలి పేజి సాదా : రూ. 2,100/-; అరపేజి : రూ. 1,050/-; పావు పేజి : రూ.525/-; కలర్‌లో పెళ్ళి ఫోటోలు: పేజికి రూ. 4,200/- జిఎస్‌టి 5%తో కలుపుకొని.. (కనీసం నాలుగు కలర్ పేజీలకు ప్రకటనలు లభిస్తే తప్ప కలర్ ప్రింటింగ్ సాధ్యం కాదు)

*D.T.P & Designing:- Upakar 8106130524*

## ముఖచిత్రం : ఉగాది పర్వదినం - పెద్దలకు పురస్కారాలు

సంచిక - 2 / మార్చి - ఏప్రిల్ 2019

అధ్యక్షులవారి అభిలాష ..... 4
కార్యదర్శిగారి ఆకాంక్ష ..... 5
వైజయంతీయం ..... 6
ఎంపిగా కోటగిరి శ్రీధర్ ..... 7
పద్మనాయక వైజయంతి గ్రంథావిష్కరణ ..... 9
ప్రాజెక్ట్ హ్యాపీ లైఫ్ ..... 13
ఉగాది పంచాంగ శ్రవణం పెద్దలకు పురస్కారాలు ..... 15
శ్రద్ధాంజలి ..... 20
మన సర్పంచ్‌లు ..... 25
జీవన గమనంలో ..... 27
ఆదర్శ సహకార సంఘం పోతుగల్ ..... 28
వార్తలు - విశేషాలు ..... 31
డా॥ జూపల్లి మాధవ రావు విశిష్ట సేవలు ..... 37
యువపారిశ్రామిక వేత్త వెరబెల్లి రఘునాథ్ ..... 39
రమణ దన్నపునేనికి లైఫ్ టైమ్ అచివ్‌మెంట్ ..... 41
పుస్తక సమీక్ష ..... 43
వార్తలు - విశేషాలు ..... 44
ఆరోగ్యమే మహాభాగ్యం ..... 49
ఐవా సబ్ కమిటీలు ..... 60
పౌరుషానికి ప్రతిరూపం బల్మూరి కొండల రాయుడు ..... 63
వివాహ వేదిక ..... 66

## ముద్రణ మరియు ప్రచురణ కర్త

అఖిల భారత వెలమ సంఘం, రిజిస్టర్డ్ నెం. 367/74, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500 029 వారి కొరకు మరియు వారి తరపున ప్రధాన కార్యదర్శి ఈ 'వెలమ వైజయంతి' సంచికను ముద్రించారు మరియు ప్రచురించారు.

ముద్రించిన వారు : శ్రీ రమ్య గ్రాఫిక్స్, హైదరాబాద్.
ఫోన్ : 9959416440, 9059772061
e-mail : sriramyaprinters@gmail.com

## చిరునామా:

'వెలమ వైజయంతి'
అఖిల భారత వెలమ సంఘం,
3-6-432, హిమాయత్‌నగర్,
హైదరాబాద్-500 029. ఫోన్: 2763 7694.



## అధ్యక్షులవారి అభిలాష

**వెలమ బంధుమిత్రులు, శ్రేయోభిలాషులందరికీ
శ్రీరామనవమి శుభాకాంక్షలతో...**

మార్చి, ఏప్రిల్ 2019 ద్వైమాసికంలో సంఘపరంగా చేపట్టిన ప్రధాన కార్యక్రమాలలో శ్రీ కోటగిరి బుచ్చినాయన రచించిన పద్మనాయక వైజయంతి గ్రంథావిష్కరణ, శ్రీ వికారినామ సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణం, పెద్దలకు సన్మాన కార్యక్రమానికి వెలమ బంధుమిత్రుల నుండి అనూహ్య స్పందన లభించడం నాకెంతో ఆనందాన్ని కలిగించింది.

సంఘ కార్యకలాపాలు పారదర్శకంగా ఉండటానికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగింది. పెండింగ్ ప్రాజెక్టుల పనులను వేగవంతం చేశాము. నూతన ప్రాజెక్టుల విషయంలో ప్రణాళికాబద్ధమైన వ్యూహంతో ముందడుగు వేస్తున్నాము. దాతల సంపూర్ణ సహకారాన్ని ఆశిస్తున్నాము. గతంలో మాదిరిగానే ఐవా కార్యక్రమాలకు దాతలు సహకరించే విధంగా కార్యవర్గం తన వంతు కృషి చేస్తూనే ఉంది.

వెలమ సామాజిక వర్గానికి చెందిన పేదవిద్యార్థులకు ఇచ్చే ఉపకార వేతనాల దరఖాస్తుల స్క్రూటిని కార్యక్రమం పూర్తయ్యింది. ఉపకార వేతనాలను ఇవ్వడానికి కార్యవర్గం గ్రీన్ సిగ్నల్ కూడా ఇచ్చింది. ఈ ఉపకార వేతనాలు పొందిన విద్యార్థులు వారి విద్యాభ్యాసం పూర్తయి ఉద్యోగాలలో స్థిరపడిన తర్వాత సంఘం ద్వారా తోటి విద్యార్థులకు కూడా వారు తమ సహాయ సహకారాలను అందించాలని కోరుతున్నాను. ఉత్సాహం, పట్టుదల కలిగి ఆర్థికంగా వెనుకబడిన మహిళామణులకు వారి అర్హత దృష్ట్యా కొంత మొత్తంలో నగదును అందించి వారు వ్యాపారాలు ప్రారంభించుకొని సగర్వంగా తమకాళ్ళపై తాము నిలబడేలా సంఘం నూతన కార్యక్రమాన్ని రూపొందిస్తున్నది.

వివిధ జిల్లాలలోని అనుబంధ సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ఐవా చేస్తున్న కృషికి పెద్దల సంపూర్ణ సహకారాన్ని ఆర్థిస్తున్నాము. విదేశాలలోని వెలమ అసోసియేషన్‌లు 'ఐవా' అనుబంధంతో ఎన్నో కార్యక్రమాలను విజయవంతంగా చేపట్టడం అభినందనీయం. అదే విధంగా అఖిల భారత వెలమ సంఘం సేవలను విస్తృత పరిచే దిశగా మారుమూల గ్రామాలలోని వెలమ బంధువులకు కూడా సంఘ సేవలను చేరువ చేయాలనే దృక్పథంతో ' వెలమ జనగణన' కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని ప్రతి గ్రామంలో గల మన వెలమ బంధువుల జనాభా లెక్కలు తీసుకోవాలని సంకల్పించడం జరిగింది. దీనికి ప్రాంతీయ వెలమ సంఘాలు వారి సహకారాన్ని అందించాలని ఆశిస్తున్నాను.

సంఘ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలన్నీ దానగుణం, దయాగుణం కలిగిన దాతల సహకారంతోనే ముందుకు సాగుతాయన్నది నిర్వివాదాంశం. సంఘ మాజీ ఉపాధ్యక్షులు స్వర్గీయ బోనాల నిర్మలాదేవి గారి జ్ఞాపకార్థం శ్రీ కాసుగంటి వామన్ రావు ప్రతినెల వివిఎన్‌ఆర్, బాలికల వసతి గృహానికి ఇతోధిక విరాళాన్ని అందించి, ప్రోత్సహిస్తున్నందులకు వారికి సంఘ కార్యవర్గం తరపున నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మీ తానిపర్తి భానుప్రసాద్ రావు
అధ్యక్షులు, అఖిల భారత వెలమ సంఘం



## ప్రియమైన వెలమ బంధుమిత్రులు, శ్రేయోభిలాషులందరికీ యుగాది, శ్రీరామ నవమి పర్వదిన శుభాకాంక్షలు ...

గత రెండు నెలల కాలంలో 'ఐవా' ఆధ్వర్యంలో చేపట్టిన ముఖ్యమైన కార్యక్రమాలన్నింటికి స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేసిన వెలమ బంధుమిత్రులు, శ్రేయోభిలాషులందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మార్చి, ఏప్రిల్ మాసాలలో సంఘ పురోభివృద్ధి, భవిష్యత్ కార్యాచరణపై కార్యవర్గ సమావేశంలో కూలంకషంగా చర్చించడం జరిగింది. వెలమ సామాజిక వర్గానికి చెందిన పేద విద్యార్థులకు ఇచ్చే ఉపకార వేతనాల దరఖాస్తుల పరిశీలన, మంజూరు కార్యక్రమాలను దిగ్విజయంగా పూర్తి చేయడంలో కృషి చేసిన విద్యాదాన నిధి సబ్ కమిటీ కృషిని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను.

సంఘపరంగా గతంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను సత్వరమే పూర్తి చేయగలమన్న సంకల్పంతో కార్యవర్గం ముందడుగు వేస్తుంది. పావన గోదావరి నదీ తీరాన వెలసిన జ్ఞాన సరస్వతీ మాత (బాసర)లో నిర్మాణంలో ఉన్న శ్రీ వోని ధర్మయ్య వెలమ చౌల్ట్రీని జులై మాసాంతం లోపు పూర్తిచేసి భక్తులకు గదులను అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నాము. ఈ చౌల్ట్రీలోని పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయడానికి దాతల సహకారాన్ని అర్థిస్తున్నాము. ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలైనా సత్వరం పూర్తి కావడానికి దాతల దాతృత్వం ఎంతైనా అవసరం. గతంలో దాతలు సహకరించి సంఘ పురోభివృద్ధిలో ఎలా భాగస్వాములయ్యారో ప్రస్తుతం కూడా అలాగే సహకరించి సంఘ పురోభివృద్ధిలో భాగస్వాములు కావాలని సవినయంగా మనవి చేస్తున్నాను.

ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం శ్రీశైలం తాండ్రపాపారాయ వెలమచౌల్ట్రీ ప్రాంగణంలో నిర్మించిన వివిఐపి సూట్‌ల పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తిచేస్తాము. దక్షిణకాశీగా ప్రసిద్ధినొందిన శ్రీ వేములవాడ రాజరాజేశ్వరస్వామి సన్నిధానంలో నిర్మించిన పాలెపు ఆండాళమ్మ రాజేశ్వర్‌రావు వెలమ చౌల్ట్రీలో నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభించేందుకు కార్యవర్గం సుముఖంగా ఉందని తెలియజేస్తున్నాను.

తిరుమలతిరుపతి, షిర్డీ పుణ్యక్షేత్రాలలో వెలమచౌల్ట్రీల నిర్మాణంకోసం అనువైన స్థలాలను కేటాయించే దిశగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు 'ఐవా' కార్యవర్గం విజ్ఞప్తిని చేసింది. ఈ దిశగా స్థలాల కెటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని కార్యవర్గం నిర్ణయించింది. దేవరయాంజాల్ గ్రామపంచాయితీ పరిధిలోని జూపల్లి బాలమ్మ కళ్యాణ మండప ప్రాంగణంలో నిర్మించిన టిఆర్ఆర్ కల్చరల్ సెంటర్‌ను త్వరితగతిన పూర్తిచేసి జులై నుండి సభ్యత్వ నమోదు ప్రక్రియను చేపట్టాలని నిర్ణయించాము.

సంఘ మాజీ ఉపాధ్యక్షులు, వితరణశీలి, సౌమ్యులు, మృదుభాషి, జీవితచరమాంకం వరకు సంఘ సేవలో తరించిన ధన్యజీవి స్వర్గీయ బోనాల నిర్మలాదేవి పేరిట శ్రీ కాసుగంటి వామన్ రావు బాలికల వసతి గృహం, వృద్ధాశ్రమం కోసం ప్రతి నెల లక్ష రూపాయలను విరాళంగా ఇవ్వాలని నిర్ణయించుకోవడం వారి దయా, దాన గుణానికి నా శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. వీరి దాతృత్వాన్ని వెలమ బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు స్ఫూర్తిగా తీసుకోవాలని కోరుతున్నాను. పరిపాలనాపరమైన సంస్కరణలు చేపట్టి సంఘ కార్యకలాపాలను పారదర్శకంగా నిర్వహించాలన్నది కార్యవర్గం ఆలోచన, ఈ దిశగా జరుగుతున్న మా ప్రయత్నాన్ని అందరు సహృదయంతో అర్థం చేసుకొంటారని ఆశిస్తున్నాను.

సదా సంఘసేవలో... మీ

శ్రీకాంత్ రావు పూస్నూరు

**పూస్నూరు శ్రీకాంత్ రావు**
ప్రధాన కార్యదర్శి

# సంపాదకీయం



ముప్పైయేళ్ళ క్రితం బడులకు సెలవులు వచ్చాయంటే బస్సులు కిక్కిరిసేవి. అన్ని దారులు అమ్మమ్మగారి ఇండ్లవైపే. ఇక సందడే సందడి... ఉదయం లేచి ముఖం కడుక్కోగానే చిక్కని పాలు.. ఇంటి చుట్టూరా పండ్ల చెట్లు.. పువ్వులు.. పెద్దలోగిల్లు.. చిన్నమ్మ పెద్దమ్మ పిల్లలు, మేనమామ పిల్లలు ఒక్కరేమిటి ఊరంతా పండుగ వాతావరణం.

స్నానము గీనం జాన్తా నయి... మేనమామ ఆత్మీయ ఆలింగనాలు, ఊరంతా వరుసలతో పిలుచుకోవడం.. మోటబావుల్లో ఈతలు... తాటి చెట్లు... మామాడిచెట్టు కాయలకు గురిచూసి రాళ్ళతో కొడితే పడే మామిడికాయలు పట్టుకొని ఉప్పురాసుకొని తినడం.. అమ్మమ్మ చేసే పిండి వంటలు తినడం.. గుమగుమలాడే నెయ్యి వాసన... చక్కటి చిక్కటి పెరుగు, మామాడి ఆవలు, ఇంటినిండా జిలకర్ర మెంతుల సువాసనలు.. పదిహేను రోజుల్లో ఎన్నో మధుర జ్ఞాపకాలు.. అమ్మమ్మలు పోతున్నారు.. ఆత్మీయతలు పోతున్నాయి.

ఒక్కరిద్దరే భారం.. ఆర్థిక ఇబ్బందులు. చుట్టాలు వస్తున్నారంటే భయం. ఒకపూట ఉంటే హోటల్‌లో కూరలు తెచ్చిపెట్టే పరిస్థితి. అన్నదమ్ముల మధ్య అక్కచెల్లెళ్ల మధ్య సఖ్యత లేకపోవడం.. ఇంట్లో సినిమాలు, సిరియల్లు.. బాల్యం యొక్క ఆనందాలు మంటగలిసి పోయాయి. అలాగే మానవ సంబంధాలు, జీవితాలు యాంత్రికంగా తయారయ్యాయి. సంస్కృతి సంప్రదాయాలు విచ్ఛిన్నమవుతున్నాయి. ఫాస్ట్‌ఫుడ్‌తో ఆరోగ్య సమస్యలు... 100 కిలోలు మోసేవారు ఈనాడు ఏరి? 25 కిలోల బ్యాగను కూడా మోయలేక చతికిల పడేంత బలహీనంగా తయారయ్యారు. గంజి అన్నాలు, సద్దన్నం మచ్చుకు కనబడవు. గత వైభవం మళ్ళీ రావాలంటే ఈనాటి యువతరం పెంపకంలో మార్పులు రావాలి. నాది, మాది అనకుండా మనది అనే భావం రావాలి.

పత్రికాభివందనాలతో...
మీ
శ్రీకాంత్ రావు పూస్కూరు

**మీ చిరునామా మారితే ఈ క్రింది విధంగా కార్యాలయానికి మీ మారిన చిరునామా తెలుపగలరు.**

| | |
|---|---|
| ఎల్.ఎమ్. నెంబర్ : | **చిరునామా:** |
| 1) పేరు : | **'వెలమ వైజయంతి'** |
| 2) తండ్రి పేరు : | అఖిల భారత వెలమ సంఘం, |
| 3) ఇంటి. నెంబరు : | 3-6-432, హిమాయత్‌నగర్, |
| 4) వీధి : | హైదరాబాద్-500 029. ఫోన్: 2763 7694. |
| 5) పట్టణము/గ్రామం : | పూస్కూరు శ్రీకాంత్ రావు |
| 6) మండలం : | ప్రధాన కార్యదర్శి |
| 7) జిల్లా / పిన్ కోడ్ : | ఫోన్: 9581781234 |
| 8) ఫోన్ నెంబరు : | |



## ఏలూరు ఎం.పి.గా కోటగిరి శ్రీధర్ ...

# 'కమ్మ' కోటలో వెలమతేజం పాగ

*తుఫానుకు ముందు ప్రశాంతతలంగా జరిగిన ఆంధ్రప్రదేశ్ పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు ఫలితాల నాటికి పెద్ద సునామీని సృష్టించాయి. ఎగ్జిట్‌పోల్స్, రాజకీయ విశ్లేషకుల అంచనాలను తారుమారు చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించింది. ఈ విజయం చారిత్రాత్మకమైనది. 175 అసెంబ్లీ 25 పార్లమెంట్ స్థానాలలో 151 అసెంబ్లీ, 23 పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకొని రికార్డు సృష్టించింది. పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు పార్లమెంటు నియోజకవర్గంలో టిడిపి ఆవిర్భావంనుండి కమ్మ కుల స్థుల ప్రాబల్యం అధికంగా ఉంది. కమ్మకోటలో తొలిసారిగా వెలమ తేజం శ్రీ కోటగిరి శ్రీధర్ అఖండ విజయాన్ని సాధించి వెలమ జాతి నిండు గౌరవాన్ని నిలపారన్నది నగ్నసత్యం. 44 ఏళ్ళ వయస్సులో ఉన్నత విద్యావంతుడైన శ్రీ కోటగిరి శ్రీధర్ ఆంధ్ర ప్రదేశ్ రాజకీయాలలో తనదైన ముద్ర వేసుకొని, అన్ని వర్గాల ఆదరాభిమానాలు చూరగొన్న మాస్ లీడర్ – స్ట్రాంగ్ క్యాడర్ కల్గిన స్వర్గీయ కోటగిరి విద్యాధర్ రావు తనయుడు శ్రీ కోటగిరి శ్రీధర్ విజయంపై ప్రత్యేక కథనం.. మీకోసం...*

1983లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన నాటి నుండి నిన్న మొన్నటి వరకు ఏలూరు పార్లమెంట్ స్థానంలో కమ్మల ఆధిపత్యమే ఉండేది. కమ్మ సామాజిక వర్గానికి చెందిన శ్రీమతి విమలాదేవి, శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ, శ్రీ చిట్టూరి సుబ్బారావు చౌదరి, శ్రీ బోళ్ళబుల్లి రామయ్య, శ్రీ ఘట్టమనేని కృష్ణ, శ్రీ కావూరి సాంబశివరావు, శ్రీ మాగంటి బాబు తదితరులు పార్లమెంట్ సభ్యులుగా చేశారు. వీరంతా కమ్మ సామాజిక వర్గానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, అయితే శ్రీ కోటగిరి శ్రీధర్ ద్వారకా తిరుమలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన నాటి నుండి శ్రీధర్ ఏలూరు పార్లమెంట్ పరిధిలోని చింతలపూడి (ఎస్సి), కైకలూరు, పోలవరం (ఎస్టి), దెందలూరు, నూజివీడు, ఏలూరు, ఉంగుటూరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో విస్తృతంగా పర్యటించి స్ట్రాంగ్ క్యాడర్‌ను సాధించుకున్నారు. ఈ తరుణంలో శ్రీ కోటగిరి శ్రీధర్‌కు ఏలూరు టికెటు ఇస్తారా అన్న సంశయాలను ఎంతో మంది రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేశారు. అందరి అంచనాలను, ఊహాగానాలను తారుమారు చేస్తూ వైఎస్సార్‌సిపి అధినేత శ్రీ జగన్‌మోహన్ రెడ్డి ఏలూరు పార్లమెంట్ స్థానానికి పార్టీ అభ్యర్థిగా శ్రీ కోట గిరి శ్రీధర్‌ను ఎన్నికల బరిలో దించారు. పార్టీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో దిగిన శ్రీధర్ కమ్మ సామాజికవర్గ ఆధిపత్యం కల్గిన ఏలూరు స్థానంలో విజయం సాధిస్తాడా అన్న అనుమానాలను సైతం వ్యక్తం చేసిన వారు లేకపోలేదు. ఏది ఏమైనప్పటికి తన తండ్రి



స్వర్గీయ కోటగిరి విద్యాధర్ రావుకున్న అపార ప్రజాబలం, శ్రీధర్ విస్తృత పర్యటనలు, అన్ని వర్గాలను కలుపుకొని పోవడం, అవినీతి రహిత కుటుంబంగా ప్రజల్లో మంచి పేరుండటంలాంటి సామాజిక అంశాలు శ్రీ శ్రీధర్‌కు కలిసి వచ్చాయి.

తన ప్రత్యర్థి, సిట్టింగ్ ఎం.పి. శ్రీ మాగంటి వెంకటేశ్వర్ రావు (బాబు)పై లక్షా 65వేల ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించిన శ్రీ కోటగిరి శ్రీధర్ కుల సమీకరణాలను గల్లంతుచేస్తూ చరిత్ర సృష్టించారు. 1973లో జన్మించిన శ్రీ కోటగిరి శ్రీధర్ 44ఏళ్ళ ప్రాయంలో తొలి వెలమ తేజంగా ఏలూరు పార్లమెంటుకు ఎన్నికయ్యారు. వీరి సోదరి శ్రీమతి అనిత 2013లో పశ్చిమ గోదావరి జిల్లా తూర్పు ఎడవల్లి గ్రామ సర్పంచుగా ఎన్నికయ్యారు. శ్రీ కోటగిరి శ్రీధర్ విశాఖలోని గీతం విశ్వ విద్యాలయం నుండి బిబిఎంలో పట్టా పొందారు. శ్రీధర్‌కు సహధర్మచారిణి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు.

**ఆదర్శనేత స్వర్గీయ కోటగిరి విద్యాధర రావు:** పశ్చిమ గోదావరి జిల్లాలో ఆదర్శ నేతగా ఎదిగి ప్రజల మదిలో ఒదిగిన స్వర్గీయ కోటగిరి విద్యాధర్‌రావు చింతలపూడి అసెంబ్లీ నియోజక వర్గం నుండి 5సార్లు శాసనసభకు ఎన్నికయ్యారు. 1983 లో స్వతంత్ర అభ్యర్థిగా తొలిసారి ఎన్నికైన స్వర్గీయ విద్యాధర్ రావు ఆ తర్వాత స్వర్గీయ ఎన్టిఆర్ విధానాలకు ఆకర్షితుడై టిడిపిలో చేరారు. 1989లో డిప్యూటి ఫ్లోర్ లీడర్‌గా పని చేశారు. 1994-2004లో వ్యవసాయ, పంచాయితీరాజ్, భారీ పరిశ్రమల శాఖలను సమర్థవంతంగా నిర్వహించి అవినీతి రహిత పాలన అందించారు.

2007లో చిరంజీవి నేతృత్వంలోని ప్రజారాజ్యం పార్టీలో చేరి కీలకపాత్ర పోషించారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని లక్షలాది మంది ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్న స్వర్గీయ విద్యాధర్ రావు 2013లో తుది శ్వాస విడిచారు. అఖిల భారత వెలమ సంఘంతో వీరికి ఎంతో బంధం అనుబంధం ఉండేది.

ఏలూరి నుండి ఘన విజయం సాధించిన శ్రీ కొటగిరి శ్రీధర్‌ను అఖిల భారత వెలమ సంఘం, వెలమ వైజయంతి అభినందించింది. •






**నేరేడు పండు :** వేడి ప్రభావానికి కడుపులు గ్యాస్ తయారై ఏం తిన్నా అరగనట్లుగా అనిపిస్తుంది. ఒక్కోసారి వాంతి చేసుకోవాలన్న భావన కూడా కలుగుతుంది. అలాంటప్పుడు నాలుగైదు నేరేడుపళ్లను తింటే ఉపశమనం కలుగుతుంది. జీర్ణశక్తిని పెంపొందించడమే కాకుండా ఒంట్లోని వేడిని తగ్గిస్తుంది. కాలేయం పనితీరును మెరుగు పరచడంలో వీటిలోని యాంటీ ఆక్సిడెంట్లు కీలకంగా పనిచేస్తున్నాయని కొన్ని అధ్యాయనలు పేర్కొంటున్నాయి. అలాగే ఇవి రక్త క్యాన్సర్ కారకాలను తొలగిస్తాయని కూడా అవి తెలుపుతున్నాయి. అలాగా ఈ పండు మధుమేహ బాధితులకు వరంలా పని చేస్తుంది. ఈ గింజల్ని ఎండబెట్టి పొడిచేసి నీటిలో కలుపుకొని త్రాగితే శరీరంలోని చక్కెర నిల్వ శాతం తగ్గుతుందని నిపుణులు తెలియజేస్తున్నారు. – అంతర్జాలం నుండి...




## అంగరంగ వైభవంగా...

# పద్మనాయక వైజయంతి గ్రంథావిష్కరణ

*ఆహుతుల కరతాళధ్వనుల మధ్య శ్రీ కోటగిరి బుచ్చినాయన (శ్రీ వెంకట నరసింహ సత్యనారాయణ రావు) రచించిన పద్మనాయక వైజయంతి గ్రంథావిష్కరణ కార్యక్రమం మార్చి 13న సాయంత్రం ఉస్మానియా విశ్వవిద్యాలయం గడ్డం రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టాన్స్ ఎడ్యుకేషన్ ఆడిటోరియంలో అంగరంగ వైభవంగా జరిగింది. సభా సమన్వయకర్త శ్రీ అర్రాడి దివాకర్ రావు అతిథులను సభకు పరిచయం చేసి వేదికపైకి ఆహ్వానించారు. జూపల్లి బాలమ్మ బాలికల వసతి గృహ విద్యార్థినుల సహకారంతో అతిథులు జ్యోతిప్రజ్వలన చేయగా చి. సాయిప్రియ బృంధం ఆలపించిన ప్రార్థనాగీతంతో సభా ప్రారంభమైనది. ఈ విశిష్ట సభకు ప్రొ. శ్రీ తంగెడ కిషన్‌రావు అధ్యక్షత వహించారు. 'ఐవా' ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పద్మనాయక వైజయంతి గ్రంథాన్ని వెలమ జాతికి అంకితం చేశారు.*

పద్మనాయక వైజయంతి గ్రంథావిష్కరణసభకు పెద్దఎత్తున వెలమ బంధుమిత్రులు హాజరుకాగా సభా కార్యక్రమాలను సమన్వయపర్చిన శ్రీ అర్రాడి దివాకర్‌రావు వాఖ్యానం ఆహుతులను ఆకట్టుకుంది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి శ్రీ కెవిపి రాంచందర్ రావు, విశిష్ట అతిథులుగా ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ తక్కళ్ళపల్లి పురుషోత్తమ రావు, ప్రముఖ చలనచిత్ర దర్శకులు శ్రీ బి. నర్సింగ రావు, 'ఐవా' అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు, ఐవా మాజీ అధ్యక్షులు శ్రీ చల్మెడ లక్ష్మినర్సింహా రావు,ఐవా ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు, గ్రంథ పరిచయకర్త, ప్రవాస భారతీయుడు డా॥ పేరాల సుధాకర్ రావులు వేదికనలంకరించారు.

సభాధ్యక్షులు శ్రీ తంగెడ కిషన్ రావు మాట్లాడుతూ శ్రీ కోటగిరి బుచ్చినాయన గారు పద్మనాయక వైజయంతి గ్రంథం ద్వారా జాతి నిండు గౌరవాన్ని నిల్పే ప్రయత్నం చేశారన్నారు. రెండున్నర దశాబ్దాల తర్వాత డాక్టర్ పేరాల సుధాకర్ రావు ఆర్థిక సహకార,ప్రోత్సాహ, ప్రోద్బలాలచేత 2019లో ద్వితీయ ముద్రణగా మళ్ళీ వెలుగులోకి రావడం ఆనందంగా ఉందన్నారు. పద్మనాయక వైజ





యంతి గ్రంథ సంపాదకత్వ బాధ్యత నాకెంతో తృప్తి నిచ్చిందన్నారు. ఈ గ్రంథం చరిత్ర, సాహిత్యం అనే రెండు వేర్వేరు విషయ విభాగాలను కలిగి ఉందన్నారు. చరిత్ర విభాగంలో పద్మనాయక జాతి సమగ్ర పరిచయానికి సంబంధించిన అమూల్యమైన వ్యాసాలున్నాయన్నారు. సాహిత్య విభాగానికి వస్తే వ్యాసాలను విషయ నిపుణులచేత శ్రీ కోటగిరి బుచ్చినాయన ప్రత్యేకంగా వ్రాయించారన్నారు. ఇంతమంచి ప్రయత్నంలో కర్త, కర్మ, క్రియగా అంతా తానే అయి నిలిచిన డా॥ సుధాకర్ రావును అభినందిస్తున్నానన్నారు. విదేశంలో స్థిరపడినా, స్వదేశం, స్వజాతి పట్ల తన అభిమానాన్ని డా॥ సుధాకర్ రావు ఈ రూపంలో ప్రకటించడం అభినందనీయమన్నారు.

ప్రముఖ చలనచిత్ర దర్శకులు శ్రీ బి. నర్సింగ రావు మాట్లాడుతు శ్రీ కోటగిరి బుచ్చినాయన రచించిన పద్మనాయక వైజయంతి గ్రంథం చరిత్ర, సాహిత్యంతో మేళవించి ఉందని, ఇలాంటి గ్రంథాలను వ్రాయడం, చరిత్రను లోతుగా అధ్యయనం చేయడం అంత ఆషామాషి వ్యవహారం కాదన్నారు. ఇలాంటి చరిత్ర గంథ్రాల రచనలో శ్రీ కోటగిరి బుచ్చినాయన సిద్ధ హస్తులని, వారి ఆసక్తి, దృఢదీక్ష వెలమజాతి నిండు గౌరవాన్ని నిల్పిందన్నారు.

శ్రీ కోటగిరి బుచ్చినాయన రచించిన పద్మనాయక వైజయంతి గ్రంథానికి సంబంధించిన వివిధ అంశాలను డా॥ పేరాల సుధాకర్ రావు చక్కగా వివరించారు.

'ఐవా' అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు, మాజీ అధ్యక్షులు శ్రీ చల్మెడ లక్ష్మినర్సింహా రావు, ప్రధాన కర్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు, పద్మనాయక వైజయంతి గ్రంథ రచన, సాహిత్యంలో శ్రీ కోటగిరి బుచ్చినాయన చేసిన కృషిని, వారికి చరిత్ర, సాహిత్యం పట్ల ఉన్న అభిలాషను ప్రశంసిస్తూ ప్రసంగించారు. వెలమ జాతి నిండు గౌరవాన్ని నిలిపిన ఈ గ్రంథం భావితరాలకు ఎంతో ప్రేరణ కలిగిస్తుందన్నారు.

గ్రంథాన్ని అందంగాముద్రించి వెలమ జాతికి 'ఐవా' ద్వారా అంకితం చేసిన డా॥ పేరాల సుధాకర్ రావుని వేదికపై ఘనంగా సత్కరించారు.

ఈ సభలో ఆత్మీయ అతిథి మాజీ మంత్రివర్యులు, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ తక్కళ్ళపల్లి పురుషోత్తమ రావులు పద్మనాయక వెలమల నిండు గౌరవాన్ని నిలిపిన శ్రీ కోటగిరి బుచ్చినాయనకు శుభాభినందనలు తెలిపారు. చరిత్ర, సాహిత్యాన్ని మేళవించి రచించిన ఈ గ్రంథం భావితరాలకు స్ఫూర్తి నివ్వగలదన్నారు.

ఈ వేదిక ద్వారా సంస్థానాధీశులను ఘనంగా సన్మానించడం ప్రధాన ఆకర్షణగా మారింది. అతిథులకు సన్మానాలు, ఒకరినొకరు పలుకరించుకొని చరిత్ర, సాహిత్యం పట్ల తమకున్న మమకారాన్ని, అనుభవాలను పంచుకోవడంలో సభా వేదిక పైనున్నవారే కాకుండా ఆహుతులందరు తమ, తమ అనుభవాలను నెమరువేసుకొన్నారు.

సభను విజయవంతం చేయడంలో కృషి చేసిన 'ఐవా' కార్యవర్గానికి, విచ్చేసిన వెలమ బంధుమిత్రులందరికీ శ్రీ టి. తిరుపతి రావు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆహుతులందరికీ విందు భోజనం ఏర్పాటు చేశారు. ●



# నిర్యాణము



## స్వర్గీయ ఉజ్జిని సుధర్శనమ్మ గారు

(నల్గొండ జిల్లా, చింతపల్లి మండలంలోని
ఘడియ గౌరారం గ్రామ వాస్తవ్యులు)

జననం: ----

మరణం: 26-4-2019

మా ఉన్నతికై నిరంతరం శ్రమించిన మాతృమూర్తికి మా అశృనివాళి అర్పిస్తూ...

**కుమారులు-కోడళ్ళు**

కీ.శే. ఉజ్జిని మురళీధర్ రావు - ప్రమీల
ఉజ్జిని సుధాకర్ రావు - యాదమ్మ
ఉజ్జిని వాసుదేవ రావు - పుష్పలత

**కుమార్తెలు**

చిట్టిగోరి ఇందిర - స్వర్గీయ రామారావు
నీరజ పీతే - అబయ్ పీతే

**మనువలు, మనువరాళ్ళు**

ఉజ్జిని హేమలత నరేందర్ రావు, ఉజ్జిని లీలా సురేందర్ రావు,
వేముల అరుణా వెంకటేశ్వర్ రావు, ఉజ్జిని మాలతి సురేశ్ బాబు,
సూరనేని శ్రీలక్ష్మి అఖిలేశ్వర్ రావు, ఉజ్జిని హరిప్రియ వేణుగోపాల్ రావు,
ఆది రజని నవీన్ బాబు, చిటిగోరి అరుణ వెంకటేశ్వర్ రావు,
జలగం హరిత కమలాకర్ రావు, వీణా నాగరాజ్ పీతే, ఉదయ్ పీతే

**డా. అజయ్ కుమార్ కుణతం, (USA)**

# అమృతమూర్తికి అశ్రునివాళి



## స్వర్గీయ బోనాల నిర్మలాదేవి గారు

జననం: 29-04-1937 మరణం: 11-2-2018

జాతస్య హిధ్రువో మృత్యుర్ధ్రువం జన్మ మృతస్యచ।
తస్మాద పరిహార్యేర్థే న త్వం శోచితుమర్హసి॥

దానగుణం, దయాగుణం మూర్తీభవించిన అమృతమూర్తి సహనం, సౌశీల్యం, ఆప్యాయత, అనురాగం, పరోపకారి లక్షణాలను తనలో దాచుకొని అందరి ప్రేమానురాగాలకు పాత్రులైన 'ఐవా' మాజీ ఉపాధ్యక్షులు స్వర్గీయ బోనాల నిర్మలాదేవి స్మారకార్థం ప్రతి నెలా బాలికల వసతి గృహం, వృద్ధాశ్రమ నిర్వహణ కోసం లక్ష రూపాయలను విరాళంగా ఇవ్వాలని నిర్ణయం తీసుకొన్న శ్రీ కాసుగంటి వామన్ రావు గారు ధన్యజీవి. వారికి ఐవా మహిళా సబ్ కమిటీ ఎల్లప్పుడు ఋణపడి ఉంటుంది.

## అమ్మా.. అందుకో - మా అశ్రునివాళి

- 'ఐవా' కార్యవర్గం



# Project Happy Life...

# పోటీ పరీక్షలు రాసే వెలమ హాస్టల్ విద్యార్థులకు చేయూత

పర్సనాలిటీకి సంబంధించిన పలు విషయాల్లో విద్యార్థులకు మార్గదర్శకత్వం ఇచ్చి గ్రూప్స్, సివిల్స్ వంటి పోటీ పరీక్షలతో పాటు జీవితంలో మంచి విజయాలు సాధించేలా చేయూత నివ్వాలనే లక్ష్యంతో ప్రాజెక్ట్ హ్యాపీ లైఫ్ పేరుతో మార్చి 16న జలగం వెంగళ రావు బాలుర వసతి గృహ సబ్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జెవిఆర్ బాలుర వసతి గృహ సబ్ కమిటీ ఛైర్మెన్ డా॥ దేశినేని వెంకటేశ్వర్ రావు, కోఆర్డినేటర్, ఐవా కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ నీలగిరి వెంకటేశ్వర్ రావు, సైకాలజిస్ట్ మరియు పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ట్రైనర్ డాక్టర్ సి. వీరేందర్, కనిష్క ఐఏఎస్ డైరెక్టర్ శ్రీ మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు పోటీ పరీక్షలలో గొప్ప విజయాలు సాధించాలంటే అందుకు తగిన పర్సనాలిటీని మొదటి నుండే పెంపొందించుకోవాలని డా॥ దేశినేని వెంకటేశ్వర్‌రావు సూచించారు. సివిల్స్, గ్రూప్స్, బ్యాంకింగ్ ఇలా రకరకాల పరీక్షలలో తాను దేనిని సమర్థవంతంగా రాయగలననేది విద్యార్థులు గుర్తించాలని, అందుకు తగిన మార్గదర్శకత్వాన్ని నిపుణుల నుంచి పొందాలని సూచించారు. పోటీ పరీక్షలలో పాజిటివ్ ఆటిట్యూడ్ అనేది చాలా అవసరమని, తమ శక్తి సామర్థ్యాలకు తగ్గట్లుగా లక్ష్యాన్ని ఎంపిక చేసుకొని రాత పరీక్ష మొదలు ఇంటర్వ్యూ వరకు నిబద్ధతతో కష్టపడి చదవడం వల్ల గొప్ప విజయాలు సాధించగలరని అన్నారు. లక్ష్యమనేది నిర్దిష్టంగా ఉండాలని, తాము ఏమి కాదలచుకున్నది సరిగ్గా నిర్ణయించుకొని, వాస్తవికంగా కష్టించి పని చేసినప్పుడే విజయాలు సాధించగలరని విద్యార్థులకు సూచించారు. అకాడమిక్ పరీక్షలలో సాధారణ విద్యార్థులుగా ఉన్నవారు సైతం సివిల్స్, గ్రూప్స్‌లో టాప్ ర్యాంకులు సాధించిన దృష్టాంతాలు అనేకం ఉన్నాయని,





ప్రణాళికబద్ధంగా, కష్టించి ప్రిపేర్ అయ్యే వారికి విజయం సిద్ధిస్తుందని అన్నారు.

సైకాలజిస్ట్ మరియు పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ట్రైనర్ డా॥ సి. వీరేందర్ విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. స్టడీ స్కిల్స్, జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెంచుకునే పద్ధతుల గురించి తెలుసుకొని వాటిని ఆచరణలో పెట్టాలని సూచించారు.కేవలం సిలబస్, పుస్తకాలు చదవడంతో సరిపెట్టకుండా పర్సనాలిటీ డెవలప్‌మెంట్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించగలనని విశ్వసించాలని, అప్పుడే అంతర్గత శక్తి, సామర్థ్యాలు పూర్తిగా బయటకు వస్తాయని అన్నారు. మానసికంగా తమను తాము బలంగా చేసుకోవాలని సూచించారు. ప్రిపరేషన్ సమయంలో ఆత్మవిశ్వాసంతో ఉండాలని, అవసరమయితే సైకాలజిస్ట్‌లను కలిసి పర్సనాలిటీ డెవలప్‌మెంట్‌పై ప్రత్యేక సూచనలు, సలహాలు తీసుకొని తదనుగుణంగా ప్రిపేర్ అవుతే చాలా మంచి ఫలితాలు ఉంటాయని అన్నారు.

అభ్యర్థులు తమ చుట్టూ సమాజంలో ఏమి జరుగుతుందనేది ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని ఆయా విషయాలలో అప్‌డేటెడ్‌గా ఉన్న వారే మంచి విజయాలు సాధిస్తారని కనిష్క ఐఏఎస్ డైరెక్టర్ శ్రీ మహేందర్ రెడ్డి అన్నారు. న్యూస్ పేపర్ చదివేటప్పుడు ఎడిటోరియల్ పేజిని శ్రద్ధగా చదివి నోట్స్ రాసుకోవాలి. బిబిసి వంటి వార్తా ఛానెళ్ళను క్రమం తప్పకుండా ఫాలో కావాలని సూచించారు. ముఖ్యమైన వార్తా విషయాలపై చర్చించుకోవాలని నిపుణులైన అధ్యాపకుల నుంచి సలహాలు తీసుకొని ప్రిపేర్ అయితే తక్కువ సమయంలోనే చాలా మంచి ఫలితాలు వస్తాయని పలు ఉదాహరణలతో వివరించారు.

ఐవా కార్యనిర్వాహక కార్యదర్శి, జెవిఆర్ బాలుర వసతి గృహ సబ్ కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీ నీలగిరి వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని సివిల్స్, గ్రూప్స్ తదితర పోటీ పరీక్షలలో గొప్ప విజయాలు సాధించాలని కోరారు. అందుకు అఖిల భారత వెలమ సంఘం తరపున సహాయ సహకారాలు అందిస్తామని, ప్రతిభావంతులైన 5మంది విద్యార్థులకు శిక్షణ కూడా ఇప్పిస్తామని అన్నారు. ఈ సందర్భంగా జెవిఆర్ హాస్టల్ సబ్ కమిటీ ఛైర్మన్ డా॥ దేశినేని వెంకటేశ్వర్ రావు రచించిన "పోటీ పరీక్షలలో విజయం సాధించడం ఎలా?", "మీరూ సక్సెస్ సాధించగలరు" అనే పుస్తకాలను 10మంది విద్యార్థులకు ఉచితంగా అందించారు. చివరగా డా॥ సి. వీరేందర్, శ్రీ మహేందర్ రెడ్డిలను డా॥ దేశినేని వెంకటేశ్వర్ రావు, శ్రీ నీలగిరి వెంకటేశ్వర్ రావు శాలువా మరియు మెమోంటోతో సత్కరించారు.

JD Rao
9989781888
(FREE SERVICE ONLY)
GAAYATHREE
Velama Marriage Bureau
'Iam not a Creator just Introducer'
# 10-3, Plot No. 14, East Maredpally, Mahendra Hills, Sec-bad.
E-mail: gaayathreemarriagebureau@gmail.com



కలియుగం ప్రారంభమై 5 వేల 120 సంవత్సరాలవుతుంది. భారతీయ సంస్కృతీ, సంప్రదాయం, ఆచార వ్యవహారాలలో ఉగాది పర్వదినానికి ఒక విశిష్టత ఉంది. ప్రతి ఏడాది ఛైత్ర శుద్ధ పాడ్యమి రోజున వచ్చే 'యుగాది' రోజు షడ్రుచుల సమ్మిళితమైన పచ్చడి సేవించి, భక్ష్యాలను ఆరగించటం ఆనవాయితి. సంధ్యాసమయాలలో అన్ని దేవాలయాలలో పంచాంగ శ్రవణంతో భక్తులందరికి ద్వాదశ రాశుల ఫలితాలతో పాటు దేశంలోని రాజకీయ, సామాజిక, ఆర్థిక, వాతావరణ, పర్యావరణ పరిస్థితులపై వేద పండితులు చక్కటి వ్యాఖ్యానం చేశారు.

### 'ఐవా' ప్రాంగణంలో ఉగాది వేడుకలు...

# పంచాంగ శ్రవణం, పెద్దలకు సత్కారం

ఏప్రిల్ 6వ తేదీన 'ఐవా' ప్రాంగణంలోని విశాలమైన వేదికపై శ్రీ చంద్రశేఖర సిద్ధాంతి పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాంగ శ్రవణ కార్యక్రమానికి ముందు 'ఐవా' అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు శ్రీ తానిపర్తి భానుప్రసాద్‌రావు తన కార్యవర్గంతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వెలమ వైజయంతి సబ్ కమిటీ సభ్యులు శ్రీ అగ్రాడి దివాకర్ రావు వాఖ్యాతగా ఆహుతులందరినీ అలరింపజేశారు. చక్కటి ఉపమానాలు, సంధర్భోచిత వాఖ్యానం అందరినీ ఆకట్టుకొంది.

సాయంత్రం 6 గంటలకు ప్రారంభమైన పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున హాజరైన వెలమ బంధుమిత్రులు,శ్రేయోభిలాషులు అత్యంత భక్తిప్రపత్తులతో ఆలకించారు. పంచాంగశ్రవణ కార్యక్రమం ముగిసిన అనంతరం కుమారి స్మృతి ఆనందిని, రిష్వాల కూచిపూడి నృత్యం ఆహుతులను ఆనందకేళిలో ముంచెత్తించింది. చిన్నారుల కూచిపూడి నృత్యానికి వెలమ బంధుమిత్రులంతా 'ఫిదా' అయిపోయారు. కుమారి స్మృతి ఆనందిని 'ఐవా' ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు, శ్రీమతి రజిత దంపతుల కుమార్తెకాగా, రిష్యా శ్రీ సుధీర్ రావు, --- దంపతుల కుమార్తె. వీరిద్దరినీ మరింత ప్రోత్సహించాలన్న సంకల్పంతో శాసన మండలి సభ్యులు, ఐవా అధ్యక్షులు శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు వారికి జ్ఞాపికలను ప్రధానం చేసి చిన్నారులను ఆశీర్వదించారు.



అనంతరం 'ఐవా' ఆధ్వర్యంలో వివిధ రంగాలలో నిష్ణాతులైన ఐదుగురికి ఘన సన్మానం చేసి వారి సేవలను స్మరించుకొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో సన్మాన గ్రహీతల కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరైనారు.

ఉగాది పర్వదిన సందర్భంగా 'ఐవా' ఆధ్వర్యంలో సన్మానాన్ని పొందిన వారిలో శ్రీ జోగినిపల్లి సుధాకర్ రావు, శ్రీ సురభి జగపతి రావు, ప్రొఫెసర్ మేసినేని ఆనంద్ రావు, శ్రీమతి రంగినేని శైలజ, శ్రీమతి పొలాడి సువర్ణలున్నారు. వీరిని వరుస క్రమంగా సాదరంగా స్వాగతించి సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో ఐవా అధ్యక్షులు శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు, కోశాధికారి శ్రీ తన్నీరు బాపురావు లతోపాటు ఐవా కార్యవర్గం పాల్గొన్నది.

**సన్మాన గ్రహీతల సంక్షిప్త పరిచయం..**




ప్రస్తుత జగిత్యాల జిల్లా కల్లెడ గ్రామంలో 1942వ సంవత్సరం ఏప్రిల్ ఒకటిన స్వర్గీయ గంగారావు, రంగమ్మ పుణ్యదంపతులకు జన్మించిన శ్రీ జోగిని పెల్లి సుధాకర్ రావు గారు తన సెకండరీ విద్యను లక్సెట్టిపేటలో పూర్తి చేశారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండల రెవెన్యూ కార్యాలయంలో మొదటగా



గుమస్తాగా నియమితులైన వీరు డిపార్ట్మెంటల్ పరీక్షలలో ఉత్తీర్ణులై కరీంనగర్ కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా నియమించబడ్డారు.

అనంతరం పదోన్నతిపై మండల రెవెన్యూ అధికారిగా పెగడపల్లి, రామడుగు, బెజ్జంకి, చొప్పదండి మండలాలలో పనిచేసి ప్రజాదీవెనలందుకొన్నారు. స్వతహాగా యదార్థవాదిగా శ్రీ సుధాకర్ రావు గారికి పేరుంది. నీతి, నిజాయితీ, పారదర్శకతతో కూడిన సేవలందించి ఉన్నతాధికారుల ప్రశంసలందుకొన్నారు. 1999లో చొప్పదండి మండల రెవెన్యూ అధికారిగా పదవీ విరమణ చేశారు. ముక్కుసూటి వ్యక్తిత్వం వీరి సొంతం. అపకారికి ఉపకారం చేయగల నైజం వీరికుంది. అందరిని ఆప్యాయంగా పలుకరించే స్వభావం వల్ల శ్రీ సుధాకర్ రావు కేవలం వెలమ బంధు మిత్రులకే కాకుండా అన్ని వర్గాల వారికి ఆదరణీయులయ్యారు.

అఖిల భారత వెలమ సంఘంతో వీరికి విడదీయరాని బంధం, అనుబంధం ఉంది. ఐవా కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా పనిచేశారు. సేవాభావమే ఊపిరిగా 'ఐవా' ప్రగతిలో తన భాగస్వామ్యాన్ని పంచుకొన్న శ్రీ సుధాకర్ రావు గారు వెలమ వివాహ విభాగం సబ్ కమిటీలో వివిధ హోదాలలో వెలమ బంధువులకు తన శక్తివంచన లేని సేవలందించారు.

వీరి సహధర్మచారిని స్వర్గీయ అనసూయాదేవి. శ్రీ సుధాకర్ రావు దంపతులకు ఇద్దరు కూతుళ్ళు ఉన్నారు. వీరిలో శ్రీమతి స్రవంతి, కొండల్ రావు ఒకరు కాగా మరొకరు శ్రీమతి పడకంటి షర్మిల, భూషన్ రావులున్నారు. శ్రీమతి షర్మిల భూషన్ రావు 'ఐవా' మహిళా సబ్ కమిటీ ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.




నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు గ్రామంలో స్వర్గీయ శ్రీమతి అమృతమ్మ, శ్రీ లక్ష్మి నర్సింహ రావు దంపతులకు 1954లో జ్యేష్ఠ పుత్రునిగా జన్మించిన శ్రీ సురభి జగపతి రావు విద్యార్థి దశలో ఉన్నత విద్యాభ్యాసానికి ఆర్థిక ఇబ్బందులు




తోడైనా పట్టుదలతో ఉన్నత విద్యను అభ్యసించారు.

ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకున్న వీరు ఒక ఉపాధ్యాయునిగా డిఎడ్, బిఎడ్ కళాశాలల అధ్యపకునిగా, సర్వ శిక్షా అభియాన్ విద్యాధికారిగా 38 సంవత్సరాలు సేవలందించి పదవీ విరమణ పొందారు. మహబూబ్‌నగర్ పట్టణ సీనియర్స్ సిటిజెన్స్ ఫోరం అధ్యక్షునిగా ఉంటూ పలు సామాజిక సేవా కార్యక్రమాలను ఇప్పటికీ నిర్వహిస్తున్నారు. దాదాపు 10 సంవత్సరాలు సర్వశిక్షా అభియాన్ విద్యాధికారిగా ఉన్న సమయంలో జిల్లాలోని అన్ని పాఠశాలలను పర్యవేక్షించి సాధ్యమైనంత వరకు విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో సమయపాలన క్రమశిక్షణను పాటించేలా కృషి చేశారు.

జిల్లాలో ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న ఏకైక మెంటల్లీ రిటార్డెడి ఇనిస్టిట్యూట్ బాధ్యతలను కూడా నిర్వహిస్తున్నారు. స్థానికంగా ఉన్నా ఆనాథ బాలబాలికల పాఠశాల ఇంఛార్జ్‌గా సేవలందిస్తున్నారు. జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ కోశాధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న వీరు రక్తదానం చేసే వారిని ప్రోత్సహిస్తూ ప్రతి నెలా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి సొసైటీలో ఉత్తమ బ్లడ్‌బ్యాంక్‌ను తీర్చిదిద్దారు. గతంలో వీరు మహబూబ్ నగర్ వెలమ సంఘ ప్రధాన కార్యదర్శిగా, ప్రస్తుతం నాగర్ కర్నూల్ వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వర్గీయ సురభి రంగారావు మెమోరియల్ ట్రస్ట్ కన్వీనర్‌గా సేవలందిస్తున్నారు.

వీరు చేసిన విశిష్ట సేవలకు జిల్లా కలెక్టర్ నుండి రెండుసార్లు, స్థానిక సైన్స్ క్లబ్ నుండి ఒకసారి ఉత్తమ ఉద్యోగిగా అవార్డులు అందుకున్నారు. రెడ్‌క్రాస్ సొసైటీకి వీరందించిన సేవలకు గాను రాష్ట్ర గవర్నర్ శ్రీ ఇ.సి.ఎల్. నరసింహన్ చేతుల మీదుగా బంగారు పతకాన్ని అందుకున్నారు.

ప్రస్తుతం వీరు నలందా, శ్రద్ధా ఐఐటి, నీట్ అకాడమీలకు, బి.ఎడ్, డి.ఎడ్ కళాశాలలు, కాకతీయ టెక్నో ఉన్నత పాఠశాలకు యాజమాన్య బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. ప్రజాసేవలో నిరంతరం తరించే వీరికి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రజల మనిషిగా మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నాయి.

వీరి సహధర్మచారిణి శ్రీమతి స్వయం ప్రభ స్వర్గస్థులైనారు. ఈ దంపతులకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నత చదువులు చదివి వివాహానంతరం ఉద్యోగాల్లో స్థిరపడిపోయారు.




రాజన్న సిరిసిల్లా జిల్లాలో మారుమూల గ్రామమైన నేరెల్ల శ్రీ ఆనంద్ రావు సొంతూరు. ప్రాథమిక విద్యాభ్యాసం సొంతూరులోనే పూర్తి చేశారు. తరువాత 6వ తరగతి నుండి 12వ తరగతి వరకు సిద్ధిపేట ప్రభుత్వ స్కూల్లో, బిఎస్‌సి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివారు. పువ్వు పుట్టగానే వికసించినట్టు శ్రీ ఆనంద్ రావు స్కూల్‌కు వెళ్ళినప్పటి నుండి తోటి విద్యార్థుల కన్నా చదువులో మంచి ప్రతిభ కనబరిచేవారు. వ్యవసాయ కుటుంబం నుండి వచ్చిన తనకు చదువుకోవాలనే పట్టుదల మరింత పెంచింది. ఆ పట్టుదలతో, ఆత్మవిశ్వాసంతో చదివి 1973 సం॥ డిగ్రీలో గోల్డ్ మెడల్ సాధించారు. సహజంగా చిన్నప్పటి నుండి శ్రీ ఆనంద్ రావు ప్రతిభ, పాఠవాలతో ముందుండేవారు. అదే సమయంలో వరంగల్ ఆర్ఇసిలో ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్‌లో సీటు వచ్చింది. కానీ తన వద్ద 150 రూపాయలు ఫీజు కట్టే ఆర్థిక స్తోమత లేనందున ఇంజనీరింగ్ చేసే అవకాశం కోల్పోయారు. ఆయినా ఏ మాత్రం నిరుత్సాహం చెందలేదు. ఉస్మానియా యూనివర్సిటీ మొదటిసారి నిర్వహించిన పిజి ప్రవేశ పరీక్ష వ్రాసి ఎంఎస్‌సి కెమిస్ట్రీలో మంచి మార్కులు సాధించి యూనివర్శిటీలోనే పీజి పూర్తి



చేశారు. తదనంతరం లెక్చరర్‌గా ప్రభుత్వ ఉద్యోగం వచ్చింది. మొదటి పోస్టింగ్ బికనూర్ పిజి కాలేజీ. శ్రీ ఆనంద్ రావు అక్కడి నుండి ఎక్కడ వెనుదిరిగి చూడ లేదు. కొంతకాలం ఓ.యూ. ఇంజనీరింగ్ కాలేజీలో పనిచేసిన తర్వాత 1986లో ఓ.యూ. రీడర్‌గా 1998లో ప్రొఫెసర్ అయ్యారు. ప్రొ. ఆనంద్ రావు ప్రొఫెసర్‌గా యూ.జి.సి., డి.ఎస్.టి. మరియు సెమి కండక్టింగ్ పాలిమర్స్‌లో ప్రాజెక్ట్స్ వర్క్ పూర్తి చేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఫోరెన్సిక్ సైన్స్ కోర్సు నిర్వహించబడింది. యూనివర్సిటీలో ఆ కోర్సుకు సంబంధించిన ఆదరణ లేకపోవడంతో ఫోరెన్సిక్ ల్యాబ్‌ను మూసివేయడం జరిగింది. రసాయన శాస్త్రంలో నిపుణులైన ప్రొ. ఆనంద్ రావును ఫోరెన్సిక్ సైన్స్‌కు సంబంధించిన బాధ్యతలు అప్పగించారు. దానికోసం అహర్నిశలు కృషి చేసి ఆ కోర్స్ ప్రయోజనాలను తిరిగి పునరుద్ధరించి, దానికి పూర్వ వైభవం వచ్చే విధంగా చేశారు.

ప్రొ. ఆనంద్ రావుకు ఏ పని అప్పగించినా నిష్టతో, నిబద్ధతతో తన వృత్తి నైపుణ్యాన్ని చాటుతారు. ఆయన వ్యక్తిత్వాన్ని, పని పట్ల ఉన్న ఆసక్తిని చూసి ప్రశంసించని వారుండరు. ప్రొఫెసర్ గడ్డం రాంరెడ్డి దూర విద్యాకేంద్రం అభివృద్ధి కోసం డైరెక్టర్‌గా అహర్నిషలు విస్తృత సేవలందించారు. దూరవిద్యా కేంద్రం లోని అన్ని విభాగాలపైన ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ సిబ్బంది సహకారంతో ప్రగతిపథంలో నడిపించారు. జాతీయ స్థాయిలో ఈ కేంద్రాన్ని ఉత్తమ ప్రమాణాలతో కూడిన ఉన్నత విద్యనందించే సరస్వతీ నిలయంగా తీర్చిదిద్దారు.




సిరిసిల్లా రాజన్న జిల్లా ముస్తాబాద్‌లో 1948 సెప్టెంబర్ 10వ తేదీన శ్రీ నందెల్లి బాలారావు, శ్రీమతి బుచ్చమ్మ దంపతులకు 6వ సంతానంగా జన్మించిన శ్రీమతి పోలాడి సువర్ణ విద్యారంగంలో తనదైన ముద్ర వేసుకున్నారు. 16వ ఏటా కరీంనగర్ జిల్లా యాస్వాడ గ్రామానికి చెందిన శ్రీ పోలాడి కేశవ రావుగారితో వివాహం జరిగింది. వివాహ సమయానికి వీరు పదవ తరగతి విద్యను అభ్యసిస్తున్నారు. బి.ఎస్సీ, ఎంపిసిలో ప్రైవేట్‌గా పట్టభద్రులయ్యారు. తర్వాత బిఇడి పూర్తి చేసి 1976 లో ఉపాధ్యాయ ఉద్యోగంలో చేరారు. దాదాపు 25 ఏళ్ళపాటు స్కూల్ అసిస్టెంట్‌గా గణిత, భౌతిక శాస్త్రాలను బోధించారు. 2001లో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల చొప్పదండిలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలిగా బాధ్యతలు చేపట్టి 2006లో పదవీ విరమణ చేశారు.

వీరి కుమారుడు శ్రీ రాజ ప్రసాద్ రావు తల్లిదండ్రుల ప్రోత్సాహంతో అత్యంత ప్రతిభ కలిగిన విద్యార్థిగా ఎన్ఐటి వరంగల్‌లో, ఐఐఎం కలకత్తాలో ఉన్నత విద్యనభ్యసించి ప్రస్తుతం ఒక ప్రతిష్టాత్మక కంపెనీలో చీఫ్ ఆపరేటింగ్ అధికారిగా పని చేస్తున్నారు. శ్రీమతి సువర్ణ, స్వర్గీయ కేశవ రావు దంపతులు బంధువులలో కొందరికి ఇంటిలో ఆశ్రయం కల్పించి వారి ఉన్నత విద్యాభ్యాసానికి సహకరించడం వీరి మానవతావాదానికి ప్రత్యక్ష



నిదర్శనం. వీరి పని మనిషి కుమారున్ని కూడా 10వ తరగతి వరకు చదివించారు. కోడలు శ్రీమతి రమాగారు వీరి తోడ్పాటుతో ఎం.డి.డి.ఎం. పూర్తి చేసి ప్రస్తుతం నెఫ్రాలాజిస్ట్‌గా ప్రతిష్టాత్మక వైద్యకళాశాల ప్రతిమతో పాటు ఇతర ఆసుపత్రులలో సేవలందిస్తున్నారు. శ్రీమతి పోలాడి సువర్ణగారి మనువరాలు కుమారి ధృతి 9వ తరగతి చదువుతుండగా, మనువడు హర్ష్ 7వ తరగతి చదువుతున్నాడు.






శ్రీమతి రంగినేని శైలజగారు మహబూబ్‌నగర్ జిల్లా జూపల్లి గ్రామంలో శ్రీమతి రంగినేని సౌందర్యదేవి శ్రీ రఘుపతి రావు దంపతులకు జన్మించారు. సిరిసిల్లా రాజన్న జిల్లా పోతుగల్ గ్రామానికి చెందిన శ్రీ టి.వి. రమణారావుతో వివాహం జరిగింది. ఈ దంపతులకు ఒక కుమారుడు చి. రోహిత్, కుమార్తె టి. అముక్తలున్నారు. ఉస్మానియా ఆసుపత్రి నుండి 2018లో గ్రేడ్ 1 ఫార్మసిస్ట్‌గా పదవీ విరమణ చేశారు. టిఎన్‌జిఓ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా, టిఎన్‌జిఓ సెంట్రల్ యూనియన్ మహిళా విభాగం వైస్ ఛైర్‌పర్సన్‌గా ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల చిత్తశుద్ధి, కార్యదీక్షతో సేవలందించారు. ఐక్య కార్యాచరణ సమితి (జాక్) క్రియాశీల సభ్యురాలిగా ఉన్నారు.

ఉగాది పంచాంగ శ్రవణం, పెద్దలకు సన్మానం కార్యక్రమంలో ఐవా అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు, కోశాధికారి శ్రీ తన్నీరు బాపురావు, ఉపాధ్యక్షులు శ్రీ గోనె రవీందర్ రావు, శ్రీమతి జువ్వాడి ఇందిరా రావు, కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ నీలగిరి వెంకటేశ్వర్ రావు, శ్రీమతి పుల్లూరు పద్మ, ఐవా కార్యవర్గ సభ్యులు శ్రీ పీచర రామ్మోహన్ రావు, శ్రీ జువ్వాడి ఆశోక్ కుమార్, శ్రీ చెన్నమనేని రామ్మోహన్ రావు, శ్రీ ఐల్నేని నర్సింహారావు, శ్రీ సురభి చలపతి రావు, శ్రీమతి పొనుగోటి జ్యోతి, శ్రీమతి కోట్ల వీణ, ఐవా మాజీ ఉపాధ్యక్షులు శ్రీ సంకినేని జగన్‌మోహన్ రావు, మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ పొట్లపల్లి రామ్మోహన్ రావు, మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ తాండ్ర శ్రీనివాస్ రావు, మాజీ కార్యవర్గ సభ్యులు శ్రీ చెప్యాల హరీష్ రావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానంతరం ఆహుతులందరికీ ఉగాది పచ్చడి, భక్ష్యాలను పంపిణీ చేశారు. •



### రామగుండం, ఎన్.టి.పి.సి.లో కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్న ...


# సాగి లక్ష్మిమనోహర్ రావు ఇకలేరు



పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలం లింగాల గ్రామవాస్తవ్యులు కీ.శే. సాగి ముత్యం రావు, కీ.శే. ఆనందమ్మ దంపతుల నాల్గవ కుమారుడు సాగి లక్ష్మిమనోహర్ రావు (64) మే 4, 2019, శనివారం నాడు సిద్ధిపేట జిల్లా, కొండపాక వద్ద జరిగిన రోడ్డుప్రమాదంలో మృతి చెందారు. ఆ ప్రమాదంలో వారి భార్య శ్రీమతి జయ శ్రీ, కోడలు శ్రీమతి సిందూర, మనువ రాలు చి. బృంధారావు, అత్త శ్రీమతి జువ్వాడి కౌసల్యలకు తీవ్రగాయాలవగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

స్వర్గీయ సాగి లక్ష్మిమనోహర్ రావు మితభాషి, నిరాడంబరుడు. వీరు గత 30 సంవత్సరాలుగా ఎన్.టి.పి.సి రామ గుండంలో థర్మల్ పవర్‌లో కాంట్రాక్టర్‌గా ఉంటూ అధికారుల మన్ననలను పొందే వారు. వీరి విద్యాభ్యాసం మంచిర్యాల, కరీంనగర్‌లలో జరిగింది. సుసంపన్నమైన కుటుంబంలో జన్మించిన దివంగత లక్ష్మి మనోహర్ రావుకు ముగ్గురు సోదరులు, ఆరుగురు సోదరీమణులు ఉన్నారు. వీరి సంతానంలో పెద్ద కుమారుడు శ్రీ సాగి చైతన్య కుమార్ నాట్కో ఫార్మాలో డిప్యూటీ మేనేజర్‌గా చేస్తున్నారు. పెద్ద కోడలు గృహిణి కాగా రెండవ కుమారుడు శ్రీ అరుణ్ కుమార్ పెన్నార్ ఇండస్ట్రీస్‌లో అసోసి యేట్ మేనేజర్‌గా పని చేస్తున్నారు. కోడలు రాష్ట్ర ప్రభుత్వ మహిళా మరియు శిషు సంక్షేమ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు.

అఖిల భారత వెలమ సంఘం కార్య వర్గ సభ్యులు శ్రీ జువ్వాడి అశోక్ కుమార్ రావుకు బావగారైన స్వర్గీయ లక్ష్మిమనోహర్ రావు అకాల మరణం పట్ల అఖిల భారత వెలమ సంఘం కార్యవర్గం తమ ప్రగాఢ సంతాపాన్ని వారి కుటుంబానికి తమ సానుభూతిని వెలిబుచ్చుతుంది.●





# మణికొండ

మరియు

# చెలికాని వారి

# కళ్యాణ మహోత్సవం

చి॥ల॥సౌ॥ **డా॥ భూమిక రావు**

వివాహం

చి॥ **త్రిశూల్ రామ్** తో...

తేది 18-04-2019, గురువారం

మధ్యాహ్నం గం॥ 12:06 ని॥ లకు

స్థలం : ఓమ్ కన్వెన్షన్స్, నార్సింగి











# గ్రామ పంచాయితీ ఎన్నికలలో విజయబావుటా ఎగురవేసిన సర్పంచ్‌లు

తెలంగాణ రాష్ట్రంలోని 31 జిల్లాల పరిధిలో జరిగిన ప్రతిష్ఠాత్మక పంచాయితీ పోరులో విజేతలైన వెలమ సామాజిక వర్గానికి చెందిన వారు సర్పంచులుగా ఎన్నికైన నేపథ్యంలో వారి వివరాలను ప్రచురించాలని నిర్ణయించాము. మాకు అందిన సమాచారం మేరకు వారి వివరాలను దిగువన పొందుపరచటం జరిగింది. మిగతా సర్పంచ్‌లకు సంబంధించిన వివరాలు అందిన విధంగా తరువాతి సంచికలలో ప్రచురించబడును. మీ దగ్గర వెలమ సామాజిక వర్గానికి చెందిన సర్పంచ్‌లు ఎన్నికైనట్లయితే వారి వివరాలను ఐవా కార్యాలయానికి ఉత్తరం ద్వారా వ్రాసి పంపించగలరు.

| | పేరు | గ్రామం | మండలం | జిల్లా |
|---|---|---|---|---|
| 1. | శ్రీ జోగినిపల్లి ప్రేమ్‌సాగర్ రావు | నర్సింగాపూర్ | బోయినిపల్లి | రాజన్న సిరిసిల్ల |
| 2. | శ్రీమతి జూపల్లి స్వప్నాంజలి అంజన్ రావు | విలాసాగర్ | బోయినిపల్లి | రాజన్న సిరిసిల్ల |
| 3. | శ్రీమతి జోగినిపల్లి శ్యామల వెంకట రమణా రావు | కొదురుపాక | బోయినిపల్లి | రాజన్న సిరిసిల్ల |
| 4. | శ్రీమతి చెన్నాడి రాజ్యలక్ష్మి | కోరెం | బోయినిపల్లి | రాజన్న సిరిసిల్ల |
| 5. | శ్రీ కొండపల్లి వెంకట రమణా రావు | అనుపురం | వేములవాడ | రాజన్న సిరిసిల్ల |
| 6. | శ్రీమతి రేగులపాటి రాణి | చింతల్‌ఠాణా (ఆర్ఎన్ఆర్ కాలనీ) | వేములవాడ | రాజన్న సిరిసిల్ల |
| 7. | శ్రీమతి చెన్నమనేని స్వయంప్రభ | మారుపాక | వేములవాడ | రాజన్న సిరిసిల్ల |
| 8. | శ్రీ అయిల్నేని కమలాకర్ రావు | రామరావుపల్లె | చందుర్తి | రాజన్న సిరిసిల్ల |
| 9. | శ్రీ వెన్నమనేని వంశీకృష్ణ రావు | మార్తాన్‌పేట | కొనరావుపేట | రాజన్న సిరిసిల్ల |
| 10. | శ్రీమతి బెజ్జంకి జయశ్రీ | గొట్కూరి | థాంసీ | ఆదిలాబాద్ |
| 11. | శ్రీమతి తాటిపల్లి లావణ్య | కోమట్వాడ | థాంసీ | ఆదిలాబాద్ |
| 12. | శ్రీమతి గొట్టిముక్కుల విజయ | నిపని | థాంసీ | ఆదిలాబాద్ |
| 13. | శ్రీ వాలా సత్యనారాయణ రావు | బొబ్బర్చెల్క (వెల్మపల్లి) | కొత్తపల్లి | మంచిర్యాల |
| 14. | శ్రీమతి పొట్లపల్లి ఉమాదేవి | ఆకెనపల్లి | బెల్లంపల్లి | మంచిర్యాల |
| 15. | శ్రీ వాలా అశోక్ రావు | బాదంపల్లి | జన్నారం | మంచిర్యాల |
| 16. | శ్రీమతి మెట్‌పల్లి మంజూల సత్యనారాయణ రావు | నర్సింగాపూర్ | హాజీపూర్ | మంచిర్యాల |
| 17. | శ్రీ యాదగిరి కార్తిక్ రావు | కాలమడుగు | జన్నారం | మంచిర్యాల |
| 18. | శ్రీమతి సాగి సువర్ణ | బీర్నంది | ఖానాపూర్ | నిర్మల్ |
| 19. | శ్రీమతి మిర్యాల హరిత | దిల్వార్‌పూర్ | ఖానాపూర్ | నిర్మల్ |
| 20. | శ్రీమతి చిట్యాల హరిప్రియ | రాయిదరి | మామడ | నిర్మల్ |
| 21. | శ్రీ దయ్యాల లక్ష్మణ్ రావు | బాసర | బాసర | నిర్మల్ |
| 22. | శ్రీ బల్గూరి వెంకట్ రావు | గడ్చంద | లోకేశ్వరం | నిర్మల్ |
| 23. | శ్రీమతి ధర్మకోల కవితా నర్సింగ రావు | బిలోలి | లోకేశ్వరం | నిర్మల్ |
| 24. | శ్రీమతి పోలాడి కవితా వంశీధర్ రావు | వన్నారం | మానకొండూరు | కరీంనగర్ |

| | | | | |
|---|---|---|---|---|
| 25. | శ్రీమతి లోయపల్లి అనితా నర్సింగ రావు | ఎల్లంపేట్ | మాచారెడ్డి | కామారెడ్డి |
| 26. | శ్రీ అయిలేని గోపయ్యగారి తిరుపతి రావు | ఎల్పుగొండ | మాచారెడ్డి | కామారెడ్డి |
| 27. | శ్రీ సిహెచ్. వెంకట్ రావు | యాడవరం | దోమకొండ | కామారెడ్డి |
| 28. | శ్రీ పడాల శివప్రసాద్ రావు | దామెరచెరువు | రామాయంపేట్ | మెదక్ |
| 29. | శ్రీమతి పుల్లయ్యగారి భవాని రాఘవేందర్ రావు | వెంకటాపూర్ | మాక్లూర్ | నిజామాబాద్ |
| 30. | శ్రీ బోయినిపల్లి అశోక్ రావు | మాక్లూర్ | మాక్లూర్ | నిజామాబాద్ |
| 31. | శ్రీమతి కంటెగారి పావనీ శ్యాంరావు | ముల్లంగి (బి) | మాక్లూర్ | నిజామాబాద్ |
| 32. | శ్రీమతి కొట్టాల లక్ష్మి లింగారావు | మాదాపూర్ | మాక్లూర్ | నిజామాబాద్ |
| 33. | శ్రీమతి దేవనపల్లి ప్రేమల అనంత వెంకటేశ్వర్ రావు | చిక్లి | మాక్లూర్ | నిజామాబాద్ |
| 34. | శ్రీ దమ్మన్నగారి ప్రభాకర్ రావు | సిహెచ్ కొండూర్ | నందిపేట | నిజామాబాద్ |
| 35. | శ్రీ క్యామాజి సంజీవ రావు | జన్నేపల్లి | నవీపేట | నిజామాబాద్ |
| 36. | శ్రీ దొడ్లె సుధాకర్ రావు | సిరన్‌పల్లి | నవీపేట | నిజామాబాద్ |
| 37. | శ్రీ బీరెల్లి రవీందర్ రావు | పోతంగల్ | నవీపేట | నిజామాబాద్ |
| 38. | శ్రీమతి బీరెల్లి విజయ రవీందర్ రావు | తుంగిని | నవీపేట | నిజామాబాద్ |
| 39. | శ్రీమతి కోస్లి లావణ్య కిషన్ రావు | కోస్లి | నవీపేట | నిజామాబాద్ |

### వెలమ సంక్షేమ మండలి జగిత్యాల వారి ఆధ్వర్యంలో ...

# ప్రమాద బీమా చెక్కుల పంపిణీ



గత ఏడాది రోడ్డు ప్రమాదంలో మరణించిన రాపల్లి గ్రామ వాస్తవ్యులు స్వర్గీయ గంట్ర రాజేందర్ రావు కుటుంబ సభ్యులకు యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ ద్వారా వచ్చిన లక్ష రూపాయల ప్రమాద బీమా చెక్కును వెలమ సంక్షేమ మండలి సలహా కమిటీ సభ్యులు శ్రీ గంట్ర రాఘవేందర్ రావు, శ్రీ వోరు గంటి రమణారావులు అందజేశారు.

గత మాసంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన రామోజీపేట వాస్తవ్యులు శ్రీ జకిలేటి గంగారావు కుటుంబ సభ్యులకు 10 వేల రూపాయలను కార్య వర్గ సభ్యులు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల అధ్యక్షులు శ్రీ వొద్దినేని పురుషోత్తమ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ బోయినిపల్లి ఆనంద్ రావు,కోశాధికారి శ్రీ అయిల్నేని రవీందర్ రావు, ఉపాధ్యక్షులు శ్రీ రవికుమార్ రావు, శ్రీ రామారావు, సంయుక్త కార్య దర్శులు శ్రీ శ్రీధర్ రావు, శ్రీ దివాకర్ రావు, సంఘ కార్యవర్గ సభ్యులు శ్రీ శ్రీనివాస రావు, శ్రీ హరికృష్ణ రావు, శ్రీ శ్రీనివాస రావు, శ్రీ రాజేందర్ రావు, శ్రీమతి మంజుల తదితరులు చెక్కుల పంపిణీలో పాల్గొన్నారు.

# అపకారికి ఉపకారం...



రేమద్దుల దివాకర్‌రావు
ఫోన్: 9391372407

ఉపకారికి నుపకారము
విపరీతముగాదు సేయ వివరించంగా
నపకారికి నుపకారము
నెపమెన్నక సేయువాడు నేర్పరి సుమతి!

సుమతి శతకంలో చెప్పినట్టు ఉపకారికి ప్రత్యుపకారం చేయడం గొప్ప విషయం కాదు. కాని కృతజ్ఞతా పూర్వకంగా చేయడం విధ్యుక్త ధర్మం. అయితే అపకారికి ఉపకారం చేయడం ఉత్తమమైనదని చెప్పబడింది. ఎదుటివారు చేసిన ఉపకారాన్ని గుర్తుంచుకొని అవకాశమొచ్చినప్పుడు అంతకు మించిన సహాయ సహకారాలు వారికి మాత్రమే కాకుండా ఇతరులకు కూడా అందించడం మంచి గుణవంతుల లక్షణం. ముఖ్యంగా జీవితంలో ప్రతి మనిషికి ఉపకారమే సార్థకతను ప్రసాదిస్తుందని గ్రహించాలి.

ఉపకారమంటే అవసరమైన వారికి అడిగిన వారికి ధన రూపకంగా సహాయం చేయడమే కాదు. ఒక్కోసారి భౌతికంగా కూడా ఉపయోగపడవచ్చు. లేదా మాటసాయం.. అంటే సలహాలు, సూచనలతో మంచి ప్రయోజనం చేకూర్చవచ్చు. స్వార్థంతో చేసే సేవ సేవే కాదు. నిస్వార్థంతో చేసే సేవే ఉపకారమనబడుతుంది. స్వచ్ఛమైన సేవాహృదయులు తాము చేసిన మేలును అదే పనిగా గుర్తుచేసుకోవడం గాని, తిరిగి పొందాలని ఆశపడడంగాని జరగదు. అందుకే "ఒకరికి చేసిన ఉపకారాన్ని ఎప్పుడూ గుర్తుంచుకోకు. మరొకరినుంచి పొందిన ఉపకారాన్ని ఎన్నడూ మరిచిపోకు" అని అంటారు.

నిస్వార్థ పరోపకారానికి మంచి ఉదాహరణ వృక్షాలు. వృక్షాలు మనుషులకు ఉపయోగపడుచున్నవి కానీ మనుషులు వాటికి ఉపయోగపడడం లేదు. "వృక్షో రక్షతి రక్షితః" మనిషి వృక్షాలను రక్షిస్తే చెట్లు మనిషిని రక్షిస్తాయని నానుడి. మనిషి వృక్షాలను కాపాడడం తన బాధ్యతగా భావించకపోయినా అవి తన పుష్పాలను, ఆకులను, కాయలను, ఫలాలను మనుషులకు పరోపకార బుద్ధితో అందిస్తున్నాయి. తన చల్లని నీడతో సేద తీరుస్తాయి. చివరికి కర్రగా మారి కూడా మనిషికి ఉపయోగపడతాయి. "పరోపకారం ఇదం శరీరం" అన్నారు. అంటే భగవంతుడు మనిషికి శరీరాన్నిచ్చింది ఇతరులకు ఉపయోగపడడానికే అని అర్థం. కాబట్టి ఏదో విధంగా నలుగురికి ఉపయోగపడాలన్నది గుర్తు పెట్టుకొని మెలగాలి.

జంతుజాతిలో కూడా అపకారికి ఉపకారంచేసే గుణం ఉంటుందట. దానికి సంబంధించిన కథలో ఒక వేటగాడు అడవికి వెళ్లి వేటకొరకు ఎదురు చూస్తుండగా ఒక పులి వెంటపడడంతో పరుగెత్తి ఒక చెట్టు ఎక్కాడు. అయితే అప్పటికే ఆ చెట్టు పైన ఒక ఎలుగుబంటి కూర్చుని ఉంది. అప్పుడు చెట్టు క్రింద ఉన్న పులి ఎలుగుబంటిని ఉద్దేశించి "వాడు మన ఇద్దరికీ శత్రువు కాబట్టి వాడిని క్రిందకు తోసేయ్" అన్నప్పుడు వేటగాడిని చూసిన ఎలుగుబంటి అతడు నన్ను శరణు కోరినట్టుగా కనిపిస్తున్నాడు. కాబట్టి అతనికి అపకారం చేయనంది. తర్వాత కొంతసేపటికి ఎలుగుబంటి నిద్రపోతుండగా పులి వేటగాడినుద్దేశించి "నిన్నేమీ చేయను గాని నిద్రపోతున్న ఎలుగుబంటిని క్రిందకు తోసెయ్" అంది. అప్పుడు దాని మాటలను నమ్మిన వేటగాడు ఎలుగుబంటిని క్రిందకు తోశాడు. అది వెంటనే మేల్కొని కిందకు జారి మరో కొమ్మను పట్టుకొని ఎక్కికూర్చుంది. అప్పుడు పులి ఎలుగుబంటిని ఉద్దేశించి "చూసావా? వేటగాడు ఎంత స్వార్థపరుడో. వాన్ని కిందకు తోసెయ్" అనగా ఎలుగుబంటి "ఎవరి పాపాన వారే పోతారు. వాడిని చంపి ఆ పాపం నేను మూటకట్టుకోనని అన్నదట. అంటే అపకారికి ఉపకారం చేయడమంటే ఇదే మరి.

కాబట్టి ఎవరైనా మోసం చేసినా, దుర్భాషలాడినా, నష్టపరచినా తిరిగి ఎప్పుడూ ప్రతీకారం తీర్చుకుందామని ఆలోచించడం, ప్రయత్నించడం మంచిది కాదు. చేతనైతే వారి తప్పును వారే తెలుసుకొని పశ్చత్తాపపడేట్టు చేయడం లేదా క్షమించి వదిలి వేయడం ఉత్తమం.

సేవ, ఆదరణ కలిగి ఉంటే సేవచేసే తత్వము అలవడుతుంది. ఎదుటివారికి నిండు మనసుతో ఉపకారం చేసి వారి సంతోషాన్ని చూసి తృప్తి చెందడమే నిజమైన ఉపకారము. ధనం, అధికారం ఎంత ఉన్నా పరోపకారానికి ఉపయోగపడకపోతే అది అంతా వ్యర్థం, నిరర్థదాయకం. కాబట్టి ఉన్నంత వరకు చేతనైనంత వరకు ఇతరులకు సహకరించి సంతృప్తి చెందినప్పుడే సార్థకత చేకూరుతుంది.

"సర్వే జనాః సుఖినోః భవంతు"




### తెలంగాణకు మకుటాయమానం.. 'తన్నీరు' సహకారస్ఫూర్తి...

# ఆదర్శ సహకార సంఘం - పోతుగల్



వ్యవసాయ రంగంలో వచ్చిన విప్లవాత్మక మార్పులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాధినేత శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రైతాంగ సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలు, సహకార సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసి రైతాంగానికి విస్తృత సేవలందించే దిశగా శ్రీ కెసిఆర్ ముందడుగు వేయడంతో తెలంగాణ రాష్ట్ర సహకార స్ఫూర్తి దేశానికే ఆదర్శంగా నిలవబోతుంది. వాణిజ్య బ్యాంకులు అందించే అన్ని సేవలను సహకార పరపతి సంఘాలు అందించడంతో రైతాంగం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా వివిధ రకాల సేవలను పొందుతు ఆర్థికంగా ఎదుగుతున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రతిష్టాత్మక సహకార ముందడుగు వేస్తు రైతుల సంపూర్ణ విశ్వాసాన్ని చూరగొన్న ముస్తాబాద్ మండల పరిధిలోని పోతుగల్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నేడు తెలంగాణకే మకుటాయమానంలా నిలిచింది. ఈ సంఘం ఛైర్మెన్ శ్రీ తన్నీరు బాపురావు వారి పాలకవర్గ సహకార స్ఫూర్తి తెలంగాణకు ఆదర్శంగా నిలిచింది. ఈ సొసైటి కార్యకలాపాలపై ప్రత్యేక కథనం.. మీకోసం...

**ప్ర:** మీ సారథ్యంలోని పాలకవర్గం పదవీబాధ్యతలు చేపట్టేనాటికి సంఘ ఆర్థిక లావాదేవీలు ఎలా ఉన్నాయి?

**జ:** 2013 ఫిబ్రవరిలో మా పాలకవర్గం పదవీ బాధ్యతలు చేపట్టే నాటికి పోతుగల్ సొసైటి 75 లక్షల రూపాయల నష్టాలలో ఉంది. కనీసం కార్యాలయ కార్యకలాపాలు నిర్వహించుకొనేందుకు స్వంతభవనం కూడా లేదు. ఈ విషయంలో తాము సంఘాన్ని మొదట నష్టాల ఊబి నుండి బయటపడేయాలని, కార్యాలయానికి సొంత భవనం నిర్మించాలని నిర్ణయించుకొన్నాము. సిబ్బంది, పాలకవర్గ

తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటగా సహకార సంఘం ముందు నెలకొల్పిన రైతు విగ్రహం



*సహకార సంఘం ముందు రైతు విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న గౌరవ శాసన సభ్యులు శ్రీ కల్వకుంట్ల తారక రమారావు గారు...*

సంపూర్ణ సహకారం, గౌరవ శాసనసభ్యులు శ్రీ కల్వకుంట్ల తారక రామారావు, టెస్కాబ్ అధ్యక్షులు శ్రీ కొండూరి రవీందర్ రావు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు శ్రీ బోయినిపల్లి వినోద్ కుమార్‌ల సంపూర్ణ సహకారం, ప్రోత్సాహంతో 2017 సెప్టెంబర్ 18న దాదాపు 40 లక్షల రూపాయల అంచనా వ్యయంతో సంఘ పరిపాలన భవనాన్ని నిర్మించుకొని సిరిసిల్ల శాసన సభ్యులు, మాజీ మంత్రివర్యుల చేతుల మీదుగా అధునాతన సౌకర్యాలతో కూడిన భవన సముదాయాన్ని ప్రారంభించుకొన్నాము. ఈ భవన సముదాయంలో లాకర్ల సౌకర్యాన్ని కల్పించాము. కేవలం సంవత్సరానికి వెయ్యి రూపాయల నామ మాత్రపు అద్దెపై రైతాంగానికి ఇతర ఖాతాదారులకు ఈ సౌకర్యం కల్పించాము. సంఘంలో మైక్రో ఏటిఎం సౌకర్యాన్ని కూడా కల్పించాము. సిసి కెమెరాల ద్వారా సహకార సంఘానికి పూర్తి భద్రత కల్పించాము. ఉద్యోగులకు డ్రెస్‌కోడ్ అమలు చేసిన ఘనత మా పాలకవర్గానికే దక్కుతుంది. క్రమశిక్షణ, నీతి, నిజాయితీ, పారదర్శకతతో కూడిన సేవలందించే ప్రయత్నం చేశాము. ఈ కార్యక్రమాలన్నీ ప్రణాళికాబద్ధంగా చేయడానికి నాలుగేళ్ళ సమయం పట్టింది.

**ప్ర:** మీ సహకార సంఘం పరిధిలో ఎన్ని గ్రామాల రైతులకు సేవలందిస్తున్నారు? మీరు అందించే సేవలలో ప్రాధానమైనవి ఏవి?

**జ:** పోతుగల్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం పరిధిలో 16 గ్రామాల రైతులకు సేవలందిస్తున్నాము. మా సంఘ పరిధిలో దాదాపు 7 వేల మంది సభ్యులున్నారు. వీరందరికీ వాణిజ్య బ్యాంకులు అందించే అన్ని రకాల సేవలందిస్తున్నాము. వీటిలో ముఖ్యంగా టూ వీలర్, ఫోర్ వీలర్, ట్రాక్టర్, హార్వేస్టర్, జెసిబిలకు సంబంధించిన ఋణాల దరఖాస్తులను కేవలం ఒక్క రోజులోనే క్లియర్ చేస్తున్నాము. కేవలం ప్రభుత్వ ఉద్యోగి ఇచ్చే సెక్యూరిటీపై ఈ రుణాలు అందిస్తున్నాము. బంగారు ఆభరణాల తాకట్టుపై ఋణాలిస్తున్నాము. రైతులకు ఎరువులు, క్రిమి సంహారక మందులు, విత్తనాల కొనుగోలు, పంటఋణాల క్రింద దీర్ఘకాలిక, స్వల్ప కాలిక ఋణాలను మంజూరు చేస్తున్నాము.

**ప్ర:** మీ సంఘం పరిధిలో ఎరువులు, క్రిమిసంహారక మందులు, విత్తన విక్రయ కేంద్రాలతోపాటు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎన్ని ఉన్నాయి?

**జ:** పోతుగల్ సొసైటీ పరిధిలో ఎరువుల విక్రయ కేంద్రాలు, విత్తన విక్రయ కేంద్రాలు 6, ధాన్యం కొనుగోలు కేంద్రాలు 7 పని చేస్తున్నాయి. వీటి ద్వారా రైతాంగానికి అవసరమైన సేవలందిస్తున్నాము.

**ప్ర:** మీ పాలకవర్గం పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ఎన్ని లక్షల క్వింటాళ్ళ ధాన్యం కొనుగోలు చేశారు?

**జ:** 2013లో మా పాలక వర్గం పదవీ బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి నేటి వరకు 5 లక్షల 12 వేల క్వింటాళ్ళ ధాన్యం రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి రైతాంగానికి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ప్రకారం దాదాపు పది కోట్ల రూపాయలను చెల్లించాము. దళారీ వ్యవస్థను రూపుమాపి రైతాంగాన్ని ఆదుకోవాలన్నదే మా తపన.

**ప్ర:** మీ పాలకవర్గం హయాంలో చేపట్టి పూర్తి చేసిన అభివృద్ధి కార్యక్రమాలేమైనా ఉన్నాయా?

**జ:** ఉన్నాయండి! 2017లో బదనకల్‌లో దాదాపు 23 లక్షల అంచనావ్యయంతో 300 మెట్రిక్‌టన్నుల సామర్థ్యం కల్గిన





మహిళకు ట్రాక్టర్ లోన్ అందిస్తున్న చిత్రం...

గోదాం నిర్మించాము. 2018లో ఆవునూరు గ్రామంలో 50 లక్షల అంచనా వ్యయంతో 500 మెట్రిక్‌టన్నుల సామర్థ్యం కల్గిన మరో గోదాంను నిర్మించాము. రైతులు పండించిన పంటలకు సరైన మద్దతు ధర లభించే వరకు వారి వ్యవసాయ ఉత్పత్తులను ఈ గోదాములలో భద్ర పరుచుకొనే అవకాశం కల్పించాము. 2019 జనవరిలో గూడెం-ఆవునూరు గ్రామాల మధ్య భారత్ పెట్రోలియం వారి సహకారంతో డీసెల్ బంక్ ఏర్పాటు చేశాము.

**ప్ర:** మీ సంఘం నుండి ఇప్పటి వరకు దీర్ఘకాలిక, స్వల్పకాలిక బంగారు ఆభరణాల తాకట్టు, వాహన ఋణాల క్రింద ఎన్ని కోట్లు ఇచ్చారు. ఋణాల రికవరీ ఎలా ఉంది?

**జ:** మా సంఘం నుండి దీర్ఘకాలిక ఋణాల క్రింద 4 కోట్లు, స్వల్ప కాలిక ఋణాల క్రింద 6 కోట్లు, బంగారు ఆభర ణాల తాకట్టు క్రింద కోటి రూపాయలు, వాహన ఋణాల క్రింద 2 కోట్లు ఇచ్చాము. ఋణాల రికవరీ 100 శాతం ఉంది. 100 శాతం ఋణాల రికవరీలో మా సహకార సంఘంకు 3 సార్లు ఉత్తమ అవార్డులు వచ్చాయి.

**ప్ర:** ప్రస్తుతం మీ సంఘం టర్నోవర్ ఎంత ఉంది? నష్టాల్లో ఉన్న సంఘాన్ని మీరు లాభాల బాట పట్టించారు కదా! ప్రస్తుతం సంఘం ఎంతమేర లాభాలలో నడుస్తుంది?

**జ:** మా పాలకవర్గం పదవీ బాధ్యతలు చేపట్టే నాటికి 75 లక్షల రూపాయలలో నష్టాలలో ఉండేది. 2013 నుండి నేటి వరకు 75 లక్షల రూపాయల నష్టాలను పూడ్చుకుని 13 కోట్ల టర్నోవర్‌తో ప్రస్తుతం మా సంఘం 3 కోట్ల లాభాలతో నడుస్తుంది. దీనికంతటికీ మా పాలకవర్గ ప్రణాళికాబద్ధ వ్యూహం,ముఖ్యంగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఇచ్చిన సహకర స్ఫూర్తి, సిరిసిల్ల శాసనసభ్యులు శ్రీ కల్వకుంట్ల తారక రామారావు, టెస్కాబ్ అధ్యక్షులు శ్రీ కొండూరి రవీందర్‌రావు, కరీం నగర్ పార్లమెంట్ సభ్యులు శ్రీ బోయినిపల్లి వినోద్ కుమార్ మరియు జిల్లా బ్యాంక్ సిఇఓ శ్రీ సత్యనారాయణ రావు మరియు సిబ్బంది సహకారం ఎంతో ఉంది.

**ప్ర:** మీ ఆదర్శ సొసైటీని తరచుగా ఎవరైనా సందర్శిస్తారా?

**జ:** చాలా మంది ట్రైనీ ఐపిఎస్., ఐఏఎస్., ఐఆర్ఎస్ ట్రేనీ అధికా రులు సందర్శించారు. సహకార రంగంలో వచ్చిన వస్తున్న మార్పులను అధ్యయనం చేయటానికి మా సొసైటీ ఒక చక్కటి వేదికగా భావిస్తున్నాము.

థ్యాంక్యూ సార్... నమస్కారం.

## తాండ్రపాపారాయ వెలమ చౌల్ట్రీకి 5 లక్షలు అందించిన దాత శ్రీ మాధవరం ప్రసాద్ రావు



కూకట్‌పల్లి వాస్తవ్యులు, సహృదయులు శ్రీ మాధవరం ప్రసాద్‌రావు అఖిల భారత వెలమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న తాండ్ర పాపారాయ వెలమ చౌల్ట్రీ శ్రీశైలంకు 5 లక్షల రూపాయలు విరాళాన్ని సంఘ కార్యవర్గానికి అంద జేశారు. ఈ సందర్భంగా వీరిని ఐవా అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు, ఉపాధ్యక్షులు శ్రీ గోన రవీందర్‌రావు, శ్రీ రంగి నేని శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్నూరు శ్రీకాంత్ రావు, కోశాధికారి శ్రీ తన్నీరు బాపురావు, కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ మెట్‌పల్లి కిరణ్ కుమార్ లు శాలువా, పుష్పగుచ్ఛాలతో సన్మానించారు. ●

వెలమ వెల్ఫేర్ అసోసియేషన్ తిరుపతి వారి ఆధ్వర్యంలో ...

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



తిరుపతి వెలమ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. వివిధ రంగాలలో నిష్ణాతులైన మహిళలను ఆహ్వానించి వారి అమూల్య సందేశాలను మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చేలా వినిపించారు. ముఖ్యంగా మహిళా సాధికారతకు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు కట్టుబడి ఉండటం అభినందనీయమన్నారు. నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని తిరుపతి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ రంగినేని గోపాల్ రావు తెలిపారు. డ్వాక్రా సంఘాల ద్వారా మహిళల్లో పొదుపు అలవడటమే కాకుండా ఆర్థిక స్వావలంబన దిశగా మహిళలు ముందడుగు వేస్తున్నారన్నారు. స్వశక్తి సంఘాల ద్వారా ధాన్యం కొనుగోళ్ళు చేయడం ద్వారా రైతాంగం దళారీల దోపిడినుండి విముక్తులయ్యారని కితాబునిచ్చారు. బయోటిక్, ఫార్మా, సాఫ్ట్‌వేర్ రంగాలతో పాటు వివిధ రంగాలలో మహిళలు తమ సత్తా చాటుతున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా పారిశ్రామికవేత్తలు, డాక్టర్లు, ఇంజనీర్లు, అధ్యాపకులు, గృహిణులు, సామాజిక సేవా కార్యకర్తలు అంతర్జాతీయ మహిళా దినోత్సవ విశిష్టతను తెలియజేశారు. మహిళల కోసం ప్రత్యేకంగా వెలమ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రారంభించాలని తీర్మాణించారు.

మహా పండితులు డా॥ సముద్రాల లక్ష్మణయ్య అందరికీ దీవెనలందించారు. తదనంతరం వెలమ బంధువుల సహపంక్తి భోజనాలతో కార్యక్రమం ముగిసింది. •


## మెస్ కాంట్రాక్ట్ కోసం దరఖాస్తుల ఆహ్వానం



హిమాయత్‌నగర్‌లోని జెవిఆర్ బాలుర, విద్యానగర్‌లోని జూపల్లి బాలమ్మ బాలికల వసతి గృహాలలో మెస్ నిర్వహణ కోసం అనుభవజ్ఞులైన కాంట్రాక్టర్ల నుండి దరఖాస్తులను అఖిల భారత వెలమ సంఘం ఆహ్వానిస్తున్నది.

మెస్ కాంట్రాక్టుకు సంబంధించిన దరఖాస్తులు 'ఐవా' కార్యాలయం నుండి పొందవచ్చును. ఈ దరఖాస్తులను అఖిల భారత వెలమ సంఘం కార్యాలయంలో సమర్పించడానికి చివరి తేది - జూన్ 10, 2019.

మిగతా వివరాలకు సంబంధిత వసతి గృహాల వార్డెన్‌లను సంప్రదించగలరు.

- పూస్నూరు శ్రీకాంత్ రావు
ప్రధాన కార్యదర్శి, ఐవా

**అఖిల భారత వెలమ సంఘం**

3-6-432, హిమాయత్‌నగర్, హైదరాబాద్ - 500 029; ఫోన్ : 040-27637694



# సిరిసిల్ల వెలమ సంక్షేమ సంఘ సర్వసభ్య సమావేశం


రాజన్న సిరిసిల్ల జిల్లా వెలమ సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగింది. ఈ సమావేశంలో గత ఏడాది నుండి చేపట్టి పూర్తి చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై సమీక్షించారు. దాదాపు 4 వందల మంది వెలమ బంధువులు పాల్గొన్న ఈ సమావేశానికి అధ్యక్షులు శ్రీ చిక్కాల రామారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆర్థిక నివేదికను సమావేశం ముందుంచారు.

సభాధ్యక్షులు శ్రీ చిక్కాల రామారావు మాట్లాడుతూ వెలమ సామాజిక వర్గానికి చెందిన పేదలు, విద్యార్థులకు తమ సంఘం బాసటగా నిలుస్తుందన్నారు. సమాజంలోని అన్ని వర్గాలను ఆదరించాలని, వెలమలంటే ఇతరులకు సహాయపడేవారన్న భావన కల్పించాలని సూచించారు. వెలమ సామాజిక వర్గంపై అన్నివర్గాలకు సముచిత గౌరవ భావం ఉందన్నారు. ప్రధాన కార్యదర్శి శ్రీ జూపల్లి మల్లారావు, ఆర్థిక కార్యదర్శి శ్రీ బుచ్చారావులు ప్రవేశపెట్టిన నివేదికలను సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎన్నికైన దాదాపు 20 మంది సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు ఈ వేదిక ద్వారా ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో అఖిల భారత వెలమ సంఘ కోశాధికారి శ్రీ తన్నీరు బాపూరావు, కార్యవర్గ సభ్యులు శ్రీ గన్నమనేని క్రిష్ణప్రవీణ్ రావులతో పాటు పెద్ద ఎత్తున వెలమ బంధువులు పాల్గొన్నారు.




జూపల్లి
మరియు
అల్లేని వారి
కళ్యాణ మహోత్సవం
చి॥ల॥సౌ॥ నితీష
వివాహం
చి॥ శివ తో...
తేది : 31 - 03 - 2019, ఆదివారం
ఉదయం గం॥ 8 : 05 ని॥లకు
స్థలం : విఎంఆర్ కన్వెన్షన్, ఇంజాపూర్
వధూవరులతో వధువు తల్లిదండ్రులు శ్రీమతి శ్రీ జూపల్లి వాణి - రాజేందర్
మరియు వరుని తల్లిదండ్రులు శ్రీమతి శ్రీ అల్లెని సుజాత - రామారావు, సోదరుడు మహేష్








## పిల్లల వైద్య నిపుణులు– డా|| జూపల్లి మాధవ రావు ...

# సేవా నిరతికి నిలువుటద్దం



**స్నేహశీలి, మృధుభాషి, సౌమ్యులు, సేవాభావమే ఊపిరిగా, వృత్తినే దైవంగా భావించే శ్రీ జూపల్లి మాధవ రావు పిల్లల వైద్య నిపుణులుగా అల్జీరియాలో ఆరేళ్ళు, సౌది అరేబియా ఆరోగ్య మంత్రిత్వశాఖలో 19 ఏళ్ళపాటు ఉత్తమ సేవలందించి ఆయా దేశాల ప్రభుత్వాల ప్రశంసలందుకొన్నారు. గత నాలుగేళ్ళ క్రితం మాతృభూమిపై మమకారంతో హైదరాబాద్ వచ్చారు. గచ్చిబౌలీలోని సన్‌షైన్ ఆసుపత్రిలో పిల్లల వైద్యనిపుణులుగా సేవలందిస్తున్నారు. వీరి విశిష్ట సేవలకు గుర్తింపుగా 2019 సెప్టెంబర్ 18,19 తేదీలలో ఆమెరికా లోని శాన్‌ఫ్రాన్సిస్కోలో నిర్వహిస్తున్న చైల్డ్ ఫిజియాలాజి, అడొలెసెంట్ హెల్త్ కాంగ్రెస్‌లో ప్రసంగించడానికి ఆహ్వానం అందింది. ఈ నేపథ్యంలో గచ్చిబౌలిలోని సన్‌షైన్ ఆసుపత్రిలో శ్రీ జూపల్లి మాధవ రావును వెలమ వైజయంతి పలుక రించింది. ఈ సందర్భంగా శ్రీ జూపల్లి కుటుంబ, వృత్తిపరమైన అనుభవాలను వివరించారు. వారి మనోగతం.. మీకోసం ...**

- నమస్కారం డాక్టర్ గారు...
- నమస్కారం.. రండి!

**ప్ర:** మీ కుటుంబ నేపథ్యం, విద్యాభ్యాసం గురించి వివరి స్తారా?

**జ:** రాజన్న సిరిసిల్లా జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ మా స్వగ్రామం. మా తాతగారు శ్రీ తన్నీరు కృష్ణారావు, శ్రీమతి సత్తెమ్మ దంపతులకు ఒకే ఒక్క కూతురు కావ దంతో మా తండ్రి గారు శ్రీ జూపల్లి భూపతి రావుగారిని కట్కూరు గ్రామం నుండి ఇల్లరికం తెచ్చుకొన్నారు. మా మాతృమూర్తి శ్రీమతి మల్లమ్మ. ముఖ్యంగా మా తాతయ్య శ్రీ తన్నీరు కృష్ణా రావు మా మార్గదర్శకులు. వారిచ్చిన స్ఫూర్తి, ప్రేరణ నా జీవితాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దింది. మా నాన్న శ్రీ జూపల్లి భూపతి రావు, శ్రీమతి మల్లమ్మ దంపతులకు ఇద్దరు సంతానం మా సోదరుడు డా. పురు షోత్తమ రావు కూడా వైద్యుడే. ప్రస్తుతం వికారాబాద్‌లో వైద్యవృత్తి కొనసాగిస్తున్నారు. ఇక నా విద్యాభ్యాసం 7వ తరగతి వరకు పోతుగల్ గ్రామంలో, 9వ తరగతి వరకు ముస్తాబాద్‌లో తదనంతరం హెచ్ఎస్‌సి,పియూసి, బివిస్సీ కామారెడ్డిలో కొనసాగింది. 1968–69 కాకతీయ వైద్య కళాశాల మొట్టమొదటి బ్యాచ్‌లో నేను ఎంబిబిఎస్ ప్రవేశం పొందాను. ఎంబిబిఎస్ పూర్తికాగానే 1981లో వియన్నా విశ్వవిద్యాలయంలో పిడియాట్రిక్స్‌లో స్పెషలైజేషన్ చేశాను. అల్జీరియాలో ఆరేళ్ళు, సౌది ఆరేబియా ఆరోగ్య మంత్రిత్వ శాఖలో సీనియర్ పిడియాట్రిషియన్‌గా దాదాపు 19ఏళ్ళ పాటు సేవలందించాను. గత నాలుగేళ్ళ క్రితమే హైదరాబాద్ వచ్చి సన్‌షైన్ ఆసుపత్రిలో కన్సల్టెంట్‌గా సేవలందిస్తున్నాను.

**ప్ర:** అధునాతన, సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చాక స్కానింగ్‌ల ద్వారా పుట్టబోయే బిడ్డ ఆడ, మగ తెలుసుకొనే అవకాశం వచ్చింది కదా! తద్వారా ఆడపిల్ల భారమనే భావనతో గర్భస్రావాలు అధికమై ఆడపిల్లల జననరేటు క్షీణించిందనే విషయంలో మీ అభిప్రాయం ఏమిటి?

**జ:** మంచి ప్రశ్న. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రెండు కోణాల్లో చూడాల్సి ఉంటుంది. ఈ పరిజ్ఞానాన్ని మానవ కళ్యాణానికి వినియోగించుకోవచ్చు. వినాశనానికి ఉప యోగించుకోవచ్చు. ఈ విషయంలో ఎవరి విజ్ఞత వారిదే. నిజానికి స్కానింగ్ పరీక్షలు అందుబాటులోకి వచ్చాక రోగనిర్ధారణ చాలా సులువైపోయింది. అయితే గర్భధా రణ విషయంలో వచ్చిన ఆరోపణలు, అభియోగాలను కొట్టిపారెయ్యలేం. గర్భంలో ఉంది ఆడపిల్ల, మగ పిల్లాడా అని తెలుసుకొనే అవకాశం అందుబాటులోకి వచ్చాక గర్భ స్రావాల సంఖ్య పెరిగిపోయిందనే విషయంలో నూటికి నూరుపాళ్ళు కాకపోయినా ముప్పాతికపాళ్లు నిజమేనన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమయ్యింది. దీన్ని దృష్టిలో ఉంచుకొనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గర్భస్రావ నిరోధక

చట్టాన్ని తెచ్చాయి. గర్భస్రావం చట్టరీత్యా నేరం. మారు మూల వెనుకబడిన ప్రాంతాలలో సరైన వైద్య సదుపాయాలు అందుబాటులో లేని ప్రాంతాలలో కొందరు ఆర్ఎంపి, పిఎంపి వైద్యులు గర్భస్రావాలను ప్రోత్సహిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. అయితే ఆడపిల్ల పుడితే ఎక్కడ భార మవుతుందోనన్న అభిప్రాయాన్ని గర్భిణీ స్త్రీలలో తొలగించడానికి ఎన్నో స్వచ్ఛంద సంస్థలు, అంగన్‌వాడి కేంద్రాలు కృషి చేస్తూనే ఉన్నాయి. ఈ దిశగా మహిళలను జాగృత పర్చడానికి అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలి. గర్భిణీ స్త్రీలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కౌన్సిలింగ్ ఇవ్వాలి. తత్ఫలితంగా వరకు గర్భస్రావాలను నిరోధించవచ్చున్నది నా అభిప్రాయం. పైగా గర్భధారణ తర్వాత జరిపే స్కానింగ్ పరీక్షలపై నిషేదం విధించాక గర్భస్రావాలు తగ్గుతున్నాయి కదా?

**ప్ర: ముఖ్యంగా పసిపిల్లలలో వచ్చే వ్యాధులేమిటి? నివారణోపాయాలేమిటి?**


**జ:** పసి పిల్లలలో ఫ్లూ, న్యూమోనియా, మెనింజైటిస్, వైరల్ ఇన్ఫెక్షన్స్ తరచుగా వస్తుంటాయి. వీటి నివారణకు వ్యాక్సినేషన్ వల్ల దాదాపు 25వ్యాధులు తగ్గిపోతాయి. ముఖ్యంగా స్మాల్‌ఫాక్స్, మీ సెల్స్, చికెన్‌ఫాక్స్ లాంటి వాటితో పాటు 25 రోగాలను నివారించే అవకాశం ఉంది. ఇండియన్ అకాడమీ ఆఫ్ పిడియాట్రిషియన్స్ గుర్తించిన దాదాపు 15 రోగాలకు సంబంధించిన వ్యాక్సినేషన్స్‌కు దాదాపు లక్ష రూపాయల పైబడే ఖర్చు అయ్యే అవకాశముంది. ముఖ్యంగా తల్లులు గర్భిణీగా ఉన్న సమయంలోనే వైద్యుడి సలహా మేరకు వ్యాక్సినేషన్ చేయించుకొని, తగు జాగ్రత్తలు పాటిస్తే పుట్టబోయే బిడ్డకు ఎలాంటి ఇబ్బంది ఉండదండి. ప్రస్తుతం గర్భస్త శిశువులపై గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడి కేంద్రాల ద్వారా పంపిణీ చేసే కిట్ల ద్వారా, వ్యాక్సిన్స్ వల్ల గర్భిణీ స్త్రీలకు చాలా మేలు కలుగుతుందన్నది నా అభిప్రాయం.

**ప్ర: పిల్లలకు ఎలాంటి పౌష్టికాహారాన్ని అందించాలంటారు?**

**జ:** పసిపిల్లలకు తల్లిపాలను మించిన పౌష్టికాహారం ఏమీ లేదండి. పిల్లలకు సంవత్సరం లోపు శరీరానికి అవసరమైన పోషకాలు ఒక తల్లిపాల ద్వారానే అందుతాయి. అలాగే బిడ్డ పుట్టగానే వెంటనే పాలు పట్టించమని నేను సలహా ఇస్తుంటాను. ఇలా చెయ్యడం ద్వారా రోగనిరోధక శక్తి వృద్ధి చెందుతుంది. దాదాపు సంవత్సరం వరకు తల్లిపాలే బిడ్డకు శ్రేష్టం. ఆ తర్వాత రాగులు, గుడ్లు, మిగతా ఆర్గానిక్ ఫుడ్స్ అన్నింటిని నుజ్జునుజ్జుగా చేసి తినిపించవచ్చు. పిల్ల లకు ఆహార నియమాలంటు ఏమీ లేవు. వారి కిష్టమైన వాటిని తినిపించాలి.

**ప్ర: మీ సామాజిక సేవా కార్యక్రమాలు వివరిస్తారా?**

**జ:** ముఖ్యంగా మా స్వగ్రామం పోతుగల్ వెళ్ళినప్పుడల్లా పిల్లలకు వైద్య పరీక్షలు చేయడం. ఉచితంగా మందులివ్వడం లాంటివి చేస్తున్నాను. కామారెడ్డిలెని ఒకక వసతి గృహ విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా పాఠపుస్తకాలు ఇవ్వడం, వారికి వైద్య పరీక్షలు చేయడం. ముఖ్యంగా చారిటీ కార్యక్రమాలలో ఎక్కువ సమయం కేటాయించడం జరుగుతుంది. నేటి బాలలే రేపటి పౌరులు.. అందుకని వారి ఆరోగ్య సంరక్షణ అందరి బాధ్యతని నేను నమ్ముతాను. సేవాభావంతో పసి పిల్లలకు ఆరోగానికి సంబంధించిన సేవలందించడం ద్వారా ఆత్మానందాన్ని పొందుతున్నాను.




**ప్ర: మీ సంతానం విషయం చెప్పండి. వారేమి చేస్తున్నారు?**

**జ:** నాకు ఇద్దరు సంతానం. పెద్దబాబు డా॥ జూపల్లి చైతన్య దంత వైద్యనిపుణులు.ప్రస్తుతం అమెరికాలో ఉంటున్నారు. రెండవ కుమారుడు శశాంక్ అమెరికాలో ఎం.ఎస్. ఐ.టి పూర్తి చేసి సాఫ్ట్‌వేర్ రంగంలో స్థిరపడ్డాడు.

థ్యాంక్యూ డాక్టర్...

## సామాజిక సేవలో తరిస్తున్న...

# యువ పారిశ్రామికవేత్త - వెరబెల్లి రఘునాథ్



**స్థిరమైన గమ్యం, ఖచ్చితమైన మార్గం, రాజీలేని ప్రయత్నం.. అప్పుడే విజయం నీదవుతుందన్నారు స్వామి వివేకానంద. నేటి యువతకు ఆదర్శం శ్రీ వెరబెల్లి రఘునాథ్. వీరికి స్థిరమైన గమ్యం ఉంది. ఖచ్చితమైన మార్గాన్ని ఎంచుకొన్నారు. రాజీలేని ప్రయత్నం చేశారు. అందుకే విజేతగా నిలిచారు. తాను బ్రతకడమే కాదు. పదిమందిని బ్రతికించాలన్నది శ్రీ రఘునాథ్ సిద్ధాంతం... సంపద ఒకచోట కేంద్రీకృతమయ్యే కంటే సంపద పెంచు - సంపద పంచు అనేది శ్రీ వెరబెల్లి రఘునాథ్ సామాజిక దృక్పథం. సేవాభావమే ఊపిరిగా, పరోపకారమే పరమార్థంగా సాగుతున్న శ్రీ వెరబెల్లి రఘునాథ్ జీవన ప్రస్థానం లోపలి కోణం మీకోసం ...**

మంచిర్యాలలో పుట్టి పెరిగి కార్మెల్ పాఠశాలలో విద్యనభ్యసించి, ఢిల్లీలో ఇంజనీరింగ్ పూర్తి చేసి, అమెరికా నుండి ఎంబిఏ డిగ్రీ పొంది, ఆర్ఎస్ఎస్ లో స్వయం సేవక్‌గా కొనసాగుతూ యూత్ ఫర్ సేవ - మంచిర్యాల స్థాపించి అనేక సామాజిక, సాంఘిక కార్యక్రమాలు చేసిన యువ పారిశ్రామిక వేత్త శ్రీ వెరబెల్లి రఘునాథ్.

దృఢ సంకల్పంతో.. ఆర్థిక స్వావలంబనతో... సమస్యలను ఎదుర్కొనే అద్భుతమైన సామర్థ్యం, అవగాహన, ఆలోచన ఉన్న యువనాయకుడు శ్రీ రఘునాథ్. మార్పు కొరకు అభివృద్ధే తన లక్ష్యంగా తెలంగాణలో వేల మంది యువకులకు ఉపాధి సౌకర్యాలు కల్పిస్తున్నారు. సమాజంలోని నిరుపేదలలో సామాజిక, ఆర్థిక మార్పు కొరకు ఎన్నో రకాల సేవా కార్యక్రమాలను చేస్తూ, ఇతరులకు మార్గదర్శిగా కృషి చేస్తున్నారు.

తన స్వంత ఊరైన మంచిర్యాలను స్మార్ట్‌సిటీగానే కాక ఈ ప్రాంతంలో లభించే గొప్ప ముడి పదార్థాల ప్రయోజనాన్ని ఉపయోగించుకొని మంచిర్యాలను తెలంగాణలోనే నెంబర్ వన్ ఇండస్ట్రియల్ హబ్‌గా మార్చాలన్నది శ్రీ రఘునాథ్ ఆశయం. ఇందుకు స్థానికంగా పరిశ్రమలు, రోడ్లు మౌళిక సదుపాయాలు, ఉపాధి కల్పన, నైపుణ్యాల వెలికితీతకు అనుగుణంగా అనేక ప్రణాళికలను రూపొందించుకొని మన ముందుకు వస్తున్నారు. క్షేత్రస్థాయిలో అవగాహన, వివిధ రంగాలలో ఉన్న అనుభవం.. ముఖ్యంగా పారిశ్రామిక విధాన రూపకల్పన, నమ్మిన దాన్ని సాధించాలనే పట్టుదల ఉన్న నాయకుడు శ్రీ రఘునాథ్. మంచిర్యాల యొక్క ఉజ్జ్వలమైన భవిష్యత్తు కొరకు ఈ యువ నాయకుడే సరైన అభ్యర్థి.

ప్రముఖ ఐటీ కంపెనీ జిజికె టెక్నాలజీస్ స్థాపించి 2 వేల మంది యువకులకు ఉద్యోగ అవకాశం కల్పిస్తున్నారు. భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న 50 కంపెనీలలో ఒకటిగా జిజికె టెక్నాలజీస్ అవార్డు పొందినది. ప్రపంచంలోని చాలా దేశాలను సందర్శించి, పని చేసిన అనుభవంతో ప్రతిష్టాత్మకమైన ఐటీ పాలక మండలిలో సభ్యుడిగా పని చేస్తున్నారు వీరు. తెలంగాణలో ఎక్సెలెన్షియా విద్యాసంస్థలు స్థాపించి 1500 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారు. మంచిర్యాల టైగర్స్ జట్టుకు యజమానిగా తెలంగాణ ప్రీమియర్ కబడ్డీ లీగ్‌లో పాల్గొనేందుకు మంచిర్యాల స్థానిక క్రీడాకారులతో కబడ్డీ మరియు క్రీడలలో





ప్రోత్సాహాన్నిస్తున్న క్రీడా పక్షపాతి.

యూత్ ఫర్ సేవా సంస్థద్వారా ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన విద్యా సామాగ్రి సమకూర్చడం, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం కోసం నిపుణులతో ప్రత్యేక తరగతులు, పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అవార్డులు ఇస్తూ పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి పాటుపడుతున్న గొప్ప మనసున్న మహారాజు శ్రీ రఘునాథ్. చిగురు కార్యక్రమంతో ప్రతిఏటా ప్రభుత్వ పాఠశాలలోని వేలమంది విద్యార్థుల మధ్య పోటీలు నిర్వహించి వారిలో పాఠశాల స్థాయి నుంచే పోటీ సామర్థ్యాన్ని పెంపొదిస్తున్నారు.

సేవాభారతి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మన రాష్ట్రంలో అనాథాశ్రమాలు, పాఠశాలలు, వృత్తి విద్యా-శిక్షణ, ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు నడపడం మొదలగు 500లకు పైగా కార్యక్రమాలను విజయవంతంగా నడపడంలో ప్రధాన భూమిక వహిస్తూ సేవాదృక్పథం కలిగిన ఉత్తమ సేవకుడు. ఆరోగ్యమే మహాభాగ్యం లక్ష్యంతో ప్రతిఏటా మంచిర్యాల 5కే రన్ నిర్వహిస్తూ ప్రజానికానికి ఆరోగ్య సూత్రాలను తెలుపుతూ ఆరోగ్యవంతమైన యువత కోసం పరితపిస్తున్నారు శ్రీ రఘునాథ్. రన్ ఫర్ ఏ గర్ల్ ఛైల్డ్ ద్వారా 100కు పైగా కార్పోరేట్ సంస్థల నుండి 10 వేలకు పైగా ప్రతి నిధులతో బాలికా సంరక్షణ కోసం వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు.

టెక్ ఫర్ సేవా కార్యక్రమంతో గ్రామీణ ప్రాంతాలలోని సమస్యలకు శాస్త్రీయ దృక్పథంతో పరిష్కారం కోసం ఎన్‌జిఓలు మరియు వివిధ కార్పోరేట్ సంస్థల నుండి 3 వేల మందితో సమావేశాన్ని నిర్వహించి పల్లె ప్రజలలో శాస్త్రీయ దృక్పథాన్ని నింపి మూఢ నమ్మకాలను అంతం చేయడానికి కృషి చేస్తున్న పల్లె పక్షపాతి శ్రీ వెరబెల్లి.


స్వచ్ఛ్ భారత్ స్ఫూర్తితో మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రులను మరియు బస్‌స్టాండ్‌లను శుభ్రపరిచే కార్యక్ర మాలు నిర్వహిస్తున్నారు. ●






## కార్డియాలాజి విభాగంలో విశిష్ట సేవలకు గాను ...

# రమణ దన్నపునేనికి లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు



జగిత్యాల జిల్లాకు చెందిన రమణ దన్నపునేనికి యునైటెడ్ కింగ్‌డమ్ లండన్‌లో విశిష్ట పురస్కారం లభించింది. కార్డియోలాజీ విభాగంలో పసికందుల గుండె ఆపరేషన్లు విజయవంతంగా చేయడంలో ఆయన చూపిన చొరవ, గొప్ప మానవతావాదానికి నిదర్శనంగా శ్రీ రమణ దన్నపునేనికి లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును లండన్‌కు చెందిన ఇద్దరు పార్లమెంట్ సభ్యులు శ్రీమతి సీమా మల్హోత్రా, శ్రీ వీరేంద్ర శర్మలు, ప్రముఖ టాలివుడ్ నటుడు శ్రీ అలి, ప్రముఖ సంగీత విద్వాంసుడు శ్రీ మాధవపెద్ది సురేష్‌ల సమక్షంలో ఏప్రిల్ 9, 2019 ఉగాది పర్వదిన సందర్భంగా ప్రధానం చేశారు. మానవత్వం పరిమళించే మంచి మనిషిని మనసారా అభినందిద్దాం...

శ్రీ దన్నపునేని వెంకటేశ్వర్ రావు, శ్రీమతి అరుణాదేవి దంపతులకు జన్మించిన శ్రీ దన్నపునేని రమణ బాల్యం, విద్యాభ్యాసం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని వెల్గటూరు మండలం సంకెపల్లి గ్రామం, జగిత్యాల పట్టణంలో గడిచింది. ఆ తర్వాత ఉన్నత విద్యకోసం గుంటూరు, కాకినాడ పట్టణాలకు వెళ్ళారు. తదనంతరం కార్డియోథోరాసిక్ సర్జికల్ శిక్షణ నిమిత్తం లండన్ వెళ్ళారు. ప్రస్తుతం వీరు లివర్‌పూల్ యూకెలో తన సహధర్మచారిణి డాక్టర్ శిరీష దన్నపునేని పిల్లలు హృదిత, మాన్‌హితలతో కలిసి స్థిర నివాసం ఏర్పర్చుకొన్నారు.

### యూకెలో రమణ దన్నపునేని సేవలు

యూరఫ్‌లోని అతి పెద్ద పిల్లల వైద్యశాల ఆల్డర్ హే పిల్లల ఆసుపత్రిలో కార్డియాక్ సర్జన్ కన్సలెంట్‌గా పని చేస్తున్నారు. దీనిలోనే కాకుండా లివర్‌పూల్ హార్ట్, చెస్ట్ ఆసుపత్రిలో తన సేవలందిస్తున్నారు. కొత్తగా జన్మించిన శిశువులలో గుండె సంబంధిత కార్డియాక్ బైవెంట్రిక్యులర్, చెస్ట్‌వాల్వ్ పునర్నిర్మాణ సర్జరీలలో వీరు సిద్ధహస్తులు. వీరు పని చేస్తున్న ఆసుపత్రిలో కొత్త తరహా ఆపరేషన్ విధానాలను పరిచయం చేశారు.

శ్రీ రమణ దన్నపునేనికి సంబంధించిన వార్తలను ప్రతిష్ఠాత్మక ప్రచార సాధనాలు బిబిసి టివి ప్రోగ్రాంలో 2019 జనవరి 31న హాస్పిటల్ ఎపిసోడ్ శీర్షిక ప్రసారం చేసింది. బ్రిటన్ అలైవ్ 2014 లో ఎన్‌హెచ్ఎస్, సిబిబిసిఎస్ లాంటి వాటిలో కూడా ప్రసారం అయ్యాయి. ఇక డాక్టర్ రమణ దన్నపునేని రాసిన వ్యాసాలు జాతీయ, ప్రాంతీయ వార్తా పత్రికలలో కూడా ప్రచురితమయ్యాయి. డైలీ టెలిగ్రాఫ్, డైలీ మిర్రర్, డైలీ మెయిల్ లాంటి ప్రముఖ పత్రికలలో వీరి ఆర్టికల్స్ ప్రచురితం కావడం వారి సమర్థతకు గీటురాయిగా చెప్పవచ్చు.

లిటిల్ హార్ట్స్‌కు స్వస్థత చేకూర్చే లక్ష్యంగా ముందడుగు వేస్తున్న డా॥ రమణ చారిటీ సంస్థల ద్వారా తన కార్యక్రమాలను భారతదేశంలోనే కాకుండా విశ్వవ్యాప్తం చేయాలనే ఆలోచనలో ఉన్నారు. ఇండియాలో నిర్వహించిన 21 వైద్య శిబిరాలలో 225 హార్ట్ సర్జరీలను ఉచితంగా చేసి తన మానవతావాదాన్ని నిరూపించుకొన్నారు. భారతదేశంలోని కాశ్మీర్ నుండి పాండిచ్చేరి వరకు, బెంగాల్ నుండి మహారాష్ట్ర వరకు వీరు పర్యటించి లిటిల్‌హార్ట్స్‌కు స్వస్థత చేకూర్చారు. మూడు ఖండాలలోని 11 దేశాలలో 17 వందల



ఉచిత ఆపరేషన్లు చేసిన ఘనతను దక్కించుకొన్నారు. ఈ ఆపరేషన్లు చారిటి ద్వారా చేయడం విశేషం.

**పురిటిగడ్డపై మమకారం:**

తనకు జన్మనిచ్చిన ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 2017లో ప్రతిమ వైద్య కళాశాలలో,ప్రతిమ ఫౌండేషన్‌వారి సహకారంతో 5 వైద్య శిబిరాలు నిర్వహించి దాదాపు 75 ఉచిత ఆపరేషన్లు చేశారు. ప్రతి ఏడాదిలో రెండుసార్లు కరీంనగర్ జిల్లాను సందర్శించే డా॥ రమణ దన్నపునేని ధ్యేయం ఒక్కటే లిటిల్‌హార్ట్స్‌కి స్వస్థత చేకూర్చడం. విజయవాడ కేంద్రంగా చిల్డ్రన్ హార్ట్స్ సెంటర్‌ను నెలకొల్పి 2015లో 4 వైద్య శిబిరాలను నిర్వహించారు.

వెలమ ఆణిముత్యం, వెలమ జాతి గర్వించదగిన తెలంగాణ ముద్దుబిడ్డ, మానవత్వం పరిమళించే మంచి మనిషి డా॥ రమణ దన్నపునేని సేవానిరతిని అఖిల భారత వెలమ సంఘ కార్యవర్గం, వెలమ వైజయంతి అభినందిస్తుంది. •

### నిజామాబాద్ జిల్లా వెలమ సంఘం ఆధ్వర్యంలో ...

# వేసవి దాహం తీర్చడానికై చలివేంద్రం ప్రారంభం





నిజామాబాద్ జిల్లా వెలమ సంఘం ఆధ్వర్యంలో కోర్ట్ ఆవరణంలో వరుసగా 9వ సారి చలివేంద్రమును జిల్లా జడ్జ్ శ్రీమతి కె. సుజనచే ప్రారంభించటం జరిగింది.'సర్వదానాలలో ఉదక దానం పరమోత్కృష్టమైనద'ని అంటారు. ప్రతి యేడు వేసవిలో దాహార్తులైన ప్రజల దాహాన్ని తీర్చడానికై ఇక్కడ నిజామాబాద్ వెలమ సంఘం వారు చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్నారు. ఎప్పుడూ రద్దీగా ఉండే ఈ కోర్టు ప్రాంతంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం వల్ల ఎందరికో ఉపయోగం చేకూరుతుంది. కార్యార్థులై వచ్చినవారికి చల్లని నీరందించి వారి దాహం తీర్చి సేదతీరేలా చేస్తున్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వెలమ సంఘం అధ్యక్షులు శ్రీ దాదాన్నగారి విఠల్ రావు, మాజీ జిల్లా వెలమ సంఘం అధ్యక్షులు శ్రీ ఆర్. రాంకిషన్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ బి. రాజేశ్వర్ రావు, ఉపాధ్యక్షులు శ్రీ ఏ. విఠల్‌రావు, శ్రీమతి కె. కవిత, కోశాధికారి శ్రీ జి. జలపతి రావు, ఐవా కార్యవర్గ సభ్యులు శ్రీ పి. జలపతి రావు, సంయుక్త కార్యదర్శి శ్రీమతి బి. సుధ, నిజామాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మెన్ శ్రీ సి. ప్రభాకర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ శ్రీమతి జ్యోతి రాజేష్, కోర్ట్ పిపి శ్రీ మధుసూదన్ రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఏ. రమేష్, కార్యదర్శి శ్రీ శ్రీధర్, అడ్వకేట్ జిపి శ్రీ కిరణ్, శ్రీమతి సుమ మరియు గౌరవ కార్యవర్గ సభ్యులు, సంఘ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం జయప్రదం చెయ్యడం జరిగింది. •



# పిల్లలపై చదువుల భారాన్ని తగ్గించడం ఎలా?

– డా॥ దేశినేని వెంకటేశ్వర్ రావు




**పిల్లలపై చదువుల భారాన్ని తగ్గించడం ఎలా?**

**రచయిత:** డా॥ దేశినేని వెంకటేశ్వర్ రావు

**పబ్లికేషన్ :** ఎమెస్కో

**వెల :** 50/-



మార్చి 20న ప్రపంచ ఆనంద దినోత్సవాన్ని పురస్కరించుకొని డా॥ రావూస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమాజిగూడలోని ప్రెస్‌క్లబ్‌లో డా॥ దేశినేని వెంకటేశ్వర్ రావు రచించిన "పిల్లలపై చదువుల భారాన్ని తగ్గించటం ఎలా" అనే పుస్తకాన్ని లోకసత్తా జాతీయ అధ్యక్షులు డా॥ జయప్రకాశ్ నారాయణ తెలంగాణ రికగ్నైసేడ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (ట్రస్మా) రాష్ట్ర అధ్యక్షులు శ్రీ శ్రీనివాస రెడ్డి, సైకాలజిస్ట్ డాక్టర్ సి. వీరేందర్, ఎం.వి ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ శ్రీ వెంకటరెడ్డిలతో కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా "ఆనందదాయకమైన చదువు-పిల్లల్లోని అంతర్గత సామర్థ్యాలను వెలికి తీయటంలో దాని పాత్ర" అనే అంశంపై ప్యానల్ డిస్కషన్ జరిగింది. ఆనందం అనేది మనిషి అంతిమ లక్ష్యమని, ఆనందంగా ఉండే మనుషులు తమ పనిలో ఉత్పాదకతను కూడా ఎక్కువగా పొందుతారని అందుచే పిల్లలకు ఆనందదాయకమైన చదువును అందించే పద్ధతులకు విద్యాసంస్థలు పెద్దపీట వేయాలని సూచించారు. తరగతి గదిలో స్నేహపూర్వకమైన వాతావరణం ఉండటం, పిల్లలను ప్రేమ, ఆప్యాయతతో చూడటం, పిల్లలు చేసే తప్పులను సున్నితంగా సరిచేయడం, పిల్లల శక్తి సామర్థ్యాలను బట్టి లక్ష్యాలు నిర్దేశించటం వల్ల పిల్లలు చదువులో బాగా రాణించటమే గాక ఆనందదాయకమైన జీవితాన్ని గడపగలరు. పిల్లలపై చదువుల పేరుతో పడుతున్న భారాన్ని లేదా ఒత్తిడిని తగ్గించి, ఆనందదాయకమైన చదువును అందించటంలో పాఠశాల వాతావరణం మొదలు బోధన పద్ధతుల వరకు అనేక అంశాలు ప్రభావితం చేస్తాయని, వాటన్నింటి పై సమాజంలో సరైన అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని కార్యక్రమంలో వక్తలు అభిప్రాయపడ్డారు.

పిల్లలపై చదువుల పేరుతో పడుతున్న భారాన్ని లేదా ఒత్తిడిని తగ్గించి, ఆనందదాయకమైన చదువును అందించే పద్ధతులపై పరిశోధనలు చేసి వాటి ఆధారంగా డాక్టర్ రావూస్ ఫౌండేషన్ పాఠశాలలు, కళాశాలలకు వెళ్లి శిక్షణా కార్యక్రమాలను నిర్వహించటాన్ని డా॥ జయప్రకాశ్ నారాయణ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా సైకాలజిస్ట్ ఆన్ వీల్స్ అనే పోస్టర్‌ను ఆవిష్కరించారు. డా॥ రావూస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ హ్యాపీ లెర్నింగ్‌లో భాగంగా సైకాలజిస్ట్ ఆన్ వీల్స్ పేరుతో పాఠశాలల్లో శిక్షణ ఇస్తామని డాక్టర్ రావూస్ ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ దేశినేని వెంకటేశ్వర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని 2019-20 విద్యా సంవత్సరంలో 100 పాఠశాలల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు.

డా॥ దేశినేని వెంకటేశ్వర్ రావు 'స్మార్ట్ మైండ్స్' పేరుతో హైదరాబాద్‌లో కౌన్సిలింగ్ మరియు ట్రైనింగ్ సెంటర్‌ను నిర్వహిస్తున్నారు. పర్సనాలిటీ డెవలప్‌మెంట్, స్టడీ స్కిల్స్, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, ఆత్మ విశ్వాసం పెంచుకోవటం, టైం మేనేజ్‌మెంట్, స్ట్రెస్ మేనేజ్‌మెంట్ ఇంటర్వ్యూ స్కిల్స్‌తోపాటు అన్ని రకాల సైకలాజికల్ సమస్యల పరిష్కారం కోసం 9912380754 ఫోన్‌నెంబర్‌పై సంప్రదించవచ్చు.

ఎంసెట్, ఐఐటి, నీట్, సివిల్స్, గ్రూప్స్, బ్యాంకింగ్, రైల్వే తదితర పోటీ పరీక్షలకు ప్రిపేరయ్యే వెలమకమ్యూనిటీ విద్యార్థులకు 'ఉచిత కన్సల్టేషన్' అందిస్తున్నారు. •

## కరీంనగర్ జిల్లా పద్మనాయక వెలమ సంఘం ఆధ్వర్యంలో...

# నిర్వహించిన కార్యక్రమాలు



### ఉగాది పంచాంగ శ్రవణం...

పద్మనాయక వెలమ సంఘం కరీంనగర్ వారి ఆధ్వర్యంలో స్వస్తి శ్రీ వికారి నామ సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణము మరియు రాశి ఫలితాలను శ్రీ శ్రీనివాసచార్యులు వెలమ బంధువులందరికీ వినిపించి వారి వారి జాతక ఫలితాల గురించి వివరించారు.

ఈ ఉగాది పర్వదినాన వెలమ బంధుమిత్రులందరికీ ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని కరీంనగర్ పద్మనాయక వెలమ సంఘం అధ్యక్షులు శ్రీ జువ్వాడి రంగారావు ఆకాంక్షించారు. కరీంనగర్ వెలమ సంఘం నిర్వహించే ప్రతి కార్యక్రమానికి పెద్ద ఎత్తున వెలమ బంధువులు పాల్గొనడం ఎంతో ఆనందదాయకమన్నారు. ఈ స్ఫూర్తిని ఇలాగే కొనసాగించాలన్నారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ బల్మూరి ప్రసాద్ రావు తమ మనోగతాన్ని వెలిబుచ్చుతూ తెలుగువారి నూతన సంవత్సరంగా చెప్పుకునే ఈ యుగాది మనందరి జీవితాలలో కొత్త వెలుగులు, భవిష్యత్తులో నూతన ఒరవడి కల్పించాలన్నారు. కరీంనగర్ పద్మనాయక వెలమ సంఘం ఆధ్వర్యంలో చేపట్టే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు వెలమ బంధువులంతా తోడ్పాటునందించాలని పిలుపునిచ్చారు.

ఇందులో అధ్యక్షులు శ్రీ జువ్వాడి రంగారావు, ప్రధాన కార్యదర్శి శ్రీ బల్మూరి ప్రసాద్ రావు, సంయుక్త కార్యదర్శి శ్రీ గండ్ర కమలాకర్ రావు, కోశాధికారి శ్రీ బుద్దినేని గోపాల్‌రావు మరియు కార్యవర్గ సభ్యులు, వెలమ బంధువులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విచ్చేసిన ఆహుతులందరికీ సాంప్రదాయబద్ధమైన షడ్రుచులతో తయారు చేసిన ఉగాది పచ్చడి మరియు భక్ష్యాలు ప్రసాదముగా అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో గౌరవనీయులు కరీంనగర్ ఎంపి శ్రీ బోయినిపల్లి వినోద్ కుమార్ అఖిల భారత వెలమ సంఘం మాజీ అధ్యక్షులు శ్రీ చల్మెడ లక్ష్మీనర్సింహా రావు, పద్మనాయక వెలమ సంఘం మాజీ అధ్యక్షులు శ్రీ రేగులపాటి పాపారావు, శ్రీ కాసుగంటి లక్ష్మణ్‌కుమార్, ఇంటలిజెన్స్ ఎస్‌పి శ్రీ జె. రామారావు, మాజీ ప్రధాన కార్యదర్శులు శ్రీ జువ్వాడి వేణుగోపాల్ రావు, శ్రీ బోయినిపల్లి ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీరామ నవమి ఉత్సవాలు...

పద్మనాయక వృద్ధాశ్రమము ఇరుకుల్ల దాసాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతా రామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు శ్రీ జువ్వాడి రంగారావు దంపతులు, శ్రీ గండ్ర కమలాకర్ రావు దంపతులు కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీ బల్మూరి ప్రసాద్ రావు మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. •




ఉడుతల
మరియు
ఎర్రబెల్లి వారి
కళ్యాణ మహోత్సవం
చి॥ల॥సౌ॥ శ్రియ
వివాహం
చి॥ అభినవ్ తో...
తేది 28 - 4 - 2019, ఆదివారము
రాత్రి గం॥ 08 : 35 ని॥లకు











# తృణధాన్యాలు (మిల్లెట్స్) ...
# ఆరోగ్య ప్రదాయినీలు..!



*పండ్లు, కాయగూరలు, గింజలు, పప్పులు, కందమూలాలు, సుగంధ ద్రవ్యాలు మానవుడికి ప్రకృతి ప్రసాదించిన అపురూపమైన వరము. అన్నంతో కూడిన ప్రకృతిసిద్ధమైన పండ్లు, కూరగాయలు ఇతర తృనధాన్యాలను ఆహారంగా తీసుకొని జీవించినట్లయితే శరీరానికి కావల్సిన అన్ని రకాల పోషకాలు లభిస్తాయి. ఇదే అసలు ఉత్తమమైన జీవన విధానమని ప్రకృతి వైద్యుల నమ్మకం... ఆహారం జీవం ఉన్న ప్రతి జీవికి అత్యవసరమైనది. పిండి పదార్థాలు, మాంసకృత్తులు, కొవ్వు పదార్థాలు, ఖనిజ లవణాలు, పీచు పదార్థాలు, రోగనిరోధక శక్తికి కావలసిన విటమిన్లు మరియు శరీర పోషణకు, రక్షణకు కావలసిన పదార్థాలను ఆహారంగా పేర్కొనవచ్చు.*



Dr. Janaki Srinath Puskuri
Asst. Professor
Prof. Jayasankar Agricultural University
Ph: 040 - 66637910 / 66637920

సజ్జలు, రాగులు, కొర్రలు, సామలు, వరిగలు, ఒడలు, అరికెలు... ఇవన్నీ చిరు/తృణధాన్యాలే. పోషకాలను బట్టి ముతక ధాన్యాల్లోని రకాలైన జొన్నల్ని కూడా ఈ జాబితాలో చేరుస్తుంటారు. మనిషి తొలినాళ్లలో సాగుచేసిన పంటల్లో ఇవే ఎక్కువ. కానీ అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలన్నీ వీటిని వదిలి రుచికోసం బియ్యం, గోధుమల్నే ఎక్కువగా ఆశ్రయిస్తున్నాయి.

దాంతో గత కొన్నేళ్లుగా మన ఆహారంలో ప్రధానపాత్ర పోషిస్తున్న బియ్యం మీద అనేక పరిశోధనలు చేస్తున్నారు నిపుణులు. బాగా పాలీష్‌చేసిన బియ్యం తినడం వల్ల బరువు పెరగడం, మధుమేహం బారినపడటం పెరిగింది. ఆధునిక జీవనశైలి కూడా మరో కారణం. ఈ పరిస్థితుల్లో చిరుధాన్యాలను రోజూవారి ఆహారంలో చేర్చాల్సిన అవసరం ఉందనీ,ఇవి ఆరోగ్యానికి ఎంతో మంచివనీ వాళ్లు నొక్కి చెబుతున్నారు.


పీచు ఎక్కువగా ఉండటంతో వీటి పిండితో రుచికరమైన వంటలు చేయలేం. అందుకే చిరుధాన్యాల వాడకం బాగా తగ్గింది. ఇప్పుడు పొట్టు తీసి, పీచును తగ్గించి మృదువైన పిండిని తయారుచేసే యంత్రాలు చాలానే వచ్చాయి. వీటి ద్వారా పిండి, రవ్వ పట్టిస్తే అన్ని రకాల పిండి వంటలు చేసుకోవచ్చు.

## ఎందుకు తినాలి?

బియ్యం, జొన్నల్లో మాదిరి పిండి పదార్థాలూ, గోధుమల్లోని ప్రోటీన్లూ వాటిల్లో లేనివిధంగా కొద్దిపాళ్లలో కొవ్వులూ చిరుధాన్యాల్లో ఉంటాయి. అందుకే ఇవి సమతులాహారంగా ఉపయోగపడుతాయి. సజ్జలు, సామలతో పోలిస్తే రాగుల్లో కొవ్వుల శాతం చాలా తక్కువ. చిరుధాన్యాలన్నింటిలోనూ బి-విటమిన్ శాతం ఎక్కువ. ఐరన్, కాల్షియం, మాంగనీస్, ఫాస్పరస్, పొటాషియం, మెగ్నీషియం, జింక్ ఖనిజాలన్నీ సమృద్ధిగా ఉంటాయి. మరే ధాన్యంలోనూ లేనివిధంగా 100 గ్రా. రాగుల నుంచి 344 మి.గ్రా. కాల్షియం లభిస్తుంది. కాల్షియం ఎక్కువగా ఉండటం వల్ల దంతాలూ, ఎముకల పరిపుష్టికి ఇవి దోహదపడతాయి. వీటిల్లో అధికంగా ఉండే మెగ్నీషియం వల్ల డయాబెటిస్ వచ్చే ప్రమాదం తక్కువ. ముఖ్యంగా కొర్రల వల్ల మధుమేహం తగ్గుతుందని వేంకటేశ్వర విశ్వవిద్యాలయ పరిశోధ



కులు చెబుతున్నారు. పీచు ఎక్కువగా ఉండటం వల్ల చిరుధాన్యాల్లోని పిండిపదార్థాలు మెల్లగా జీర్ణమవుతాయి. గ్లూకోజ్ రక్తంలోకి నెమ్మదిగా విడుదలవుతుంటుంది. అందుకే మధుమేహ రోగులకి ఇవి ఎంతో మంచివి. ఈ పీచు వల్ల కాస్త తినగానే పొట్ట నిండిపోయినట్లుగా అనిపిస్తుంది. దాంతో అతిగా తినే ప్రమాదమూ తప్పుతుందన్నది నిపుణుల ఉవాచ. అన్నింటికన్నా ముఖ్యంగా చిరుధాన్యాలలో ఫైటేట్స్, టానిన్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్‌నీ, మధుమేహాన్ని తగ్గిస్తాయి. చత్తీస్‌గఢ్‌లో ఎక్కువగా పండించే అరికెల్లోనూ, రాగుల్లోనూ ఈ రకమైన ఫినాలిక్స్ అత్యధికంగా ఉన్నాయని తేలింది. అరికెల్ని ఆయుర్వేద వైద్యంలోనూ వాడుతుంటారు. ఎలాంటి ఆమ్లగుణంలేని చిరుధాన్యాలు ఎసిడిటీతో బాధపడేవారికి ఎంతో మేలు చేస్తుంది. అధిక రక్తపోటూ, కొలెస్ట్రాల్‌తో బాధపడేవాళ్లూ చిరుధాన్యాన్ని తమ ఆహారంలో భాగంగా చేసుకోవడం ఎంతో మంచిది. వీటిల్లో అలర్జీ కలిగించే గుణం ఉండదు. అందుకే చిరుధాన్యాల మొలకల్ని పిండి పట్టించి, వండిన ముద్దను పిల్లలకీ, పాలిచ్చే తల్లులకీ, ముసలివాళ్లకీ కూడా పెడుతుంటారు.




థైరాయిడ్ వ్యాధితో బాధపడేవాళ్లు మాత్రం చిరుధాన్యాలను మితంగా తీసుకోవడం మంచిది. వీటిల్లో అయోడిన్ వ్యతిరేకించే గుణం ఎక్కువ.

## ఎలా తీసుకోవాలి..?

చిరుధాన్యాల్ని ఒకేసారి కాకుండా నెమ్మదిగా జీవన విధానంలో చేర్చుకోవాలి. రోజూవారి తీసుకునే ఆహారంలో యాభై, అరవై శాతం వరకూ చిరుధాన్యాలతో చేసిన పదార్థాలుండేలా చూసుకోవాలి. కొందరికి వాటి రుచి నచ్చదు. కొన్నిసార్లు అరుగదు. అలాంటప్పుడు చిరుధాన్యాన్ని ఆహారంలో భాగంగా చేసుకునే విధానాన్ని ఓసారి గమనించుకోవాలి. సాధారణ పద్ధతిలోనే వాటిని చేసుకోవాలి. అంటే జొన్నరొట్టె, రాగి సంకటి, సజ్జల కిచిడీ రూపంలో తీసుకోవాలి.

మెనోపాజ్ దాటి అధిక కొలెస్ట్రాల్, అధిక రక్తపోటు లేదా గుండెజబ్బులొచ్చే ఆస్కారం ఉన్న మహిళలు వారంలో కనీసం ఆరుసార్లు చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల ఆ సమస్యలన్నీ అదుపులో ఉంటాయి. •

# దరఖాస్తులకు ఆహ్వానం...

గ్రూప్1, గ్రూప్2, సివిల్స్‌కు సిద్ధమయ్యే వారికి 'ఐవా' సాదర స్వాగతం పలుకుతుంది. ప్రతిభ కలిగిన వెలమ సామాజిక వర్గానికి చెందిన ఐదుగురు అభ్యర్థులను ఎంపిక చేసి వారికి అత్యున్నత ప్రమాణాలతో కూడిన శిక్షణ ఇప్పించేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నాము. అలాగే వెలమ సామాజిక వర్గానికి చెందిన నిరుపేద మహిళలు చిరు వ్యాపారం చేసుకోవడానికి అప్పురూపంగా 2 లక్షలను ఐదుగురు మహిళలకు ఇవ్వడానికి ఐవా కార్యవర్గం నిర్ణయించిన నేపథ్యంలో అర్హులైన నిరుపేద మహిళల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నాము. మీ దరఖాస్తులు స్వయంగా గానీ లేదా పోస్ట్ ద్వారా గాని ఐవా కార్యాలయానికి సమర్పించాలి.

**అఖిల భారత వెలమ సంఘం**

*3-6-432, హిమాయత్‌నగర్, హైదరాబాద్ 500 029, ఫోన్ : 27637694*

– పూస్కూరు శ్రీకాంత్ రావు
ప్రధాన కార్యదర్శి, ఐవా

## వెలమ సంక్షేమ మండలి జగిత్యాల జిల్లా వారి ఆధ్వర్యంలో...

# నిర్వహించిన కార్యక్రమాలు



### అంతర్జాతీయ మహిళా దినోత్సవం ...

అన్ని రంగాల్లో మహిళలు ముందుం డాలని ఎస్పీ సింధుశర్మ అన్నారు. జగిత్యాల వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో పద్మనాయక కళ్యాణ మండపం జగిత్యాల్‌లో తేది మార్చి 8, 2019 రోజున జరిగిన మహిళా దినోత్సవంలో ఆమె పాల్గొన్నారు. తమకు ఏఏ రంగాలలో ప్రావీణ్యమున్నదో ఆ రంగాల్లో కష్టపడి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఎస్పీ సూచించారు.

ఈ సందర్భంగా ఎస్పీతో పాటు నూతనంగా ఎన్నికైన మహిళా సర్పంచులు శ్రీమతి కొండపెల్లి భాగ్యలక్ష్మి - భాస్కర్ రావు (అలూరు), శ్రీమతి నీలగిరి మాధవి - గంగారావు (రాంసాగర్), శ్రీమతి కొండపల్లి సువర్ణ - ప్రకాశ్ రావు (తీగల ధర్మారం), శ్రీమతి యాదగిరి అమ్మాయి - రాజేశ్వర్ రావు (గుమ్లాపూర్) లను సన్మానించారు.

ఈ కార్యక్రమానికి మహిళా కార్యవర్గ సభ్యులు శ్రీమతి కొండపల్కుల వినిత అధ్యక్షత వహించగా, శ్రీమతి మెన్నేని మంజూల సంధానకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి కోరుట్ల శాసన సభ్యులు శ్రీ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సతీమణి శ్రీమతి సరోజన, కొడిమ్యాల్ జెడ్పిటిసి సభ్యురాలు శ్రీమతి పునుగోటి ప్రశాంతి, ఎంపిపి శ్రీమతి మెన్నేని స్వర్ణలత, కౌన్సిలర్లు శ్రీమతి సరిత, శ్రీమతి శిల్ప తదితరులు పాల్గొన్నారు.

### ఉగాది పంచాంగ శ్రవణం ...

ఏప్రిల్ 6, 2019 శనివారం రోజున వెలమ సంక్షేమ మండలి జగిత్యాల ఆధ్వర్యంలో పద్మనాయక కళ్యాణ మండపం జగిత్యాల్‌లో సాయంత్రం 5 గం॥లకు తీకుళ్ళ విశుశర్మ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం జరిగింది. శ్రీ వికారి నామ సంవత్సరంలో జరిగే మార్పులు వివిధ రాశుల వారికి చక్కగా వివరించారు.

ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీ వొద్దినేని పురుషోత్తమ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ బోయినిపల్లి ఆనంద్ రావు, కోశాధికారి శ్రీ అయిల్నేని రవీందర్ రావు, ఉపాధ్యక్షులు శ్రీ చిట్నేని రవికుమార్, శ్రీ సాగి రామారావు, కార్యవర్గ సభ్యులు శ్రీ మెన్నేని శ్రీనివాస్ రావు, శ్రీ వక్రాల శ్రీనివాస్ రావు, శ్రీ అల్లాల హరిక్రిష్ణా రావు, శ్రీ మిట్టపెల్లి రాజేందర్ రావు, శ్రీ చిట్నేని రవికుమార్, శ్రీమతి కొండపల్కుల వినిత, శ్రీమతి మెన్నేని మంజుల, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు శ్రీ కతారి చంద్రశేఖర్ రావు, మాజీ అధ్యక్షులు శ్రీ ముప్పాల రాంచందర్ రావు, శ్రీ ఎన్నమనేని రాజేశ్వర్ రావు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు శ్రీ జోగినిపల్లి సత్యనారాయణ రావు, మాజీ ప్రధాన కార్యదర్శులు శ్రీ అయిల్నేని నరేందర్ రావు, శ్రీ యాచమనేని వెంకటేశ్వర్ రావు, సింగిల్ విండో అధ్యక్షులు శ్రీ సాగి సత్యంరావు, శ్రీ అయిల్నేని సురేందర్ రావు, శ్రీ యాచమనేని కాశీ రావు, శ్రీమతి ముప్పాల జలజ, శ్రీమతి సాగి సరళ, శ్రీమతి మెన్నేని నీలిమ తదితరులు పాల్గొన్నారు. •



## వెలమ వెల్ఫేర్ అసోసియేషన్ హైదరాబాద్ ఈస్ట్ ...

# నిర్వహించిన కార్యక్రమాలు




**ప్రాంతీయ సమావేశం ...**

వెలమ వెల్ఫేర్ అసోసియేషన్ హైదరాబాద్ ఈస్ట్ ఆధ్వర్యంలో రామాంతపూర్‌లో మార్చి 3న ఉదయం 11 గంటలకు హోటల్ గ్రాండ్‌లో ప్రాంతీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వెలమ వెల్ఫేర్ అసోసియేషన్ హైదరాబాద్ ఈస్ట్ అధ్యక్షులు శ్రీ జకిలేటి గోపాల్ రావు అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి అబ్కారి శాఖ సూపరింటెండెంట్ శ్రీ కనపర్తి ప్రదీప్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

సంఘ అధ్యక్షులు శ్రీ జకిలేటి గోపాల్ రావు స్వాగతోపన్యాసం చేస్తూ ప్రాంతీయ సమావేశానికి విచ్చేసిన వారందరికి అభినందనలు తెలిపారు. సంఘ కార్యకలాపాలను మరింత వేగవంతంగా ముందుకు నడిపించేందుకు సహకరిస్తున్న వారందరికీ హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు తెలిపారు.

అసోసియేషన్ ప్రధానోద్దేశం సభ్యుల కలయిక, పరిచయాల గురించి మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుండి హైదరాబాద్ వచ్చి స్థిరపడిన వెలమ బంధువులకు సభ్యత్వ రుసుము క్రింద వెయ్యి రూపాయలను నిర్ణయించామన్నారు. ప్రాంతీయ సమావేశాల ద్వారా వెలమ బంధువులను ఒక చోటికి చేర్చే అవకాశం కలుగుతుందన్నారు. ప్రతి సభ్యుడు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని శ్రీ గోపాల్ రావు విజ్ఞప్తి చేశారు. 2018 జులై1న అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రారంభించిన వెలమ వివాహ వేదిక ద్వారా మంచి సంబంధాలు కుదుర్చుకునే అవకాశం కలుగుతుందన్నారు. ఈ వేదికను శ్రీ ఎం. కిషన్ రావు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నారన్నారు. సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంప్రదాయ పండుగలైన ఉగాది పంచాంగ శ్రవణం, విజయ దశమి, సద్దుల బతుకమ్మ, కార్తీక వనభోజన సమారాధనలాంటి కార్యక్రమాలలో వెలమ బంధువులంతా పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

తమ సంఘ పురోభివృద్ధికి అన్ని విధాల అండగా ఉంటు సహాయ సహకారాలు అందిస్తున్న 'ఐవా' అధ్యక్షులు శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు, వారి కార్యవర్గానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.

హైదరాబాద్ ఈస్ట్ వెలమ సంఘ కోశాధికారి శ్రీ మాదాడి కిషన్ రావు సంఘ గణాంకాలను వివరించారు. ముఖ్య అతిథి శ్రీ కనపర్తి ప్రదీప్ రావు సంఘ కర్యకలాపాల నిర్వహణను ప్రశంసించారు. సభ్యత్వ నమోదుకు వెలమ బంధువులంతా సహకరించాలన్నారు. సంఘ పురోభివృద్ధి కోసం వెలమ బంధువులంతా సమైక్య భావనతో ముందడుగు వేయాలన్నారు.

సంఘ పరిపాలనా భవన నిర్మాణానికి అనువైన స్థలాన్ని 'ఐవా' సహకారంతో ప్రభుత్వం కేటాయించేలా కృషి చేయాలని తీర్మానించారు.

**ఉగాది పంచాంగ శ్రవణం ...**



ఏప్రిల్ 6,2019రోజున వెలమ అసోసియేషన్ హైదరాబాద్ ఈస్ట్ ఆధ్వర్యంలో విద్యానగర్ సురభి గ్రాండ్ హోటల్ బ్యాంకట్ హాల్‌లో ఉగాది 'పంచాంగ శ్రవణం' కార్యక్రమం శ్రీ కాశి సాయిరాఘవ శర్మ ద్వారా ఉగాది పండుగ, పంచాంగ శ్రవణం ప్రాముఖ్యత, రాశిఫలాలు వివరముగా చదివి వినిపించడమైనది.

అంతకుముందు అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ జకిలేటి గోపాల్ రావు స్వాగతోపన్యాసం చేస్తూ సభ్యులందరికీ శ్రీ వికారినామ సంవత్సర ఉగాది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గత రెండు సంవత్సరాల నుండి ఈ కార్యక్రమం ఐవా కార్యనిర్వాహక కార్యదర్శి, శ్రీ మెట్‌పల్లి కిరణ్ కుమార్, శ్రీ జోగినిపల్లి రాజేందర్ రావుల సహకారంతో హోటల్‌లలో జరుపుకుంటూ కొనసాగిస్తున్నట్లు తెలియజేసినారు. సభలో ఉపస్థితులై ఉన్న వారిద్దరికి సభ్యులు కరతాల ధ్వనులతో అభినందించారు.

సంస్థ స్థాపించిన మూడు సంవత్సరాలలో మంచి పురోగతి, చక్కని కార్యక్రమాలతో అందరి ముఖ్యంగా అఖిల భారత వెలమ సంఘం మన్ననలు పొంది ముందుకు సాగుతున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంలో ఇంతవరకు తమ సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. సభ్యులందరికీ ఉగాది పచ్చడి, భక్షాలు పంపిణీ చేయడం జరిగింది.శ్రీ ముత్తునేని నవీన్ కుమార్ వందన సమర్పణతో ఈ కార్యక్రమం సుసంపన్నమైనది.

ఈ కార్యక్రమంలో డా॥ పుల్లూరి సత్యనారాయణ రావు, శ్రీ మాదాడి కిషన్ రావు, శ్రీ ఎల్లేని సత్యనారాయణ రావు, శ్రీ బచ్చు సురేందర్ రావు, శ్రీ కటికనేని విద్యాపతి రావు, శ్రీ మూట ప్రభాకర్ రావు, శ్రీ గుండపునేని సంపత్ రావు, శ్రీ సింగం అమరేందర్‌రావు తదితరులు అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. •

**వెలమ వెల్ఫేర్ అసోసియేషన్ హైదరాబాద్ ఈస్ట్ వారి ఆధ్వర్యంలో ...**

## సంస్థానాధీశులకు ఘన సన్మానం, అమర జవాన్లకు ఆర్థిక సహాయం



ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరిగిన పద్మనాయక వైజయంతి గ్రంథావిష్కరణ సందర్భంగా హాజరైన వెలమ సంస్థానాధీశులు, గ్రంథ సమర్పకులు డా॥ పేరాల సుధాకర్ రావులను వెలమ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ జకిలేటి గోపాల్ రావు, ఉపాధ్యక్షులు డా॥ పుల్లూరి సత్యనారాయణ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ ముత్తునేని నవీన్ కుమార్‌లతోపాటు శ్రీ సురేందర్ రావు,శ్రీ సత్యనారాయణ రావులు శాలువా, పుష్ప గుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీ జకిలేటి గోపాల్ రావు పత్రికాముఖంగా తన మనోభావాన్ని వెలిబుచ్చుతూ నేటి యువతకు గత చరిత్రను గురించిన అవగాహన ఉండాలన్నారు. స్వర్గీయ కోటగిరి బుచ్చినాయన విరచిత పద్మనాయక వైజయంతి చరిత్ర పరిశోధకులకు కూడా మార్గదర్శకంగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు.

**అమర జవాన్లకు ఆర్థిక సహాయం..**

కాశ్మీర్‌లోని పూల్వామా దాడిలో మరణించిన సిఆర్‌పిఎఫ్ జవాన్ల కుటుంబాలకు వెలమ అసోసియేషన్ హైదరాబాద్ ఈస్ట్ ఆధ్వర్యంలో 25 వేల రూపాయల చెక్కును మల్కాజిగిరి - మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు అధ్యక్షులు శ్రీ జకిలేటి గోపాల్ రావు సంఘం పక్షాన అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు డా॥ పుల్లూరి సత్యనారాయణ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ ముత్తునేని నవీన్ కుమార్‌లతో పాటు శ్రీ సురేందర్ రావు, శ్రీ వై. సత్యనారాయణ రావులు పాల్గొన్నారు. •

## జడ్పీ డిప్యూటి సి.ఈ.ఓ., డి.ఆర్.డి.ఏ.పి.డి.గా సేవలందించి...

# పదవి విరమణ పొందిన శ్రీ గోన మోహన్ రావు




ఏప్రిల్ 15,2019 సోమవారం రోజున జడ్పీ డిప్యూటి సి.ఈ.ఓ., డి.ఆర్.డి.ఏ.ఏ.పి.డి.గా పదవి విరమణ పొందిన శ్రీ గోన మోహన్ రావు గత 30 సంవత్సరాలుగా పంచాయితీరాజ్ శాఖ, ఎం.పి.డి.ఓ.ల సంఘం, టి.జి.ఓ.ల సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులుగా తెలంగాణ ఉద్యమాన్ని విజయవంతం చేయడంలో ఎంప్లాయిస్ జె.ఏ.సి సెక్రటరీ జనరల్‌గా ఎన్నో సేవలు అందించారు. ఉద్యమ సమయంలో కీలకంగా వ్యవహరించిన శ్రీ గోన మోహన్ రావు పదవి విరమణ సందర్భంగా సన్మాన సభ ఏర్పాటుచేసి వారు అందించిన సేవలను కొనియాడుతూ సన్మానించడం జరిగింది.

ఈ సందర్భంగా మంత్రివర్యులు శ్రీ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ఎంప్లాయిస్ జె.ఏ.సి సెక్రటరీ జనరల్‌గా ఎన్నో సేవలు అందించిన మా సహచర ఉద్యోగి, ఉద్యమ నాయకులు శ్రీ గోన మోహన్ రావును సన్మానించడం నా అదృష్టంగా భావిస్తున్నాని తెలిపారు.

ఈ సభకు ఎం.పి. శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీ కంచర్ల భూపాల్ రెడ్డి, జడ్పీ చైర్మెన్ శ్రీ సేనావత్ బాలు నాయక్, మరియు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే శ్రీవేముల వీరేశం సతీమణి శ్రీమతి పుష్ప తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ గెజిటెడ్ అధికార్ల కేంద్ర సంఘం, హైదరాబాద్ అధ్యక్షులు శ్రీమతి వి. మమత సభా అధ్యక్షత వహించగా పలువురు అధికారులు, హైదరాబాద్,వివిధ శాఖల ఉమ్మడి నల్గొండ జిల్లా ఉద్యోగుల సంఘ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా సన్మానించడం జరిగింది.

పద్మనాయక వెలమ సంక్షేమ సంఘం అధ్వర్యంలో శ్రీ గోన మోహన్ రావు, శ్రీమతి భానుమతి దంపతులను నల్గొండ వెలమ బంధువులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ డివిజన్ అధ్యక్షులు శ్రీ పొనుగోటి జనార్ధన్ రావు, నల్గొండ డివిజన్ ఉపాధ్యక్షులు శ్రీ పెండ్యాల వెంకటేశ్వర్ రావు, నల్గొండ వెలమ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ తూముల రవీందర్ రావు, కోశాధికారి శ్రీ సందినేని ప్రభాకర్ రావు, సభ్యులు శ్రీ పెండ్యాల రమేష్, శ్రీ గోన ప్రభాకర్ రావు, శ్రీమతి ఎన్. శ్రీలత, శ్రీమతి ఎం. ఉమాదేవి, శ్రీ మ(రు సుధాకర్ రావు, శ్రీ గోన కమలాకర్ రావు, శ్రీ గోన మోహన్ రావు, వెలమ బంధువులు శ్రీ వి.శ్రీనివాస్‌రావు, శ్రీ పి. చొక్కా రావు, శ్రీ తీగల రవీందర్‌రావు, శ్రీ పి. హనుమంత రావు, శ్రీ అనుముల శంకర్ రావు, శ్రీ తీగల మోహన్ రావు, శ్రీ మాధవరం అంజల్ రావు, శ్రీ గోన అర్జున్ రావు, శ్రీ పొల్కంపల్లి వెంకటేశ్వర్ రావు, శ్రీ గోన శ్రీనివాస్ రావు, శ్రీ జగన్ మోహన్ రావు తదితరులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి వచ్చి విజయవంతం చేశారు.



# వాల శ్రీకుమారి వాల పురుషోత్తమ రావుల వివాహ స్వర్ణోత్సవం



దాదాపు 40 సంవత్సరాలు గురుతుల్యులుగా సేవలందించి ఎందరో విద్యార్థులను ఉత్తమ పదవుల్లో స్థిరపడే విధంగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయ దంపతులు కొల్లాపూర్ ప్రాంతంలో చిరపరిచితులైన శ్రీమతి వాల శ్రీకుమారి, శ్రీ వాల పురుషోత్తమరావుల 50వ వసంత వివాహ దినోత్సవాన్ని ఈ ఏప్రిల్ మాసంలో కర్మాన్‌ఘాట్‌లోని కె.ఎన్.ఆర్ గార్డెన్‌లో వేడుకగా సన్నిహిత బంధువర్గం సమక్షంలో ఉత్సాహంగా జరుపుకొని మురిపాలు పంచుకోవడం విశేషం.

నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ తాలూకా మాచినేనిపల్లి గ్రామస్తులైన శ్రీమతి & శ్రీ వాల వేణుగోపాల్ రావు గార్లకు 1947లో జన్మించిన శ్రీ వాల పురుషోత్తమ రావు తన విద్యాభ్యాసం కొల్లాపూర్ ప్రాంతంలో పూర్తి చేసి మొట్టమొదట 1967 ఆగష్టులో ఎస్‌జిటి టీచర్‌గా ఉద్యోగంలో చేరారు. ఆ తర్వాత బి.ఏ., బిఎడ్ చేసి 2001లో స్కూల్ అసిస్టెంట్‌గా ప్రమోషన్ పొంది వివిధ పాఠశాలల్లో పనిచేసి 2006 డిసెంబర్ నెలలో పదవీ విరమణ పొందారు.

నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌కు చెందిన శ్రీమతి & శ్రీ కటికనేని భూపతి రావులకు 1949 ఆగష్టులో జన్మించిన శ్రీ కుమారి తన విద్యాభ్యాసం కూడా కొల్లాపూర్ ప్రాంతంలోనే పూర్తి చేసుకున్న తర్వాత ప్రప్రథమంగా 1968 నవంబర్‌లో ఎస్‌జిటి ఉపాధ్యాయురాలుగా ఉద్యోగం రావడంతో కొండ్రావుపల్లి పాఠశాలలో బాధ్యతలు చేపట్టింది. శ్రీకుమారి ఉద్యోగంలో చేరిన తర్వాత 5 నెలలకే అంటే 1969 ఏప్రిల్ మొదటి రోజున శ్రీ వాల పురుషోత్తమ రావుతో వివాహం జరిగింది. ఆ తర్వాత బి.ఏ.,బి.ఎడ్ చేసినందున 1975లో స్కూల్ అసిస్టెంట్‌గా ప్రమోషన్ లభించింది. ఆ పదవిలో 25 సంవత్సరాల సేవలందించిన తర్వాత 2000 సంవత్సరం మే నెలలో గెజిటెడ్ హెడ్ మిస్ట్రెస్‌గా పదోన్నతి పొందిది. వారి సేవలను గుర్తించిన ప్రభుత్వం 2007లో ఎం.ఇ.ఓగా ప్రమోషన్ ఇచ్చి బాధ్యతలు అప్పగించింది.

కొల్లాపూర్ ప్రాంతంలో వివిధ పాఠశాలల్లో పనిచేస్తూ మంచి గుర్తింపు పొందిన శ్రీమతి శ్రీకుమారి 2007 ఆగష్టు మాసంలో కొల్లాపూర్‌లోనే పదవీ విరమణ పొందారు.

వీరి కుటుంబ విషయానికి వస్తే వీరికి ఇరువురు కుమార్తెలు శ్రీలత మరియు శ్రీవిద్య. జ్యేష్ఠ కుమార్తె శ్రీలత వివాహం శ్రీ కటికనేని రాజేందర్ కుమార్‌తో జరిగింది. వీరికి ఒక అమ్మాయి నిహారిక బి.టెక్ చేసింది. వీరి కుమారుడు శ్రీకాంత్ ఎంబిఏ చేయగా అతని సతీమణి కవిత ఎంఎస్‌సి చేశారు. వీరు ఉద్యోగంలో స్థిరపడి ఉన్నారు. వీరికి ఒక కుమారుడు రిషిక్.

శ్రీమతి వాల శ్రీకుమారి, శ్రీ పురుషోత్తమ రావుల శేష జీవితమంతా ఆరోగ్యంగా ఆనందంగా గడవాలని వారి గోల్డెన్ జూబిలీ సెలబ్రేషన్స్‌లో పాల్గొన్న బంధువర్గం కోరుకుంది.



### ఖమ్మం జిల్లా పద్మనాయక వెలమ అసోసియేషన్ ఆధ్వర్యంలో...

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం




ఖమ్మం జిల్లా పద్మనాయక వెలమ అసోసియేషన్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో సంఘ కార్యాలయం జలగం వెంగళ రావు భవన్‌లోని శ్రీమతి జలగం శిరీష హాలు నందు 2019 మార్చి 8న 'అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని' ఘనంగా నిర్వహించుట జరిగినది. ఈ సామావేశానికి సోదరీమణులు పెద్ద ఎత్తున హాజరైనారు.

స్వాగత వచనాలలో భాగముగా శ్రీ చెలికాని హనుమంత రావు మాట్లాడుతూ కుటుంబం ప్రకృతి ఇచ్చిన అద్భుతమైన కానుక. కుటుంబ సభ్యుల మధ్య అనురాగం, ఆప్యాయతలు వెల్లివిరిస్తే సంతోషం తాండవిస్తుంది. పిల్లల వ్యక్తిత్వానికి తొలిమెట్టు ఇల్లు, అమ్మానాన్నలే. సృష్టిలో ఏ జీవికి లేని సహనమనే గుణాన్ని దేవుడు మనకే ఇచ్చాడు. కాబట్టి సోదరీమణులు ఓపికతో నడుచుకోవాల్సిన అవసరమున్నదని అదేవిధంగా మగ, ఆడ అనే తేడా లేకుండా పిల్లలను పెంచవలసిన ఆవశ్యకత ఉన్నదని తెలిపారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకోని వేదికపైకి సభాధ్యక్షులుగా ఖమ్మం సంఘ అధ్యక్షులు శ్రీ సాగి వెంకటేశ్వర్ రావును, ఐవా కార్యవర్గ సభ్యులు శ్రీమతి గోన శ్రీలత, ఖమ్మం సంఘ ఉపాధ్యక్షులు శ్రీమతి పంచినేని శిరీష, ఇసి మెంబర్స్ శ్రీమతి చింతల ఉదయశ్రీ, శ్రీమతి పేరాల రాణిలను మరియు కోశాధికారి శ్రీ పైడిమర్రి వెంకటేశ్వర్లను ఆహ్వానించుట జరిగింది.

సభాధ్యక్షులు శ్రీ సాగి వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ నేడు ఎంతో అభివృద్ధి సాధించామనుకుంటున్న మనం మహిళల హక్కుల విషయంలోగాని, సమాన అవకాశాలు పొందడంలో గాని పూర్తిగా సోదరీమణులు వెనుకబాటుతనంలో ఉన్నారని తెలియజేస్తూ సమాజంలోని అసమానతలపై సోదరీమణులంతా సంఘటితంగా పోరాడినప్పుడే అర్థికంగా, రాజకీయంగా ఎదుగుటకు అవకాశముంటుందని తెలిపారు.

ఖమ్మం అసోసియేషన్ ఉపాధ్యక్షురాలు శ్రీమతి పంచినేని శిరీష మాట్లాడుతూ సోదరీమణులు కుటుంబ, ఉద్యోగ బాధ్యతలతో పాటు పిల్లలను ఆడ, మగ తేడా లేకుండా పెంచాలని, ముఖ్యంగా ఆడపిల్లలను పట్టుదల ఆత్మవిశ్వాసాలే ఆలంబనగా పెంచాలని తెలియజేశారు. మరో ఇ.సి. మెంబరు శ్రీమతి పేరాల రాణి మాట్లాడుతూ కుటుంబ బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తూనే సోదరీమణులంతా మానసికంగా, శారీరకంగా, ఆరోగ్య పరంగా ధృడంగా ఉండేటట్లు చూసుకోవాలని తెలిపారు.

ఐవా ఇ.సి. మెంబర్ శ్రీమతి గోన శ్రీలత మాట్లాడుతూ మన సామాజిక వర్గములో ఇంకా చాలా మంది సోదరీమణులు కట్టుబాట్ల పేరుతో ముందుకు రాలేకపోతున్నారని, ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని తెలిపారు. సమాజంలో మహిళలకు విలువ పెరగాలంటే విద్యాపరంగా అభివృద్ధి చెందితేనే సాధ్యమని అప్పుడే మహిళలకు దక్కాల్సిన అన్ని అవకాశాలు లభిస్తాయని అప్పుడే ఉద్యోగరంగాలలోనే కాకుండా స్వయం ఉపాధి రంగాలలో ముందుకు పోవుటకు అవకాశముంటుందని తెలుపుతూ అసోసియేషన్ పరంగా అందించే ఉపకార వేతనాలు సద్వినియోగ పరచుకొని ముందుకు పోవాలని తెలిపారు.

కోశాధికారి శ్రీ పైడిమర్రి వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ సోదరీమణులందరికీ ధన్యవాదాలు తెలుపుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి స్పాన్సర్‌గా వ్యవహరించిన శ్రీమతి పులిగుండ్ల స్వర్ణలతకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయుట జరిగినది.

ఇసి మెంబర్ శ్రీమతి పేరాల రాణి వందన సమర్పణతో కార్యక్రమమును ముగించనైనది.

# GRUHALAXMI CONSTRUCTIONS

**MULUGU | DURSHED**

**PH: 9490222266, 9490322266**

అధునాతన పరికరాలు, సుధీర్ఘ అనుభవం, అత్యుత్తమ నాణ్యత,
సమగ్ర గృహ నిర్మాణ సిమెంట్ బ్లాక్‌లు వగైరా, సమున్నత
నిర్మాణ కార్యక్రమం, నిర్దేశిత సమయ పాలన మా ప్రత్యేకత.



రెడిమేడ్ గోడలు (PREFABRICATED COMPOUND WALL)
ప్రహరి గోడ నిర్మాణాలకు కాని, ఫాంహౌజ్ నిర్మాణాలకు కాని
మీ స్వంత నిర్మాణాలకై సంప్రదించండి.





# Gandhi HANDMADE PAPER UNIT

GHPU

## గాంధీ చేతి కాగిత పరిశ్రమ

**Mfrs: Handmade Woodfree Speciality Papers**



## WEDDING CARDS GIFT CARRY BAGS



J. RAGHU NANDAN RAO

Plant: Durshed, Karimnagar (Dist.)-505 001

:96526 42775

e-mail: gandhipapers@yahoo.com

### ఖమ్మం జిల్లా పద్మనాయక వెలమ అసోసియేషన్ ఆధ్వర్యంలో...

# శ్రీ వికారి నామ ఉగాది పంచాంగ శ్రవణం



ఖమ్మం జిల్లా పద్మనాయక వెలమ అసోసియేషన్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో బురహాన్‌పురంలోని మద్రు కాంప్లెక్స్ మైదానంలో శ్రీ వికారి నామ సంవత్సర ఉగాది పండుగ పంచాంగ శ్రవణ కార్యక్రమం ఏప్రిల్ 6, 2019న అరంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. సంధ్యాసమయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వెలమ బంధువులు పెద్ద ఎత్తున హాజరైనారు.

శ్రీ చెలికాని హనుమంత రావు మాట్లాడుతూ ఖగోళశాస్త్రం ప్రకారం ఈ కాలంలో భూమి సూర్యునికి అత్యంత సమీపంలో ఉంటుంది. ఈ సమయంలో వచ్చే ఆరోగ్య సమస్యలకు పండుగనాడు స్వీకరించే షడ్రుచుల సమ్మేళితమైన ఉగాది పచ్చడి చక్కని ఔషధమని అదే విధంగా జీవితంలో ఎదురయ్యే వివిధ అనుభవాలు, అనుభూతులకు ప్రతీక అని, అన్నింటినీ సమపాళ్ళలో స్వీకరించి, అనుభవించాలన్నదే దాని పరమార్థం అని తెలియజేస్తూ పంచాంగ శ్రవణ కార్యక్రమానికి విచ్చేసిన వెలమ బంధువులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

పంచాంగ శ్రవణం కార్యక్రమమును దైవజ్ఞులు శ్రీ గండికోట నాగేశ్వర శర్మ నిర్వహించగా సంఘ పెద్దలు శ్రీ పేరాల సత్యనారాయణ రావు - రాణి దంపతులు, శ్రీ గుడిపుడి మాధవ రావు - విజయ దంపతులు మరియు శ్రీ గుండపనేని వెంకట రామ్మోహన్ రావు - విజయశ్రీ దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించుట జరిగినది. అనంతరం శ్రీ శర్మ శ్రీ వికారినామ సంవత్సర విశేషాలను ద్వాదశ రాశుల ఫలితాలను, ఆదాయ వ్యయాలను వివరించుట జరిగినది.

పంచాంగ శ్రవణ కార్యక్రమానికి హాజరైన వెలమ బంధువులు అందరికి ఉగాది పచ్చడిని పంపిణీ చేయుట జరిగినది. అనంతరము పులిహోర, లడ్డు మరియు భక్ష్యాలను అల్పాహారంగా అందించుట జరిగినది.

సభాధ్యక్షులు మరియు జిల్లా సంఘ అధ్యక్షులు శ్రీ సాగి వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ చైత్రమాసంలో వసంతాగమనం శుభకరంగా, నూతన ఏడాది ప్రారంభిస్తే అంతా మంచే జరుగుతుందని అందుకే సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం నిర్వహించుట జరుగుతున్నదని, ఈ సంవత్సరం ఈ కార్యక్రమానికి స్పాన్సర్‌గా వ్యవహరించిన శ్రీ పేరాల సత్యనారాయణ రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, అదే విధంగా ఉగాది పచ్చడిని అందించిన శ్రీమతి స్వర్ణలతకు కూడా ధన్యవాదాలు తెలియజేశారు.

వెలమ బంధువుల, పెద్దల సహాయ సహకారాలతో సంఘం పురోభివృద్ధిలో పయనిస్తుందని, దాతలు, సంఘ పెద్దలంతా ఇతోధికంగా మరోక్కమారి ఆర్థికంగా, హార్థికంగా సహకారమందించిన యెడల సేకరించిన స్థలములో కళ్యాణ మండపమును కట్టుకొనుటకు, ఆ దిశగా అందరూ స్పందించాలని వినమ్రంగా





కోరుతున్నానని తెలిపారు. మన సామాజిక వర్గానికి చెందిన బీదపిల్లలు చక్కగా చదువు కొనసాగించుటకు ఈ సంవత్సరం విద్యాదాన నిధికి ఆర్థిక సహాయం రూపేణ 25 వేల రూపాయలు అందించుటకు ముందుకువచ్చిన ప్రముఖ బ్యాంకు అధికారి శ్రీ మొక్కరాల ప్రసాద రావుకు హర్షధ్వానాలతో ధన్యవాదాలు తెలియజేయుట జరిగినది.

సంఘ కోశాధికారి శ్రీ పైడిమర్రి వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ ఐవా షెడ్యూల్ ప్రకారం మన సంఘం అన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని, సంఘ బాధ్యులంతా మరొక్కమారు పునరంకితమై సంఘ పురోభివృద్ధికి కృషి చేయవలసిన అవసరమున్నదని తెలియజేశారు.

ఇంకా ఈ కార్యక్రమమును ఉద్దేశించి మాజీ అధ్యక్షులు శ్రీ పులిగుండ్ల సురేష్ బాబు మరియు సంఘ బాధ్యులు శ్రీ పేరాల సురేష్ కుమార్ సందేశాలు ఇచ్చారు.

అనంతరం స్పాన్సర్ శ్రీ పేరాల సత్యనారాయణ రావు దంపతులకు సంఘ బాధ్యులంతా కలిసి ఘనంగా సన్మానించారు. ఇసి మెంబర్ శ్రీ శెట్టిపల్లి శ్రీనివాస రావు వందన సమర్పణతో ఈనాటి కార్యక్రమాన్ని ముగించుట జరిగినది.

**- చెలికాని హనుమంత రావు**

## జాతీయ అవార్డు నందుకున్న జాతీయ బ్యాంక్ మేనేజర్ ...

# గండ్ర సృజిత్ కుమార్ రావు



జగిత్యాల్ జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన శ్రీ గండ్ర రామేశ్వర్ రావు - శ్రీమతి జలజ దంపతుల ప్రథమ పుత్రుడు శ్రీ గండ్ర సృజిత్ కుమార్. ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్, జగిత్యాలబ్రాంచ్ మేనేజర్‌కు సేవింగ్స్ డిపాజిట్ల విషయంలో జాతీయ స్థాయిలో మూడవ స్థానం, రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం ఉండటంతో సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్సీ అవార్డును పొందడం జరిగింది.

ఈ అవార్డును హైదరాబాద్‌లో బ్యాంక్ ఐడి బాలకృష్ణ అల్సే ప్రధానం చేశారు. శ్రీ సృజిత్ కుమార్ తండ్రి శ్రీ రామేశ్వర్ రావు రేషనల్ ఇన్సురెన్స్ సేవల ఆఫీసర్‌గా జగిత్యాల ప్రాంతంలో సేవలందిస్తున్నారు.

ఈ సందర్భంగా సృజిత్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల్‌లో చదివి జగిత్యాల్ ప్రాంతములో సేవలందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. శ్రీ సృజిత్ కుమార్‌కు అవార్డు లభించడం పట్ల జగిత్యాల శాసనసభ్యులు శ్రీ మకునూరు సంజయ్ కుమార్, వెలమ సంక్షేమ మండలి జగిత్యాల్ అధ్యక్షులు శ్రీ వొద్దినేని పురుషోత్తమ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ బోయినపల్లి ఆనంద్ రావు తమ అభినందనలు తెలిపారు. •

# అఖిల భారత వెలమ సంఘం ఆధ్వర్యంలోని సబ్ కమిటీల వివరాలు

అఖిల భారత వెలమ సంఘం ఆవిర్భావం నుండి సంఘ పురోభివృద్ధిలో సబ్‌కమిటీల పాత్ర ప్రశంసనీయంగా ఉంటూ వస్తున్నది. ఐవా చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమాలలో ఆయా సబ్ కమిటీలు నిబద్ధత, నిజాయితీ, పారదర్శకతతో కూడిన పనులను చేపిస్తూ సంఘ ప్రతిష్ఠను ఇనుమడింపచేస్తున్నారు. 2018-21 కాలానికి గాను ఏర్పడిన నూతన కార్యవర్గంలో నియమించిన వివిధ సబ్ కమిటీలు కూడా సంఘ ప్రతిష్ఠను ఇనుమడింప చేస్తాయని నూతన కార్యవర్గం ఆశిస్తున్నది. నూతనంగా ఏర్పడిన సబ్ కమిటీలకు సంబంధించిన వివరాలను దిగున ప్రచురిస్తున్నాము.

| S.No. | జీవిత సభ్యత్వ నెంబరు | పేరు | పదవి | ఫోన్ నెం |
|---|---|---|---|---|
| | | **తాండ్రపాపారాయ వెలమ చౌల్ట్రీ శ్రీశైలం సబ్ కమిటీ** | | |
| 1. | 1072 | శ్రీ పొనుగోటి జనార్ధన్ రావు | ఛైర్మెన్ | 9848964356 |
| 2. | 3464 | శ్రీ చెన్నమనేని రామ్మోహన్ రావు | కన్వీనర్ | 9177302277 |
| 3. | 1312 | శ్రీ రంగినేని శ్రీనివాస్ రావు | కో-ఆర్డినేటర్ | 9000739666 |
| | | **సభ్యత్వ నమోదు సబ్ కమిటీ** | | |
| 1. | 1894 | శ్రీ తూముల రవీందర్ రావు | ఛైర్మెన్ | 9490137657 |
| 2. | 4646 | శ్రీ కొత్త భూపతి రావు | కన్వీనర్ | 9441070401 |
| 3. | 1540 | శ్రీ మెట్‌పల్లి కిరణ్ కుమార్ | కో-ఆర్డినేటర్ | 9849021234 |
| | | **వివాహ విభాగం సబ్ కమిటీ** | | |
| 1. | 0620 | శ్రీ తిరుపతి పోతన్ రావు | ఛైర్మెన్ | 8790071441 |
| 2. | 4157 | శ్రీమతి కోట్ల వీణ | కన్వీనర్ | 9440666433 |
| 3. | 4318 | శ్రీమతి పుల్లూరు పద్మ | కో-ఆర్డినేటర్ | 9347532678 |
| | | **నూతన ప్రాజెక్టుల గుర్తింపు మరియు అమలు సబ్ కమిటీ** | | |
| 1. | 0524 | శ్రీ సంకినేని జగన్‌మోహన్ రావు | ఛైర్మెన్ | 9848014464 |
| 2. | 4746 | శ్రీ అయిల్నేని నర్సింహా రావు | కన్వినర్ | 9393925757 |
| 3. | 1540 | శ్రీ మెట్‌పల్లి కిరణ్ కుమార్ | కో-ఆర్డినేటర్ | 9849021234 |
| | | **జెవిఆర్ బాలుర వసతి గృహ సబ్ కమిటీ** | | |
| 1. | 7429 | శ్రీ దేశినేని వెంకటేశ్వర్ రావు | ఛైర్మెన్ | 9912380754 |
| 2. | 3557 | శ్రీ సురభి చలపతి రావు | కన్వీనర్ | 9705719416 |
| 3. | 4235 | శ్రీ నీలగిరి వెంకటేశ్వర్ రావు | కో-ఆర్డినేటర్ | 9394546767 |
| | | **వెలమ వైజయంతి సబ్ కమిటీ** | | |
| 1. | 1399 | శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు | ప్రధాన కార్యదర్శి | 9581781234 |

| | | | | |
|---|---|---|---|---|
| 2. | 4379 | శ్రీ బల్మూరు జగన్మోహన్ రావు | కన్వీనర్ | 9989556804 |

## విద్యాదాన నిధి సబ్ కమిటీ

| | | | | |
|---|---|---|---|---|
| 1. | 3023 | శ్రీ తాండ్ర శ్రీనివాస్ రావు | ఛైర్మెన్ | 9848459313 |
| 2. | 1790 | శ్రీ సురభి రవీందర్ రావు | కన్వీనర్ | 9866662340 |
| 3. | 1844 | శ్రీ గోనె రవీందర్ రావు | కో-ఆర్డినేటర్ | 9246154647 |

## వివిఎన్ఆర్ వయో వృద్ధుల వసతి గృహం సబ్ కమిటీ

| | | | | |
|---|---|---|---|---|
| 1. | 0865 | శ్రీ నందెల్లి రాంచందర్ రావు | ఛైర్మెన్ | 9885707513 |
| 2. | 1506 | శ్రీ వడ్డెపల్లి కొండల్ రావు | కన్వీనర్ | 9849040594 |
| 3. | 3447 | శ్రీమతి జువ్వాడి ఇందిరా రావు | కో-ఆర్డినేటర్ | 9948967989 |

## జెబి బాలికల వసతి గృహ సబ్ కమిటీ

| | | | | |
|---|---|---|---|---|
| 1. | 3113 | శ్రీమతి తాళ్ళపల్లి విజయలక్ష్మి | ఛైర్‌పర్సన్ | 9948733640 |
| 2. | 5142 | శ్రీమతి గోన శ్రీలత | కన్వీనర్ | 9618427427 |
| 3. | 4318 | శ్రీమతి పుల్లూరు పద్మ | కో-ఆర్డినేటర్ | 9347532678 |

## కొనుగోలు సబ్ కమిటీ

| | | | | |
|---|---|---|---|---|
| 1. | 3008 | శ్రీ చంద్రశేఖర్ రావు కలకొండ | ఛైర్మెన్ | 9440051501 |
| 2. | 4215 | శ్రీ పీచర రామ్మోహన్ రావు | కన్వీనర్ | 9949966500 |
| 3. | 1312 | శ్రీ రంగినేని శ్రీనివాస్ రావు | కో-ఆర్డినేటర్ | 9000739666 |

## టిఆర్ఆర్ వెలమ సాంస్కృతిక కేంద్రం సబ్ కమిటీ

| | | | | |
|---|---|---|---|---|
| 1. | 2087 | శ్రీ బొంగు మాణిక్య రావు | ఛైర్మెన్ | 8978785858 |
| 2. | 2201 | శ్రీ మణికొండ కేశవ రావు | కన్వీనర్ | 9246545658 |
| 3. | 1540 | శ్రీ మెట్‌పల్లి కిరణ్ కుమార్ | కో-ఆర్డినేటర్ | 9849021234 |

## పాలెపు అండాళమ్మ రాజేశ్వర్ రావు వెలమ చౌల్ట్రీ, వేములవాడ సబ్ కమిటీ

| | | | | |
|---|---|---|---|---|
| 1. | 3315 | శ్రీ చీటి ప్రకాశ్ రావు | ఛైర్మెన్ | 9440002507 |
| 2. | 4339 | శ్రీ బల్మూరి ఆనంద్ రావు | కన్వీనర్ | 9989121234 |
| 3. | 4235 | శ్రీ నీలగిరి వెంకటేశ్వర్ రావు | కో-ఆర్డినేటర్ | 9394546767 |

## మహిళా విభాగం సబ్ కమిటీ

| | | | | |
|---|---|---|---|---|
| 1. | 3262 | శ్రీమతి పడకంటి శర్మిల | ఛైర్‌పర్సన్ | 7569059878 |
| 2. | 3561 | శ్రీమతి పొనుగోటి జ్యోతి | కన్వీనర్ | 9441481230 |
| 3. | 3073 | శ్రీమతి జువ్వాడి ఇందిరా రావు | కో-ఆర్డినేటర్ | 9948967989 |

## వోని ధర్మయ్య వెలమ చౌల్ట్రీ, బాసర సబ్ కమిటీ

| | | | | |
|---|---|---|---|---|
| 1. | 2403 | శ్రీ లోయపల్లి నర్సింగ రావు | ఛైర్మెన్ | 9989001112 |
| 2. | 5523 | శ్రీ పుల్లయ్యగారి జలపతి రావు | కన్వీనర్ | 9866762192 |

| | | | | |
|---|---|---|---|---|
| 3. | 4235 | శ్రీ నీలగిరి వెంకటేశ్వర్ రావు | కో-ఆర్డినేటర్ | 9394546767 |

**జూపల్లి బాలమ్మ కళ్యాణ మండపం సబ్ కమిటీ**

| | | | | |
|---|---|---|---|---|
| 1. | 1135 | శ్రీ అరవెల్లి వెంకట్ రావు | ఛైర్మెన్ | 9246583314 |
| 2. | 0802 | శ్రీ రామడుగు సీతారామారావు | కన్వీనర్ | 9441033736 |

**ఆర్థిక మరియు మూలధన ఆస్తుల సబ్ కమిటీ**

| | | | | |
|---|---|---|---|---|
| 1. | 2345 | శ్రీ పూస్కూరు శైలేందర్ రావు | ఛైర్మెన్ | 9949088055 |
| 2. | 1399 | శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు | కన్వీనర్ | 9581781234 |
| 3. | 3073 | శ్రీమతి జువ్వాడి ఇందిరా రావు | కో-ఆర్డినేటర్ | 9948967989 |

**వెలమ జనగణన సబ్ కమిటీ**

| | | | | |
|---|---|---|---|---|
| 1. | 0254 | శ్రీ మేడవరం సూర్యప్రతాప్ రావు | ఛైర్మెన్ | 9989025748 |
| 2. | 2317 | శ్రీ జువ్వాడి అశోక్ కుమార్ | కన్వీనర్ | 8341658311 |
| 3. | 4235 | శ్రీ నీలగిరి వెంకటేశ్వర్ రావు | కో-ఆర్డినేటర్ | 9394546767 |

### ఆదిలాబాద్ భారతీయ వెలమ సంఘం ...

# నూతన కార్యవర్గం ఎన్నిక



భారతీయ వెలమ సంఘ నూతన కార్యవర్గాన్ని ఇటీవల ఎన్నుకొన్నారు. బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించిన ఎన్నికల్లో కమిటీ సభ్యులను ఎన్నికల అధికారులు ప్రకటించారు.

ఆదిలాబాద్ జిల్లా వెలమ సంఘ అధ్యక్షుడిగా శ్రీ టి. జగ్గన్న, ఉపాధ్యక్షులుగా శ్రీ ఎన్.రమేష్, శ్రీమతి టి. సునీత, ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఎం.మనోహర్, సంయుక్త కార్యదర్శిగా శ్రీ ఎం. భగవంత్ రావు, కోశాధికారిగా శ్రీ ఎన్.హరిచరణ్, గణాంకుడిగా శ్రీ డి. సిద్ధార్థ, కార్యవర్గ సభ్యులుగా శ్రీ ఎస్. ముకుంద రావు, శ్రీ బి. నర్సింగ రావు, శ్రీ ఎన్. శ్రీపతి, శ్రీమతి ఎ. విజయలక్ష్మి, శ్రీమతి ఎస్. అనితలు ఎన్నికయ్యారు.

**అంతర్రాష్ట్ర కమిటీ నియామకం..**

తెలంగాణ, మహారాష్ట్ర పరిధిలో పని చేసే వెలమ సంఘం అంతర్రాష్ట్ర కార్యవర్గాన్ని సైతం ఇటీవలే ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా శ్రీ ఎన్. వెంకట్ రావు, ఉపాధ్యక్షుడిగా శ్రీ టి. గోపాల్ రావు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ టి.ప్రకాశ్, సంయుక్త కార్యదర్శిగా శ్రీ టి. ముకుంద్ రావు, కోశాధికారిగా శ్రీ మహేశ్, గణాంకుడిగా శ్రీ ఎస్. రాజేశ్వర్ రావు, కార్యవర్గ సభ్యులుగా శ్రీ జి. భీంరావు, శ్రీ జె. అశోక్, శ్రీ జి. భూమన్న, శ్రీమతి సి. అనిత ఎన్నికయ్యారు.

ఈ కమిటీ సభ్యులు మూడు సంవత్సరాల పాటు ఆదిలాబాద్, మహారాష్ట్ర లోని కిన్వట్, పాంఢ్రకవడ పరిధిలో వెలమ సంఘం సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నారు.

నూతన కార్యవర్గాలకు అఖిల భారత వెలమ సంఘం శుభాభినందనలు తెలియజేసింది. •

పౌరుషానికి ప్రతిరూపం .. మన వెలమ తేజం ...

# బల్మూరి కొండల రాయుడు

*చరిత్ర లేనిదే భవిష్యత్ లేదు. విజేతల చరిత్రనే ప్రపంచ చరిత్రగా నమోదైన సందర్భంలో విజయం సాధించిన వారి వ్యూహాలు, నైపుణ్యాలు వర్తమానంలో చదివి ఆకళింపు చేసుకొని అనుసరించినప్పుడే భవిష్యత్‌లో మనం గుర్తుంటాము. "చరిత్ర అంటే గతానికి, వర్తమానానికి మధ్య జరిగే అనంతమైన సంభాషణ అని అన్నారు ప్రముఖ చరిత్రకారుడు ఇహెచ్ కార్. ఈ సంభాషణను ఉపయోగించుకొని భవిష్యత్‌ను నిర్మించుకోవటంలో చరిత్రది కీలకపాత్ర. అలా భవిష్యత్ నిర్మాణస్ఫూర్తి ప్రధాతలుగా నిలిచినవారు చరిత్రలో ఎందరో ఉన్నారు. అలాంటి వారిలో మనం మరిచిన మహావీరుడు, మన కులం యోధుడు శ్రీ బల్మూరి కొండలరాయుడు. ఈయన వెలమ కులానికే వెలుగు కాదు. ఒక ప్రాంత యావత్ ప్రజానికానికి వెలుగు. "తెలంగాణ వీరగాధలు – బల్మూరి కొండలరాయుని కథ– ప్రత్యేక అధ్యాయనం" అనే అంశంపై ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో ప్రొ. ననుమాస స్వామి గారి వద్ద మిత్రుడు చల్ల తిరుపతి పరిశోధన చేసి ఇటీవలే పిహెచ్‌డి పట్టా పొందిన నేపథ్యంలో ఆ సిద్ధాంత గ్రంథాన్ని ఆధారంగా చేసుకొని మన కులపు వీరుడైన శ్రీ బల్మూరి కొండలరాయుడి వీరత్వాన్ని గేయ రూపంలో, కథరూపంలో చెప్పున్న వీరగాథ నుండి ఈ వ్యాసం...*

మూడు వందలేండ్లుగా జానపదుల గుండెల్లో గూడు కట్టుకొని వీరపూజ లందుకుంటున్న కొదమ సింహం బల్మూరి కొండలరాయుడు. అతడు తెలంగాణ తెలుగు వీరుడు. వెలిగందుల మండల వెలమవీరుడు కొండన్న అని జనం నోట ముద్దుగా పిలువబడిన బల్గూరి కొండల రావు అనే పేరుతో ఈనాటికి ఆ యువ వీరుని సాహసజీవన శౌర్యగాథను బుడిగె జంగాలు, శారదగాండ్రు పాడుతూ ప్రచారం చేస్తున్నారు. ఆబాలగోపాలం పల్లెజనం విని ఆనందిస్తున్నారు, ఆరాధిస్తున్నారు. పౌరుషానికి ప్రతీకగా ఈ యువ వీర కిశోరం పేరు స్మరించబడుతున్నది.

బల్మూరి కొండలరాయుడు ప్రముఖ తెలుగు వీరులు బొబ్బిలి సంస్థానాధీశుల కన్నా యాభైఅర్వై సంవత్సరాలకు ముందు వాడు. 17వ శతాబ్ధానికి చెందిన చారి త్రక వీరుడు. అకారణంగా వైరం పెంచు కొని తన తండ్రిని చంపిన మేనమామ లను చంపి కసి తీర్చుకున్నాడు. తన మేనమామలకు వత్తాసు పలికిన నాటి ముస్లిం పాలకులను కూడా ఎదిరించాడు. చివరికి ఓటమి పొందే దశలో ఎవరికీ బందీ అగుటకు ఇష్టపడక తన కత్తితో తానే పొడుచుకొని స్వేచ్ఛగా మరణించిన స్వాభిమాని వీర కొండలరాయుడు.

బొబ్బిలియుద్ధం మన కొండలరాయుడి తర్వాత 50 ఏండ్లకు జరిగిన ఘట్టం. పల నాటి, బొబ్బిలి వీరులకు గత శతాబ్దికి చెందిన వీరపాండ్య కట్టబొమ్మన, ఉయ్యా లవాడ నరసింహారెడ్డి మరియు అల్లూరి సీతారామారాజులకు చరిత్రలో లభించిన సముచిత స్థానం మన బల్మూరి కొండల రాయుడికి లభించలేదు. అది మనవాళ్ళ ప్రయత్నలోపంగానే భావించవచ్చు.

**కొండలరాయుడి నేపథ్యం:** బల్మూరి కొండలరాయునిది మానాల. అతని మాతా మహులది పొలాస. అతని పితామహు లది చల్లూరు. బల్మూరు అనేది కొండల రాయుడి ఇంటి పేరు. బహుశా వీరి పూర్వీకులు పాలమూరు జిల్లా బల్మూరు అనే ప్రస్తుత మండల కేంద్రం నుండి వచ్చినవారై ఉంటారు.

కొండలరాయుడి తండ్రి బల్మూరి రఘుపతి రాయుడు, అతని తండ్రి మాధవరావు. మాధవరావు తాత ముత్యాల రావు. ఈయన వెనుకటికెప్పుడో చల్లూరి గ్రామాధికారిగా నియమించబడ్డాడు. వంశ పారంపర్యంగా అధికారం కొనసాగింది.

కొండలరాయుడి తల్లిగారిది పొలాస ప్రస్తుత జగిత్యాలజిల్లా కొండలరాయుడి మాతామహులు జువ్వాడి మాధవరావు, పొలాస చుట్టూ పది గ్రామాలకు ఏలిక. వెలిగందుల సర్కారులో పొలాస ఒక సంస్థానం. కొండలరాయుడి తల్లి ధర్మాంబ (దమ్మవ్వ). కొండలరాయుడి తండ్రి రఘు పతిరాయుడు ఢిల్లీ బాదుషాను తన వీర త్వంతో మెప్పించి గొల్కొండ సుభాలోని వెలిగందుల సర్కారు సమీపంలోని ఖానా పూర్, కడెం ప్రాంతంలోని చిన్న బెల్లాల, పెద్ద బెల్లాల, మాసుపేట, మద్దిపడిగె, అంకంపేట అనే ఐదు ఊర్ల జాగిర్దారీ ఫర్మానా సంపాదించి మానాలను స్థావ రంగా చేసుకొని పాలిస్తుంటాడు. ఆయ నకు సంతానం కలుగకపోయేసరికి ఆయన భార్య దమ్మాయిదేవి యాదవుల కులానికి చెందిన మూడేండ్ల బాలుడు "శాఖమల్లు"ను తెచ్చుకొని పెంచుకుం

టారు. దమ్మాయిదేవి నాన్న, పోలాస పాలకుడు అయిన మాధవరావు చని పోతే తన తమ్ముళ్లయిన పెద వెంకట రాయుడు, చిన వెంకటరాయుడులను చేరదీసి పెంచిపెద్ద చేస్తుంది. కొన్నాళ్లకు ధర్మాంబకు వెంగళరాయుడు, వెంకట రాయుడు, పాపారాయుడు అనే కుమా రులు పుట్టారు. ఆ తర్వాత ఆంజనేయుని అంశంలో కొండలరాయుడు పుట్టాడు.

తర్వాత కాలంలో దమ్మాయి తమ్ముళ్లు కుట్రలు పన్ని రఘుపతిరాయుడి శత్రు వైన వెలిగందుల పాలకుడైన మీర్ సాహెబ్ పంచన చేరారు. శ్రామిక కులం నుంచి ఎదిగివచ్చిన శాఖమల్లు రాజ్యంలో వ్యవసాయంను అద్భుతంగా అభివృద్ధి చేస్తాడు. ఒక సంవత్సరం కాలం కాక పోవడంతో పంటలు ఎండుతుంటే ఎల్లమ్మ చెరువు నుండి నీళ్ళను మళ్లించుకు పోయే క్రమంలో నీరటి కన్నయ్యని చంపి నీళ్ళను తరించుకొని వస్తాడు. దీనికి సర్కారు అధికారి అయిన మీర్ సాహెబ్ ఆగ్రహించి పంపిన తాకీదును రఘుపతిరాయులు తిరస్కార పూర్వకం గా సంజాయిషీ ఇస్తాడు. ఈ అదను కోసమే చూస్తున్న పెదవెంకటరాయుడు, చినవెంకటరాయుడు మీర్‌సాహెబ్‌ను మరింత రెచ్చగొట్టి రఘుపతిరాయుడి మీదకి యుద్ధానికి బలవంతపెట్టారు. మీర్ సాహెబ్ తను పెంచి పోషించిన కదారి జింకన్ని పిలిచి రఘుపతి రాయుడిని మట్టు బెట్టమని పంపిచి, ఒంటరిగా దైవదర్శనం చేసుకొని వస్తున్నవేళ రాయుడిని నలు గురు కలిసి దారుణంగా చంపేస్తారు. చిన వెంకటరాయుడు, పెద్ద వెంకటరాయుడు లు మానాల కోటను స్వాధీనం చేసుకోవ డంతో దమ్మాయిదేవి తన చిన్నపిల్లలతో గోదావరి అవతలి ఎల్లగడపను పాలి స్తున్న దుమ్ముసాహెబ్ గడిలో పనికి కుదిరి అజ్ఞాతంగా బ్రతుకుతుంది.

కొండలరాయుడు పెరిగేక్రమంలో దుడుకుతనం కన్పిస్తుంది. తన మనసులో ఏముందో తెలియనిచ్చేవాడు కాదు. అధి కారుల పిల్లలతో తగాదాలు పెట్టుకొని వాళ్ళను చితకబాదేవాడు. తమకు ఆశ్రయం కల్పించిన ఎలగడప ఏలిక జిల్దారు సాహెబ్ కొడుకును చెడుగుడు ఆటలో చిత్తుగా తన్నాడు. జిల్దారుసాహెబు కోపంతో శిక్షించబోగా ధర్మాంబ క్షమించుమని వేడుకోగా, గొప్ప వస్తాదు, కండలు తిరి గిన శరీరంగల తన బావమరిదితో తల పడితే వదిలివేస్తానని అన్నాడు. అలాంటి వీరున్ని పిడిగుద్దులతో నేల కరిపించాడు. ఒకసారి మొండి గుర్రాన్ని అదుపుచేసి, తన వశం చేసుకొని, అధిరోహించి ఆ అధి కారి మెప్పు పొందాడు వీర కొండల రాయుడు.

ఒకనాడు కొండలరాయుడు బొంగురా లట ఆడేటప్పుడు పొరబాటున బొంగరం పోయి కుండెత్తుకొని వస్తున్న లచ్చ మ్మలకు తగిలితే ఆమె 'మీ అమ్మ నిన్ను తండ్రి లేకుండా కన్నదని' తిడుతుంది. దానికి ఆయన ఆవేశపడి తన తండ్రి ఎవరో చెప్పమని దమ్మాయిదేవిని ప్రశ్న లతో వేధిస్తాడు. ఆమె ఆ బాధను భరించ లేక మానాలకోట మనదని రఘుపతి రాయుడు తండ్రి అని చెప్తుంది. కోటను స్వాధీనం చేసుకోవాలంటే మంది మార్బ లం కావాలని చెపుతుంది. తాను చిన్న తనంలో నేర్చుకున్న యుద్ధరీతుల్ని నేర్పు తుంది. యుద్ధానికి కావల్సినవన్ని సమ కూరిన తర్వాత కొండలరాయుడు కోనా పురంలో ఉన్న అన్న శాఖమల్లును తోడు తీసుకొని మానాలకోట మీద దాడి చేసి, చిన్న, పెద్ద వెంకటరాయుడలను చంపి వేసి కోటను స్వాధీనం చేసుకుంటాడు. ఆ తర్వాత పోలాస, ఆరవెల్లి, నిర్మల్, వెలిగందుల, ఇందూరు, భీంగల్లు, మెతుకు, ఆంథోల్ గఢీ మొదలైన చోట్ల దాడులు చేసే వీరుడయ్యాడు.

కొండలరాయుడు బాదనకుర్తి (గోదా వరినది రెండు పాయలుగా చీలిన ప్రదేశం) ని నివాసం చేసుకొని పాలించాడు. ఇర్వై రెండేళ్ళ వయస్సులోనే ఒక ముఠానాయ కుడిగా, ఒక సైన్యాధికారిగా, ఒక చిన్న రాజుగా, స్వతంత్రుడిగానే తప్ప సామం తుడిగా బ్రతుకలేదు. నాగవేణి అనే కళా వంతురాలిని ఇష్టపడ్డాడు. కొండల రాయుడు మొదట ఎల్లగడప దగ్గరి పాత తర్లూరు కొండపై కోట నిర్మించాల నుకున్నా అది అనువైన స్థలం కాదని వదిలివేశాడు. తరువాత బాదనకుర్తి కోట అతని స్వాధీనమైంది. రోళ్ళగుట్టను రహస్య సైనిక స్థావరంగా వాడుకున్నాడు. మానాల గడి తన తండ్రి నిర్మించినది దాన్ని అన్న లకు ఇచ్చివేశాడు.

పోలాసను గెలిచినా, కొల్లగొట్టాడే తప్ప ఆక్రమించలేదు. అతనికి ఒక గిరి దుర్గం నిర్మించాలని కోరిక. అడవిలో తనకు ప్రకృతి రక్షణతో పాటు అంజన్న రక్షణ కూడా ఉంటుందని భావనతో కొండ గట్టు మీద కోట కట్టాలనుకున్నాడు. నిర్మాణ ప్రయత్నాలలో భాగంగానే ఆంజ నేయస్వామికి గుడి కట్టించాడు.

రఘుపతిరాయుడిని అతడి బావమ రుదులు మీర్‌సాహెబ్‌తో కలిసి కుట్ర పన్ని కదారి జింకన్ని పంపి నిరాయు ధుణ్ణి చేసి చంపడం కొండలరాయుడి ప్రతీకారానికి ప్రధాన కారణమైతే అతని లోని స్వతంత్ర భావన, తిరుగుబాటు ధోరణి, దౌర్జన్యంపట్ల అసహనం, నాయకత్వ లక్షణాలు ఇతర కారణాలు.

**కొండలరాయుడి ముగింపు:** కోట నిర్మాణం కోసం కొండగట్టుపైన నాగవేణి, శాకమల్లుతో కలిసి మంతనాలు చేస్తున్న సమయంలో పొలాస వెంకట రామరాయుని ప్రేరణతో ఎలగందుల సేన పెద్ద మొత్తంలో దండెత్తి వస్తుంది. కొండపై ఉన్నది కొద్దిపాటి సైన్యమే. అందులో నాగవేణి ఏడు నెలల గర్భిణి. కొండన్న శాకమల్లును తల్లి అన్నల సంరక్షణ కొరకు పంపించివేస్తాడు.నాగవేణితో తనకు ఆయుర్ధాయం దగ్గర పడినదని చెప్తాడు. నాగవేణి బాకుతో పొడుచుకొని ఆత్మత్యాగం చేసుకుంటుంది. ఆమెను అక్కడే ఖననం చేసి కొండలరాయుడు అశ్వారూఢుడై భైరవకోన వద్ద మార్గం నుండి తప్పించుకొని రోళ్లగుట్ట వైపు వెళ్ళిపోతాడు. కొంతకాలం స్తబ్దుగా ఉంటాడు.

కొండరాయుడి వద్ద ఉన్న ధనంను బాచనపల్లి కొండమీద తన స్థావరం వద్ద, హనుమద్విగ్రహ శిలాసానువుకు కుడి ప్రక్కన పెద్ద రాతి గుండుకు తొలిపించి దానిలో తన వద్ద ఉన్న బంగారు, వెండి నాణేలు, ఆభరణాలు నింపించి రాతి బిరడా బిగింపజేస్తాడు. ఎలిగందుల, ఇందూరు నవాబులసేనలు కొండన్న సైన్యాన్ని పల్లికొండ ప్రాంతంలో చూసి ముట్టడిస్తాయి. శత్రుసైన్యంతో పోరాడుతూ ముందుకుసాగి రోళ్లగుట్టపైకి చేరుకుంటాడు. శత్రుసైన్యం ఎక్కువగా ఉండటంతో తనకు ఎట్లైనాపరాజయం తప్పదని భావించి తన నడుముకున్న పట్టాకత్తి తీసి నేలపై పాతి పొట్టలో పొడుచుకొని ఒరిగిపోతాడు.

**బల్మూరి కొండలరాయుడు చేసిన యుద్ధాలు**

1.ఆర్వెల్లి నాయకురాలితో జరిగిన పోరు, 2. ఆర్వెల్లిలో కడారి జింకణ్ణి హతమార్చడం (మారువేషంలో వెళ్ళి), 3. మానాల గడి ఆక్రమణ (చిన వెంకటరాయుడి హత్య), 4. పొలాస గడిపై దాడి, దోపిడి (పెద వెంకటరాయుడి హత్య), 5. నిర్మల్, వెలిగందులను కొల్లగొట్టుట, 6. సర్వాయి పాపన్నతో పూడూరు వద్ద సంధి, తర్వాత మిత్రుత్వం, 7. మెదక్ ఆంథోల్ ముట్టడి...

ప్రభువులు కాదన్నా, బంధువులే ఉపేక్షించినా అలనాటి,ఈనాటి సామాన్య జనం ఈ వీరుని చరిత్రను జానపద గాథల్లో గానం చేస్తూ సజీవంగా ఉంచగలిగారు. వారికి మనసరా అభినందనలు.

**– బల్మూరి జగన్‌మోహన్ రావు**


# కొండలరాయుడి పోరాట గాథలు

"భళీభళీ కొండలరాయుడే – వీరాధివీరుడు
బహద్దూర్ మానాల ధీరుడూ – మా పాలి దేవుడు॥

తండ్రిని జంపిన మేనమామల
తంగెల్లుపట్టి పరుగెత్తించె,
కఠారి జింకని కంఠం తెంచె
సర్వాయి పాపని సోపతి పట్టె
ఎల్లె గడపన అల్లరి జేసి
పొలాస గడీల పొగలను లేపె ॥ భళీభళీ ॥

మానాలను రాజ్యం జేసిండు
ఎలగందులపై దండెత్తిండు
కొండగట్టుపై కోట కట్టిండు
అంథోలున అలజడి లేపి
పల్లికొండన ప్రాణం విడిచె ॥ భళీభళీ ॥

నర్సాపూరును లూటీజేసె
పిప్పిరి నౌలుకల దిబ్బగ మార్చె
పల్లికొండను పట్నంజేసి
బాచన్ పల్లిని మక్తగ మార్చి
ఢిల్లీ ఏలుతనన్నాడే ॥ భళీభళీ ॥



## అఖిల భారత వెలమ అసోషియేషన్

3-6-432 హిమాయత్‌నగర్, హైదరాబాద్-500 029. ఫోన్ : 27637694

### వెలమ వివాహ వేదికకు అందించవలసిన వివరాలు

అఖిల భారత వెలమ సంఘం వారి వివాహవేదిక సేవలను వినియోగించుకోదలచిన వారు ఈ క్రింది వివరాలను పంపవలెను.

| | | | |
|---|---|---|---|
| అమ్మాయి/అబ్బాయి పూర్తి పేరు | : | చేస్తున్న ఉద్యోగ వివరాలు | : |
| పుట్టిన తేది/ సమయం | : | తల్లి మరియు తండ్రి పేరు | : |
| వయస్సు/ ఎత్తు/ రంగు | : | ఇంటి పేరు | : |
| పుట్టిన గ్రామం/ పట్టణం | : | గోత్రం | : |
| మండలం, జిల్లా | : | తోబుట్టువుల వివరాలు | : |
| జన్మనామం/ నక్షత్రం/ పాదం/ రాశి | : | శాశ్వత మరియు తాత్కాలిక | : |
| (వీలైతే జన్మ పత్రిక ప్రతి) | : | చిరునామా | : |
| విద్యార్హతలు | : | టెలిఫోన్ మరియు సెల్‌నెంబర్ | : |

పైన పేర్కొన్న వివరాలను సంఘం ఇతర అవసరాల నిమిత్తం వినియోగించదు, వెల్లడించదు. ఈ వివరాలను పై అడ్రస్సుకు స్వయంగా అందచేయడం గానీ లేక పోస్ట్ ద్వారా గానీ పంపగలరు.

**వెలమ బంధువులందరికీ అభినందనలు...**

వెలమ వివాహ విభాగం గత నెల అనగా మార్చి నుండి వారంలో 5 రోజులు (ఆది, మంగళవారాలు మినహా) తమ విశిష్టమైన సేవలు అందించడం జరుగుతుంది. ఉదయం 11 గం॥ నుండి మధ్యాహ్నం 2 గం॥ వరకు వివాహ విభాగం సభ్యులు అందుబాటులో ఉండి తమ సేవలందించగలరు. కావున వివాహ సంబంధాలు వెతికే బంధుమిత్రులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోగలరు. తమ వ్యక్తిగత అభిప్రాయాలను పిల్లలపై బలవంతంగా రుద్దకుండా వారికి జీవితంలోని కొన్ని ముఖ్య ఘట్టాలలో స్వంతంగా నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛను కల్పించాలి. మీ పిల్లలకు మంచి వివాహ సంబంధాలు కుదుర్చుకొని వారి వైవాహిక జీవితాన్ని ఫలవంతం మరియు ఆదర్శవంతంగా తీర్చిదిద్దగలరు.

కుటుంబ స్థితిగతులు, నడవడికలు అన్నీ క్షుణ్ణంగా తెలుసుకొని ముందడుగు వేయడం చాలా అవసరం. విదేశీ సంబంధాల మోజులో పడి కష్టాలపాలు కావద్దు. వివాహ సంబంధాల కొరకు బయోడేటా మరియు ఫోటో allindiavelamaassociation@gmail.com కి ఈమెయిల్ చేయగలరు.

సర్వేజనాః సుఖినోభవంతు

**- వివాహ విభాగం**

*గమనిక:* ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ వివాహాలు నిశ్చయమైన వారు వివాహ విభాగానికి తెలియపర్చగలరు. మా వద్ద గల రికార్డుల నుండి బయోడెటా తొలగించడానికి సహకరించండి.

# హార్ధిక శుభాకాంక్షలు



**శ్రీ గండ్ర సృజిత్ కుమార్ గారు**

బ్రాంచ్ మేనేజర్
ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్- జగిత్యాల

జగిత్యాలలో విద్యాభ్యాసాన్ని పూర్తిచేసుకొని
ఇక్కడే ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ జగిత్యాల బ్రాంచ్ మేనేజర్‌గా
నియమితులై అలుపెరుగని పట్టుదలతో, నిరంతర కృషి, అంకితభావంతో
పనిచేసి సేవింగ్స్ డిపాజిట్ల విషయంలో జాతీయ స్థాయిలో 3వ స్థానం,
రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంతో అధికారుల మన్ననలను పొంది
సర్టిఫికేట్ ఆఫ్ ఎక్సలెన్సీ అవార్డును అందుకున్న సందర్భంగా
**శ్రీ గండ్ర సృజిత్ కుమార్** గారికి
మా హృదయ పూర్వక హార్ధిక శుభాకాంక్షలు...
ముందు మరిన్ని ఉన్నత పురస్కారాలు, అవార్డులు అందుకోవాలని
ఆ భగవంతున్ని మనసారా కోరుకుంటూ...




సదా మీ శ్రేయస్సును కాంక్షించే మీ...
తల్లిదండ్రులు : శ్రీ గండ్ర రామేశ్వర్ రావు, శ్రీమతి జలజ
సతీమణి : గండ్ర శృతి
కూతురు : వీక్షితా రావు
తమ్ముడు : డా॥ గండ్ర సుమంత్ కుమార్
బంధుమిత్రులు మరియు శ్రేయోభిలాషులు...




My Home Hub, Block-1, 1st floor, Madhapur, Hyderabad - 500081

Follow us : / harinifinejewellery | Call:040 6639 8666, 91005 58823

**RNI NO. APTEL/2002/8960** **BOOK-POST** **PRINTED MATTER**

**If Undelivered Please Return to:**

**VELAMA VAIJAYANTHI**

**ALL INDIA VELAMA ASSOCIATION**

3-6-432, Himayath Nagar,

Hyderabad - 500 029.

Ph: 2763 7694